
ఆంధ్ర సచిత్ర వార
పత్రిక
40 పై.
22-1-71




ఉత్తమ చిత్ర
మనసు-మాంగల్యం
నిర్మాత: కోగంటి కుటుంబరావు
దర్శకత్వం: కె. ప్రత్యగాత్మ
సంగీతం: పెండ్యాల
రచన: ఆచార్య ఆత్రేయ
శ్రీ ఫిలింస్
SUVARNA

నెం. 77 16 క్లూలు (తెలుగు తర్జుమా)

1. ధైర్యము / బిడియము వృథాభిమానము యొక్క ఒక విరోధక రూపము.

2. ప్రాచీనకాల పురుషులు తమ నిర్మాణములు / ఉపదేశములయందు తాము చేరిన సభ్యతా దశను నిరూపించి యుండినయడల ఈనాడు [illegible] కూడ అట్లే స్పష్టంగా చేయుదుము.

3. జనులు ఏ విషయమునైనా తెలుసుకోగలరు, అయినప్పటికీ వారు నివసించియుండే సామాన్య స్థితుల/పరంపరలకు మరియు వారి అలవాట్లకు వ్యతిరేకించి యుండేయడల వారు దానిని సంపూర్ణ అసార్థకంగా తెలిసికొందురు.

4. జీవనమందలి ఘన వస్తువు లన్నియు సృజనాత్మక / గుణాత్మకమైనవి.

5. ఆకస్మిక ఘటన మరియు సంయోగము శిక్ష / సంకల్పము కంటె ఎక్కువగా ఒక్కొక్కప్పుడు ఎవరికైనా జీవన క్రమమునకు ఆకారము నొసంగును అనేది ఎంతో నిజం!

6. మనము మనలను మరియు మన అస్తిత్వములను / అహంకారములను మరచిపోవుట మరియు జీవనంయొక్క ఉద్దేశ్య క్రమములందు మనలను మనం కోల్పోవుట నిజమైన లక్ష్యమును సాధించుటయే.

7. రూఢిగా మనము కేవలం మన శ్రద్ధలు/భావములు వల్లనే జీవించుట లేదు!

8. స్వహితం, భీతి, కటిస్మృతి, రాష్ట్రాభిమానం మానవ కుటుంబమును / వారసత్వమును ఒకరినుండి మరియొకరిని వేర్వేరు తునకలుగా విభజించుచున్నవి.

9. ఆయుధయుత యుద్ధం జయింపబడింది. భావము / సిద్ధాంతముల యుద్ధం ఇంకనూ వ్యాపించి చెలరేగుచున్నది.

10. కుటుంబం, ధర్మం మరియు స్వతంత్రత/సమాజం యొక్క ఉయ్యాలయైవున్నది.

11. తన స్మృతులను రాజనీతిని అధిగమింపజాలని భయగ్రస్త ప్రపంచంలో రాజనీతిజ్ఞత/స్తంభితం మరియు అసహాయకమైనది.

12. శ్రేష్ఠ చిత్రకారులు/విగ్రహ శిల్పులు కేవలం ప్రకృతిని అనుకరించరు. ఎట్లయినను తమ కృతులయందు కొంత యోచన, కల్పన లేక భావమును ప్రకటింప నుంకింతురు.

13. శాంతి/సంపన్నత సులభం. మనము కేవలం చెడుగు నెదిర్చి ఐక్యత నొందవలెను.

14. వివేకము / మనోరంజనకు తన ఉచిత స్థానముగలదు. కాని అది ఉపస్థానమే; పూజకు ప్రథమస్థానముండవలెను.

15. సంఘర్షణ గొప్ప కళను సృష్టించినట్లే అతి కటోర వివాద కాలములు తమ యోగులను/రాజనీతిజ్ఞులను జన్మింపజేయును అని తోచుచున్నది.

16. తమ సోదరులందరి మంచి కొరకు ఉపయుక్తమైన యోచన / శ్రమ తప్ప మనుష్యులకు ఇంకేమీ జీవనం లేదు.

No. 77 : 16 CLUES

(1) **Boldness / Shyness** is an obnoxious form of vanity.

(2) If the men of the past showed in their **Buildings / Teachings** the stage of civilization which they had reached, we do so just as clearly today.

(3) Men can know a thing and yet know it quite ineffectively if it contradicts the general **Conditions / Traditions** and habits in which they live.

(4) All the great things in life are **Creative / Qualitative.**

(5) How true it is that accident and chance, more than **Education / Volition**, sometimes shape the course of one's life!

(6) To forget ourselves and our **Entities / Vanities**, and lose ourselvs in the cause and the chain of life, is to achieve a real end.

(7) Surely we do not live only by our **Faiths / Feelings!**

(8) Self—interest, fear bitter memory, national pride are splitting the human **Family / Legacy** into isolated fragments

(9) The war of arms has been won. The war of **Ideas / Ideologies** still spreads and rages.

(10) The family is the cradle of religion and of **Liberty / Society**

(11) Statesmanship is baulked and helpless in a fear-ridden world that cannot outlive its **Memories / Politics.**

(12) The best **Painters / Sculptors** do not merely imitate Nature, however: they seek to express in their work some thought, idea, or emotion.

(13) **Peace / Prosperity** is easy. We need only to unite against evil.

(14) **Reason / Recreation** has its proper place, but it is secondary; worship must come first.

(15) It would seem that as conflict produces great art, periods of acute controversy produce their **Saints / Statesmen.**

(16) There is no life for men, save in the useful **Thought / Toil** for the good of all their brothers.

లిటరరీ కొటేషను లన్నియు రచయితల రచనల నుండి గ్రహింపబడినవి. అవి వేనికవే పూర్తి అర్థములు గలవి. ఒక్కొక్క క్లూకు మారు పదములు అక్షర క్రమమున యేర్పాటు చేయబడినవి. మొదటి మారు పదముల యొక్క అక్షర క్రమమున క్లూ లన్నియు యేర్పాటు చేయబడినవి. లిటరరీ పీక్లీ అఫిషియల్ సొల్యూషనుతో రచయితల పేర్లు, వారి రచనల పేర్లు ప్రకటింపబడును.

ఉత్తరాలు

పుస్తకాలు

ఆంధ్రభూమి సచిత్రవారపత్రికలో నా 'కాకులు' కథల పుస్తకం గురించి సమీక్ష తప్పు దోవ పట్టించేదిగా ఉంది. అసలు ఈ సమీక్షకులకు కథలలో టెక్నిక్ గురించిగాని కథల అంతర్యం గురించిగానీ, ప్రాథమికమైన పరిజ్ఞానం కూడా లేని వారనుకుంటాను. కథలు రకరకాలుగా ఉంటాయి. హాయి గొలిపే వినోదాత్మకమైన కథలు కొన్ని వుంటాయి. విషాదాత్మకమైన కథలు కొన్నివుంటాయి. విషాదాత్మకంగాను, కరుణాత్మకమైనవి కొన్ని ఉంటాయి. మరికొన్ని విప్లవాత్మకంగాను, ఉద్రేకపూరితంగాను—ఉంటాయి. అలాగే మనస్తత్వ పరిశీలనాత్మకమైన కథలు కొన్ని వుంటాయి. ఆయా కథల్నిబట్టి ఆయా రసానుభూతులు పాటకులు పొందుతారు. విషాదాత్మకమైన కథలని చదివి హాయిగా లేదని, అలాగే హాయికలిగించే వినోదాత్మకమైన కథలు చదివి అవి ఆర్ద్రంగా లేవని తెలిసిన వారెవరూ అనుకోరు. అసలు విూ సమీక్షకునికి నా కథల అంతర్యమే అర్థం అయిందా అని. ఇక ముందు కాకులు వంటి ఉత్తమకథానికా సంపుటాలను ఇలాంటి తెలిసీ తెలియని వారికంటే తెలిసిన పెద్దలెవరిచేతనైనా సమీక్ష చేయిస్తే రచయితలకి రచనలకి న్యాయం చేసినట్టవుతుంది. మనం పత్రికాధిపతులం గనుక ఏం రాస్తే అదిచెల్లుబాటవుతుందని మాత్రం అనుకోకండి. ముఖ్యంగా సామాన్య పాటకుల్ని తప్పుదోవ పట్టించేదిగా ఎలాంటి సమీక్షలూ రాయకూడదు.

పురాణం సూర్యప్రకాశశర్మ, [విజయవాడ]

సీరియల్

26—12—70, ఆంధ్ర సచిత్ర వారపత్రిక మూలాన పైకో ఉత్తరం రాయాలనిపించింది.

చాలా కాలం నుంచి మన సచిత్ర వారపత్రిక చదువుతున్నాను. మారుతున్న కాలాన్ని అనుసరించి, మారుతున్న అభిరుచులను, గుర్తించి సకల పాఠక హృదయాభిరామంగా వారపత్రికను తీర్చి దిద్దుతున్న మీ కృషి ప్రశంసనీయం.

ప్రముఖ జర్నలిస్టు శ్రీ శ్రీ కృష్ణ పరమపదించాక ఆయన న్యూఢిల్లీ లేఖ కనుపించక పోవడంతో నిజంగా నిరుత్సాహమే నన్నావరించింది. శ్రీ ఫాలాక్షుడు రాసే ఒకవారం విపరీతం కొంతవరకు ఆలోపాన్ని పూరిస్తుంది. ..ఈ శీర్షికను సమధి కోత్సాహంతో కొనసాగించమని అర్థిస్తున్నాను.

రత్నా విద్యాధర్ రాసిన కథ దోహదం బాగుంది. కొత్త సీరియల్ అతని లక్ష్యం అదోలా ప్రారంభమయిందనిపించింది. 'ఉద్యద్భాను'... అను గంభీరంగా ప్రారంభించిన గుళ్లపల్లి సుందరమ్మగారు మూడో పంక్తిలోనే దేముడనడం సమంజసం కాదేమో!

ఏమయినా సీరియల్ ప్రౌఢంగా రాయలేని [illegible]

ప్రయోగించాకోవచ్చు.) రచనల్ని ప్రోత్సహిస్తున్నారు.

దీపావళి కథల బాలట్ పోటీ ఫలితాలు మీ నూతన దృక్పథాన్ని బలపరుస్తున్నాయి.

ఎస్. నీలమణి,
పి. యస్. బాలకోటేశ్వరరావు,
[ప్రత్తిపాడు.]

కథలు

కథలలో 'తిరిగిరాని వసంతం, 'రసపిచ్చి' అను రెండు కథలు చాలా బాగున్నవి.

కుప్పా మురళీధర్‌రావు, [కొత్తగూడెం]

* * *

25—12—70 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'చెత్త కుండీకథనం' అనే కదను చదివాము. ఈ కథను మీరు ఎలా ప్రచురించారు?? సెక్సు బుక్కుల్లో వుండే కథలాగా వుంది. పిల్లలు పెద్దలు చదివే పత్రిక కదా ఇది! ఎన్నో సంవత్సరాలుగా పేరు తెచ్చుకొన్న పత్రిక కదా! అటువంటిది. ఇలాంటి సెక్సు వున్న కథను మీరెలా తీసుకున్నారు?? ఇలాంటివే కొన్ని కథలు మీరు వేసుకుంటే పత్రికపేరు తప్పకుండా పోతుంది. కనుక మీరు ఇలాంటి కథలు వేయవద్దని మా మనవి.

శంకరమ్మ, చంద్రశేఖర్, ఉమాదేవి, సుభాషిణి,
[చిత్తూరు]

వ్యాసాలు

25—12—70 తారీఖు వారపత్రికలో ఉత్తరాల శీర్షిక కాలములో స్వప్నగారు వ్రాసిన లేఖను విమర్శిస్తూ మేము ఈ లేఖను వ్రాస్తున్నాము.

స్వప్నగారు వ్రాసిన మాట:

'ఒక నటుడు' అని పిలువబడుతున్న వ్యక్తి కొంతకాలం ప్రజాసేవ చేస్తానని ప్రకటించగానే (ఇంకా మొదలు పెట్టలేదు. పత్రికలలో మొదటి పేజిలోను, మన పత్రికలోని మీకు తెలుసాలోను ప్రచురించబడింది. అని వ్రాసినారు. అందులకు మేము వ్రాస్తున్న విమర్శాత్మకమైన లేఖ సందేశమిది.

డా: పి. వి. రామన్‌గారు స్వర్గస్థులైన రోజు సెలవు గురించి విమర్శిస్తూ దానికి తోడు ఒక నటుని గూర్చి విమర్శించడం చాల తప్పు. ఇటువంటి లేఖలు వ్రాయకూడదని తెలియజేయండి. ఇటువంటి ఉత్తరాలు ప్రచురించటం మంచిది కాదు.

బాబులాల్ [విడదవోలు]

కూరలూ—గుణాలూ

ప్రతికూర గురించి ఏదో కొంత తెలిసే ఉంటుంది మనలో చాలా మందికి సహజముగా. కానీ, ప్రత్యేకించి కూరల దుర్గుణాలకు, విరుగుళ్ళు, మీ [మా] పత్రికలో ప్రతివారము వెలువడుతున్న కూరలూ గుణాలూ శీర్షిక చదివితే, వివరముగా అందరికీ తెలిసే అవకాశముంది. ఈ విషయములో సేకరణ కర్త ఎంతైనా అభినందనీయులు. కాని వారు, ఈ దిగువ నుదహరించినట్టి పొరపాట్లు దొర్లకుండా

ఉత్తరాలూ

ముమ్ముందు జాగ్రత్త వహించెదరని తలుస్తాను.

వారు 11—12—70 సంచికలో చామదుంపల సుగుణాల నుదహరిస్తూ వాతపైత్యాలను హరిస్తుంది అన్నారు. దానిక్రిందనే దుర్గుణాలను గురించి వ్రాస్తూ క్రిమి రోగాన్ని, కఫాన్ని వాతాన్ని కలుగ జేస్తుంది అని వ్రాశారు. దీనిని బట్టి చామదుంప వాతాన్ని, కలుగజేస్తుందో హరిస్తుందో తెలియడము లేదు.

—కె. వి. కె. [రాంచీ.]

* జవాబు

ఆయుర్వేద పరిభాషలో వాతం వేరు. వాత పైత్యం వేరు!......మళ్లీ యిందులో రకాలున్నాయి. ఈ తేడాను గమనించ ప్రార్థన!

—ఆకుండి నారాయణమూర్తి.

దీపావళి కథల బాలట్

దీపావళి కథల బ్యాలెట్ ఫలితాలు చూడగానే ఈ ఉత్తరం వ్రాయాలనిపించింది.

మనదేశంలో ప్రజాస్వామ్యం, ప్రజాభిప్రాయం పనిచేసే తీరుపై, వాటివల్ల వచ్చే సత్ఫలితాలపై క్రమక్రమంగా విశ్వాసం సన్నగిల్లుతున్న నేటి రోజుల్లో ఉత్తమ ప్రమాణాలు నిలబెట్టేందుకు పై చెప్పిన ఆ రెండు మనకు అట్టే పనికిరావని మరోసారి ఏ అనుమానాలకూ ఆస్కారంలేకుండా మీ బ్యాలట్ నిరూపించింది. మీ అసలు ఉద్దేశం మంచిదే. కాని దానివల్ల చాలా నగటు అభిప్రాయాలకు మీరు ప్రోత్సాహం యిచ్చిన వారైనారు. మీరెన్నుకున్న పది కథలలో మూడింటిని మళ్ళీ ఎన్నుకోడంలో ఏ రచనకూ యిరవై శాతం మించి వోట్లు పడకపోవడం పాటకుల అభిరుచులలో వైవిధ్యంగా మీరు పేర్కొన్నారు. కాని అది సరికాదు. మంచి ఏదో కానిదేదో తెలియని స్థితిలో ఉన్న పాటకుల అయోమయత్వమే అది.

ఈ ఫలితాలు 'మంచి' గుర్తింపబడాలని కోరుకునే వారికి నిరుత్సాహాన్ని కలిగిస్తున్నాయి. మీ పద్ధతి వల్ల నగటు ప్రతిభ, అతి మామూలు తెలివితేటలు, కొత్తదనం కోసం ప్రయత్నించని మామూలు మనస్తత్వం పీటికి విజయం, ప్రోత్సాహం లభించింది. అదే మాకు విచారం.

యస్. యస్. శర్మ [విజయవాడ] ●

గమనిక

సంక్రాంతి ప్రత్యేకసంచిక 'వెల మామూలే' అని ఆ సంచిక వెలువడేముందే ప్రకటించాము. ముఖచిత్రంమీద ఉండవలసిన వెల ముద్రణలో పొరపాటున చెరిగిపోయింది. ఈ సంచికవెల మామూలు సంచికల వెల లాగే 40 పైసలు మాత్రమే నని పాఠకులు గమనించ కోరుతాము. (సం)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 22—1—'71
శ్రీసాధారణనామ సం॥ పౌషమాసం॥ బహుళ దశమి
సంపుటము: 64 సంచిక: 21

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు-1


విడి ప్రతి వెల 40 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయానుక్రమణిక

ముఖచిత్రం:
"నిరతుదంపతులు"లో లక్ష్మి


ఎలా ఓటు చెయ్యాలి?
దౌర్జన్యం
ప. బెంగాల్ ఎన్నికలు
ఎన్నికలకి డబ్బు సమకూర్చుకుంటున్నారు!
బెంగాల్‌లో 18 లక్షల బ్యాంక్ దోపిడీ
ఎన్నికలకి ముందు
నా హృదయం ప్రజాసేవ కోసం ఆరాటపడుతోంది!
రాజకీయవేత్త
నేను అలా అన్నానా?
.....ఎన్నికల తర్వాత
నన్ను అదుపులో పెట్టగల వారెవరూ?
ద్రవ్యోల్బణం
పెంపొందిన బ్యాంకు రేటు

అధికార కాంగ్రెసు రాజకీయాలలో తెలంగాణా

యువకుల అశాంతి, వారి భవిష్యత్తు గూర్చి నిస్పృహ మూలంగా ప్రారంభమైంది తెలంగాణా ఆందోళన. రాజకీయవేత్తల ప్రవేశంతో మొత్తం ఉద్యమం రాజకీయ సుడిగుండంగా మారింది. అత్యున్నతమైన ప్రధానమంత్రి పదవిలోనున్న ఇందిరా గాంధిగారు కూడా ఈ సమస్యను సంకుచితమైన పార్టీ రాజకీయాల కొరకే ఉపయోగించుకుంటున్నారని చెప్పవలసి ఉంటుంది.

కారణాలేమైనా, బాధ్యులెవరైనా, ఈ ఉద్యమ నాయకులు, రాష్ట్రంలోను, ఢిల్లీలోను బాధ్యతాయుతమైన పదవుల్లోనున్న వారు, అవలంబిస్తూ వచ్చిన వైఖరి మూలంగా, ఈ ఉద్యమంతో తెలుగు ప్రజల సమైక్య జీవనం, వారి భవితవ్యం తీవ్రమైన ప్రమాదంలో పడ్డాయి. రెండు సంవత్సరాలుగా స్తంభించిపోయిన ఈ సుందర రాజధానీనగర ఆర్థిక జీవనం ఇప్పట్లో పునరుజ్జీవం పొందగలగడం కల్ల అనిపిస్తున్నది. తెలంగాణాలోని మేధావి వర్గాలు విడిపోవడం తథ్యమని భావిస్తూంటే, అటు ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణాభ్యుదయంకోసం రాష్ట్ర ప్రభుత్వం ఉదారంగా ద్రవ్య వినియోగం చేస్తూ తమ ప్రాంత ఆర్థిక పురోగతిని కుంటుపడ వేస్తున్నదని, ప్రజలు భావిస్తున్నారు.

అనిశ్చయ స్థితి

ఈ పరిస్థితిలో కేవలం ప్రజలదృష్టితో— వారు ఆంధ్ర కావచ్చును. తెలంగాణా కావచ్చును—చూస్తే, ఇప్పటి అనిశ్చితమైన స్థితి ఎంత త్వరలో తొలగిపోతే అంత మంచిదని తోచకమానదు. కాని, రాజకీయవేత్తలకు మాత్రం ఈ ఆలోచన కలుగుతున్నట్లు లేదు.

ప్రధానమంత్రి తెలంగాణా ప్రజా సమితి నాయకునికి ఢిల్లీ లో అంద జేసిన ప్రతిపాదనలు, తెలుగు ప్రజల జీవనంతోనూ, భవితవ్యంతోను చెలగాట మాడడానికిన్నీ, తెలంగాణా సమస్యను పార్టీ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికిన్నీ ఉద్దేశించబడ్డాయన్న భావన కలగక మానడంలేదు. ప్రధానమంత్రి అందజేసిన ప్రతిపాదనలని ఎందుకు అనవలసి వచ్చిందంటే డా. చెన్నారెడ్డి గారే, ఇవి ప్రధాని స్వంత ప్రతిపాదనలు కావనీ, వీటి నామెకు ఎవరో ఇస్తే, వాటిగూర్చి ఆలోచనచేసి తమ అభిప్రాయాలను తెలియజేయ వలసిందిగా ప్రధానమంత్రి తమను కోరారని తెలియజేశారు.

1977లో రాష్ట్ర శాసనసభా ఎన్నికలు జరిగిన తరువాత అప్పటి తెలంగాణా శాసన సభ్యులలో రెండింట మూడు వంతులు ప్రత్యేకరాష్ట్రం కావాలని కోరినట్లయితే ఆ ప్రతిపత్తిని ఈ ప్రాంతానికి కలిగించడానికి కేంద్రాని కభ్యంతర ముండదనేది ప్రధానిద్వారా వచ్చిన ప్రతిపాదనం ఉద్దేశం. ఐతే 1977 కి ఇప్పటికీ మధ్యకాలంలో తెలంగాణా ప్రజా సమితి నాయకులు తదితరులు ప్రధాని 1969 ఏప్రిలులో చేసిన అష్టాంశ కార్యక్రమాన్ని అమలుచేసి తెలంగాణా ప్రజల సంశయాలు భయాలు తొలగిపోవడానికి కృషి చేయాలి..


1977 దాకా ఎందుకు ?

ఈ ప్రతిపాదనలను తెలంగాణా ప్రజాసమితి అంగీకరిస్తుందని ఆశించడం మరేం కాకపోయినా అమాయకత్వాన్ని చూపుతుంది. ఆంధ్ర అధికార కాంగ్రెస్ నాయకులు కాదంటున్నారు కాని పై ప్రతిపాదనలో 1977నాటికైనా ప్రత్యేకరాష్ట్ర వాంఛను తీర్చుతామన్న హామీ ఉంది. అలాంటప్పుడు 1972 ఎన్నికల తరువాతనే ఈ కోరికను తీర్చుతామని చెప్పండి, మా సమితి కార్యాలయానికి తాళం వేసుకుంటామని తెలంగాణా ప్రజాసమితివా రంటున్నారు. 1977 లో ప్రత్యేక రాష్ట్ర వాంఛగూర్చి సమాలోచనలు చేస్తామన్నప్పుడు 1969 ఏప్రిలు నాటి కార్య ప్రణాళికను అమలు చేయడానికి ప్రత్యేక రాష్ట్రవాదు లెందు కంగీకరిస్తారు? పైగా 1977 వరకు అంటే మరో ఏడు సంవత్సరాలపాటు ఈ సమస్యను పరిష్కరించకుండా నాననివ్వడం తెలంగాణాకుగాని ఆంధ్రకుగాని ఏవిధంగా ప్రయోజనకరం? పోతే ఇందువల్ల ప్రయోజనం పొందేది ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆమె పార్టీ అధికార కాంగ్రెస్. అటు ప్రత్యేకరాష్ట్రాన్ని అంగీకరించలేదని చెప్పి ఆంధ్రలో మధ్యంతర ఎన్నికలను 1972 నాటి శాసనసభా ఎన్నికలను గెలవవచ్చును. ఇటు తెలంగాణాలో అధికార పార్టీకి ప్రబల అంతరాయంగా పరిణమించిన ప్రజాసమితిని రాజకీయంగా అంతరింపజేయనూవచ్చును. ఈ ప్రతిపాదనలను ప్రజా సమితి అంగీకరించక మధ్యంతర ఎన్నికల్లో పోటీ చేసినా ప్రధాన మంత్రికి కలిగే నష్ట మేమీఉండదు.

రాజధాని కబుర్లు

అధికార కాంగ్రెసు రాజకీయాలు

ఐతే ఈ తెలంగాణా ప్రజాసమితి అధికార కాంగ్రెస్ రాజకీయపు వలయంలో చిక్కుకొనడం ఇక్కడి రాజకీయ పరిశీలకులకు చిత్రంగా కనిపిస్తున్నది. మధ్యంతర ఎన్నికల్లో ప్రజాసమితి విజయం [పోలైన వోట్లలో 51 శాతం] పొందినట్లయితే ప్రత్యేక రాష్ట్ర వాంఛను తీర్చుతామని అధికార కాంగ్రెస్ [ప్రభుత్వం కాకపోయినా] ప్రకటించినట్లయితే తమ దుకాణం మూసేసుకుంటామని డా. చెన్నారెడ్డిగారు ప్రకటించారు. కాని ఇలా ప్రకటించడంవల్ల అధికారకాంగ్రెస్‌కు కలిగే ప్రయోజన మేమీ ఉండదు. పైగా తెలంగాణాను పూర్తిగా ప్రజాసమితికి ఒప్పచెప్పడం, ఆంధ్రలో బ్రహ్మానంద రెడ్డిగారిని బలహీనపరచడమే అవుతుంది. ఆంధ్రలో ఆచార్య రంగా,నీలం సంజీవరెడ్డిగార్ల కలయిక అధికార కాంగ్రెస్‌కు సింహ స్వప్నంలా తయారైంది. వారి నెదుర్కొనడానికి ఆంధ్రలో బ్రహ్మానంద రెడ్డిగారు మాత్రమే ఇందిరాగాంధి గారికి శరణ్యం కనుక బ్రహ్మానందరెడ్డి గారిని రాజకీయంగా బలహీనపరచడం ప్రధానమంత్రికి ఏమాత్రం సమ్మతం కాదు. పైగా అధికార కాంగ్రెస్‌లో ఉంటున్న తెలంగాణా ప్రాంతీయ సంఘాధ్యక్షుడు జె. చొక్కారావు లాంటి వారికి ప్రజాసమితి అంగీకరించినా అంగీకరించక పోయినా ప్రధానిద్వారా సమితి నాయకునికి అందజేయబడిన ప్రతిపాదనల మూలంగా మళ్లీ ప్రజల్లో ప్రవేశించి తమ రాజకీయ మనుగడను భద్రపరచుకొనగలిగే అవకాశం లభించింది. ఐతే ప్రజాసమితి వారు ప్రధాని తమ ప్రతిపాదనల ద్వారా 1977 తరువాతైనా సరే మాత్రప్రాయంగా ప్రత్యేక రాష్ట్ర మేర్పా





ఇటీవల 'కళాభవన్'లో ప్రదర్శింప బడ్డ ఈ చిత్రం వేసినవారు నాథ్.

టును అంగీకరించారని ప్రచారం మొదలు పెట్టారు. ఇది అధికార కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎదుర్కొంటున్న కొత్త చిక్కు. ప్రధాని అలా ఏమాత్రం అంగీకరించలేదని వీరు ప్రకటనలు చేస్తున్నారు. అసలు ప్రధాని ఉద్దేశమేమిటో ఈనాటి వరకు అధికార పూర్వకంగా తెలియడం లేదు.

ఏది ముఖ్యం?

విస్పష్టత లేని ప్రతిపాదనలను ప్రధాని చేసి గందరగోళం కలిగిస్తున్నా, తమ తలుపులు ఇంకా తెరచే ఉన్నాయనీ ప్రధాని జాతీయ ఆర్థిక సాంఘిక కార్యక్రమాల్లో తమకు సంపూర్ణమైన విశ్వాస ముందనీ ప్రజాసమితి నాయకులు ప్రకటించడమేకాక, ప్రజా సమితిలో ఆదినుంచీ ఉండి ప్రత్యేక రాష్ట్రోందోళనలో చెన్నారెడ్డి ప్రభృతుల కంటే ముందుగా కూడా దూకి పనిచేసిన కాంగ్రెసేతరులందరికీ, సమితిని రాజకీయ పార్టీగామార్చడం మూలంగా, సమితిలో స్థానం లేకుండా చేసి, సమితి మూలంగా ప్రధాని నాయకత్వానికి, రాజకీయ ప్రయోజనానికీ ఏమాత్రం ఉపద్రవం కలగకుండా చేశారు. ముమ్ముందు ప్రాంతీయ రాజకీయపక్షంగా ప్రజాసమితి తెలంగాణాలో బలం పుంజుకున్నప్పటికీ ప్రధాని అండ, ప్రధానికి తమ అండ చెక్కు చెదర కుండా ఉండేందుకు వీలును కలిగించారు. అంటే వీరికి తెలంగాణాను సాధించడం కంటే ప్రధాని నాయకత్వాన్ని పదిల పరచడం ముఖ్యాతి ముఖ్యంగా తోస్తున్నదేమో. అంతేకాక వీరి ప్రధానోద్దేశం తెలంగాణాలో బ్రహ్మానందరెడ్డి గారి ప్రభావాన్ని తొలగించడం కూడా కావచ్చును. ఇదే ఉద్దేశం చెన్నారెడ్డిగారిది కూడా అవుతే, శ్రీ వి. బి. రాజు శ్రీ నూకల రామచంద్రారెడ్డి లాంటి వారికి కూడా సమితితో చేతులు కలపడం సమ్మతమవుతుంది. అలాగే జరుగుతున్నది కూడా. [నూకల వారు మానుకోటనుంచి సురేంద్రరెడ్డిగారి స్థానంలో లోక్ సభకు పోటీ చేయాలని సంకల్పించు కున్నారట.]

మొత్తం మీద ప్రజాసమితి డా. చెన్నారెడ్డి గారి నాయకత్వాన అవలంభిస్తున్న విధానాలు వైఖర్ల మూలంగా ప్రత్యేక రాష్ట్ర వాదుల్లో అనైక్యత కలిగింది. ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని వివిధ కారణాలుగా సమర్థిస్తున్న సంస్థాకాంగ్రెస్, జనసంఘం, స్వతంత్రపార్టీ, సంయుక్త సోషలిస్టులు, రిపబ్లికన పార్టీ వారు కలిసి ఐక్య సంఘటన నేర్పాటు చేసుకొని అటు ప్రజాసమితికీ ఇటు అధికార కాంగ్రెసుకు వ్యతిరేకంగా లోకసభా ఎన్నికల్లో పోటీ చేయాలని నిశ్చయించుకున్నారు. ఈ సంస్థలన్నీ తెలంగాణాలో చెప్పుకోతగ్గట్టుగా బల సంపన్నం కావు. కాని వీరి మూలంగా కొన్ని నియోజక వర్గాల్లో అధికార కాంగ్రెస్ అభ్యర్థుల విజయావకాశాలు హెచ్చుతాయి.

—వి. నాగేశ్వరరావు. ●



ఈ చిత్రం వేసినవారు శ్రీ వరదారెడ్డి. ఇది కళాభవన ప్రదర్శనంలో ఒకటి.



క్షమించు సీతా

బందు సాంబాబు

గాలివిసురు, సముద్రపుహోరు విపరీతంగా వున్నాయి. చెట్లు గాలితాకిడికి వూగిపోతున్నాయి. కన్నెపిల్ల మనసులో విజృంభించే కోరికలా గాలి విసురు క్షణ క్షణానికి అధికమవుతోంది. వర్షం కురుస్తోంది. కానీ గాలివున్నంత జోరుగా మాత్రం లేదు వర్షం.

రోడ్డుమీద పడ్డ చెట్లు, కూలిన గోడలు, కప్పులు లేచిన పాకలు, పాత పెంకుటిళ్లతోనూ, తెగిన ఎలక్ట్రిక్ తీగలతోనూ భీభత్సంగా వుంది వాతావరణం.

ప్రకృతికి శివమెత్తినట్టు, రాక్షసిలా విలయతాండవం చేస్తోంది. చలిగాలి విపరీతంగా వీస్తోంది. వళ్లు కొరికే చలి.

ఆ వూరి శివార్లలోవున్న ఒక పాత డాబా ఇల్లు, మొగుడు చచ్చిన, వయసులోవున్న ఆడదాని మొహంలా కళ తప్పి వెలసిపోయి వుంది.

ఆ కళలేని డాబాలో ఒక గదిలో మంచం మీద మూలుగుతూ పడుకుని వున్నాడు వెంకటపతి. నలభైఅయిదు సంవత్సరాల వయస్సులో వుండవలసిన తీరులో వెంకటపతి శరీరంలేదు. అస్థిపంజరంలా వున్నాడు. ఒకప్పుడతను దేహదారుఢ్యం గలవాడే! కండపుష్టి కలవాడే.

మనిషెప్పుడైనా పాపం చేస్తే, ఆ పాపం తాలూకు పరిహారాన్ని ఈ భూమ్మీదే అనుభవించి తీరతారన్న ఒక సత్యానికి వెంకటపతి నిదర్శనం. ఉదయమే లేచి అతని మొహంచూస్తే పంచమహాపాతకాలుగానీ, చుట్టుకుంటాయా అన్నట్టుగా వున్నాడు వెంకటపతి. కళ్లు లోపలికి పోయి, తిండిలేక ఎండిపోయిన నక్కలా వున్నాడు. అతనికి డబ్బుకేం లోటు లేదు. కానీ ఆ డబ్బుతోనే అతను ఆరోగ్యాన్ని చెడగొట్టుకున్నాడు.

వెంకటపతికి నిద్ర పట్టడంలేదు. మధ్య మధ్య దగ్గుతున్నాడు. 'మనసు'లో అనుకున్నాడు. 'ఈ రోజుకూడా తుఫాను తన తాకిడి తగ్గేలా లేదని'. పెద్ద దగ్గుతెర వచ్చింది. గుండె చేత్తో పట్టుకొని కూర్చున్నాడు. అతని విధవప్పగారు శాంతమ్మ అతన్ని పట్టుకొంది. 'ఈ రాత్రి గడుస్తుందంటావా?' అడిగేడు శాంతమ్మని. 'ఛ. వూరుకోరా తమ్ముడూ! మరేం కంగారు లేదు', సముదాయించబోయింది. గాలికి కిటికీ రెక్కలు టప టప కొట్టుకుంటున్నాయి.

'మామయ్య నిద్ర పోలేదా పెద్దమ్మా', గుమ్మంలో నించున్న శారద ... అడుగుతోంది.

వెంకటపతి తలెత్తి శారద వంక చూశేడు. శారదని తన దగ్గరకు రమ్మన్నట్టుగా సైగచేశాడు. శారద మెల్లిగా అతనిదగ్గరగా వచ్చింది, 'ఎలా వుంది మామయ్యా?'

వెంకటపతి దీనంగా, దిగులుగా నవ్వేడు. శాంతమ్మతో అన్నట్టే అన్నాడు. 'నాకేమిటో దిగులుగా వుందమ్మా శారదా! భయంవేస్తోందమ్మా చచ్చిపోతానని.'

శారద కళ్ళల్లో నీళ్ళు నింపుకుం దతని మాటలకి.

'అలా అనకు మామయ్యా నాకు భయం వేస్తోంది. నీకేం ఫర్వేలేదు. నువ్వు మామూలు మనిషి వవుతావు.'

శారదలో అన్నీ సీతపోలికలే. శారదను చూస్తుంటే, అతని గుండెలో ఎవరో చెయ్యిపెట్టి కెలికినట్లైంది. అప్పుడు వెంకటపతికి సీత గుర్తొచ్చింది.

* * *

పసిమిఛాయ. మంచి పొడుగు. కోల మొహం, సోగసైన కళ్ళు. నల్లని కనుబొమలు. నల్లటి కురులు. కొనదేరిన ముక్కు. మెత్తని ఎత్తయిన గుండెలు. అందంగా వుంటుంది. సీత! సీత!! రంగనాథం అనే రిటైర్డు స్కూలు టీచరు కూతురు. తల్లిలేనిపిల్ల. వెంకటపతి పక్క ఇల్లు. వెంకటపతికి సీతంటే ప్రాణం. అతనికి ప్రేమ గురించి అంతగా తెలీదు. కానీ ఆమెంటే ఇష్టం. అతనికి సీత కావాలి. కాని సీతకి అతను అవుసరం లేకపోయేడు. అతన్ని చూస్తేనే అసహ్యాన్ని వ్యక్తం చేస్తుంది సీత. వెంకటపతి సీత తనకి కాకుండా పోతుందేమో అన్న భయంవల్ల ఆపిల్లకొచ్చే పెళ్ళి సంబంధా లన్నింటిని చెడగొట్టడం మొదలుపెట్టాడు. సీత తండ్రి రంగనాథం వయసు పెరిగిన మనిషి. జీవితాన్ని చాలించడానికిగాను, ప్రయాణానికి 'క్యూ'లో వున్న మనిషి. అతనికి వున్న ఒక్క బాధ్యత కూతురు సీత పెళ్ళి. అది రంగనాథం బ్రతికుండగా వెంకటపతి సాగనిచ్చే లాలేదు.

—ఒకరోజు వెంకటపతి ఇంట్లో ఒంటరిగావున్న సమయంలో సీత అతని కోసం వచ్చింది. అతనికి కొన్ని క్షణాలు ఆశ్చర్యం కలిగినా సీత తన ముందు జాలిగా దీనంగా నిలుచుండటం చూసి సిగరెట్టు వెలిగించి అనవసరంగా నవ్వేడు.

'సంధికోసం వచ్చావను కొంటాను.' అన్నాడు పొగని గాలిలోకి విలాసంగా వొదిలి వెంకటపతి సీత జాలిగా అడిగింది.

'పతి! నీకు నేనేం అపకారం చేశాను. నన్నెందుకిలా కాల్చుకు తింటున్నావ్. నాన్న తిప్పలుపడి తీసుకొచ్చిన వాళ్ళందర్ని వెనక్కి చూడకుండా పోయేలా చేస్తున్నావు? నాన్న పెద్దవాడై పోతున్నాడు. ఆయన ఆరోగ్యం కూడా అంత మంచిదికాదు. నిన్ను ప్రార్థిస్తున్నాను. నా జోలికి రాకు' రెండుచేతుల్ని జోడించింది సీత. అతను ఆలోచిస్తున్నట్టుగా ఎటో మొహంపెట్టాడు.

'మాట్లాడవేం పతీ?' అతను కొన్ని క్షణాలు కాలుతున్న కళ్ళతో సీతమొహంలోకి చూశాడు. ఆటుతర్వాత అన్నాడు.

'సీతా, నువ్వు నాక్కావాలి. ఎందుకో నువ్వంటే నాకిష్టం. మరో సన్నాసి నిన్ను సొంతంచేసుకోడం నేను సహించను. నా కది బాగోదు. ఒకవేళ కాలం కలిసొచ్చి నీబాబు నీకు పెళ్ళిచేసినా, సుఖంగా నువ్వు కాలం గడపడం కల్ల, ఈ వెంకటపతికి సీతకావాలి— అంతే!'

'నీ కెన్నోసార్లు చెప్పాను. నిన్ను నేను పెళ్ళిచేసుకోలేను. నువ్వంటే నాకసహ్యం'

'ఏం మనిషిని బాగోలేనా? నా డబ్బు బాగోలేదా? మీ నాన్న తెచ్చే ముక్కు మొహం తెలీనివాణ్ణి చేసుకొనేకంటే తెలిసిన నన్ను చేసుకుంటే నీకుమాత్రం మంచిదికాదా?' అడిగేడు.

అతని మాటలు ఆమెకి చాలా జుగుప్సని కలిగించినట్టున్నాయి.

'నువ్వు త్రాగుబోతువి. నీకు మానవత్వంలేదు. దుర్మార్గుడివి రౌడీవి' తనకున్న అసహ్యాన్నంతటినీ అతని మొహంపైన కక్కింది సీత.

అంతగా ఆమె మాటల్ని పట్టించుకోలేదు. 'తాగుబోతులకి మాత్రం మనసు వుండదా సీతా?' అడిగాడు చిన్నగా నవ్వడానికి ప్రయత్నిస్తూ వెంకటపతి.

'నిజంగా నాపైన ప్రేమవున్న వాడివైతే నా సుఖాన్నివిధంగా చిదగలవా పతీ? నాపైన నిదలువేసి, నా జీవితాన్ని నరకంలోకి తోయగలవా?' సీత ఆవేశంగా అన్నది.

'వేదాంతం మాటాడకు. నాకు తలనొప్పి.'

'ఆడదాని కన్నీరు ఊరికేపోదు పతీ. నీ పాపం పగులుతుంది నా వుసురు జన్మజన్మాలకి తగిలితీరుతుంది.'

'బెదిరించడానికి నువ్వేమన్నా రాముడి భార్య సీతవా? లేక సతీ అనసూయవా?' అంటూ సీతని గట్టిగా పట్టుకుని ఆవేశంగా తన — గుండెలకి అదుముకున్నాడు, మొహంపైన మెడపైన, గుండెలమీద ముద్దులవర్షం కురిపించేడు, వదిలించుకోడానికి ప్రయత్నంచేసి, ఆ ప్రయత్నం విఫలంకాగా అతని చెంపమీద ఛెళ్ మనిపించింది సీత.

'ఆడది వంటరిగా దొరికిందని అత్యాచారానికి ఒడిగడుతావా? నువ్వు మనిషివి కావు. రాక్షసుడివి,' మొహాన్ని చేతుల్లో దాచుకుని భోరున ఏడ్చింది సీత.

'సీతా, నేను తాగుబోతుననీ నీకు అసహ్యం కావచ్చు. కానీ నాలోనూ మంచితనం వుంది. అనుమానం ఉన్నదానివి గనక, నువ్వు నన్ను పెళ్ళిచేసుకొని, నన్ను మంచిమార్గంలో పెట్టేందుకు ప్రయత్నం ఎందుకు చెయ్యకూడదు? అంతేసీతా, ఆ విషయం ఎందుకు ఆలోచించవూ? నా ప్రాణం వుండగామాత్రం నిన్ను మరొకడికి దక్కనీయను. అది మాత్రం నిజం సీతా.'

'నీకు కావల్సింది నా శరీర మన్నమాట?' అసహ్యంగా అడిగింది.

అతను అసహనంగా ఆమె మొహంలోకి చూశేడు. 'నన్నూరకే విసిగించకు. తీరుబడిగా ఆలోచించి రెండ్రోజుల్లో నీ అభిప్రాయం చెప్పు, వెళ్ళు.'

సీత వెళ్ళిపోయింది. తర్వాత వెంకటపతి ఒక నెలరోజులు వూళ్ళోలేని సమయంలో సీత పెళ్ళి అయిందనిపించాడు పిచ్చి బడిపంతులు రంగనాథం.

* * *

ఖంగు ఖంగున దగ్గుతున్నాడు వెంకటపతి. దగ్గుతుంటే గుండెలు కదిలి పోతున్నాయి. దానికితోడు గుండె నొప్పి తాగి తాగి తన గుండెని కాల్చుకున్నాడు వెంకటపతి వెంకటపతి తన జీవితం చరమదశలోకి వచ్చిందని తోచగానే భయంతో వణకిపోయాడు.

చలికి వళ్ళు వణుకుతోంది. గాలి రివ్వున వీస్తోంది. వర్షం జోరుగావుంది.

'ఇంకా నిద్రపోలేదా?' అడిగాడు శారదను. శారద తల విదిలించింది.

'తుఫానుకి అరుగుమీద చేరిన మనుషులు ఎలావున్నారో? అడిగాడు.

'లోపల వసారాలో పడుకోమని చెప్పాను' అన్నది శాంతమ్మ

శారదలో అన్నిపోలికలు సీతవే. అప్పటి

కీతలావేశ్వరంతి శారదే:

సముద్రంలో పడిన వాయుగుండంలా అతనిబుర్రలో ఆలోచనల్లగిర్రున తిరుగుతున్నాయి. సుడిగుండంలా చక్రాలు చక్రాలుగా తిరిగి అంతులేని ఆవేదనకు గురి అవుతున్నాడు వెంకటపతి.

తుఫానుకు గురియైన దేశంలా అతని మనసు తల్లడిల్లిపోతోంది. అతనికేమి శేవిటో గుర్తుకొస్తున్నాయి. శారద నడచి వెళుతోంది— కదలికలో కూడా సీత పోలికే!! సీత ! సీత !!...అంతా సీతే !

* * *

సీతకి శంకర్రావుతో పెళ్ళి జరిగిపోవడంతో వెంకటపతిలో పగ చెలరేగింది.

సీతకి పెళ్ళయిన మూణ్ణెల్లకే రంగనాథం చచ్చిపోయాడు. తనను పెంచి పెద్దచేసి, పెళ్ళిచేసిన తండ్రి ఋణాన్ని తీర్చుకొనేటందు కన్నట్టుగా కన్నీరు కార్చడానికి కొచ్చింది సీత, ఆమెతో పాటుగా శంకర్రావూ వచ్చాడు. వెంకటపతి కూడా వెళ్ళి సీతను ఓదార్చాడు.

'ఏడవకు సీతా, ఏడవకు ! పెద్దవాడు.' లేనిపోని పెద్దరికాన్ని పెట్టుకొని పొడిగా మాటాడేడు వెంకటపతి. సీత తండ్రి కర్మకాండలు ముగిసేక సీతని కలిసేను పతి, మరొకసారి. అతను అవకాశం వినియోగించుకోవాలనుకున్నాడు. శంకర్రావనలే ఎవత. మూర్ఖుడు. అనుమానం

క్షమించు సీతా

మనిషిను. అయినదానికీ, కానిదానికి సీతను కొడతాడట. సీతతో తను మాట్లాడుతుంటేనే మొహం మొటమాటలాడిస్తున్నాడు: 'రాస్కెల్! తన సీతని తనకు కాకుండా చేసింది కాక, బోడి మొహం పిడూము.' అనుకున్నాడు వెంకటపతి.

'సీతా'...పిలిచేడు:

సీత తలెత్తి చూసింది పతిని. సీత కెదురుగావున్న బల్లపైన కూర్చున్నాడు తలొంచుకుని.

'ఏంకావాలి ?' అడిగింది జీరబోయిన గొంతుతో.

'నామీద కోపం పోయిందా?'

'కోపం నా కెవరిపైనా లేదు. కానీ నన్ను పుట్టించిన ఆ దేవుడు కనబడితే నరికేయాలనివుంది.' జీరబోయిన గొంతుతో సీత అన్నది.

'నిన్ను పుట్టించిన దేవుడు మీ నాన్న! ఆ దేవుడు చచ్చాడనేగా, ఇప్పటికీ ఏడుస్తున్నావ్ ?'

చురుగ్గా అతని కళ్ళలోకి చూచింది. వెంకటపతి మాట మార్చాడు:

'మీ ఆయన గురించి విన్నాను' తిరిగి అన్నాడు.

'సంతోషం, అందులో విశేషం ఏమి లేదే?' అన్నది.

'మంచివాడు కాదుటగా,' అడిగేడు రహస్యం అడిగినట్టుగా.

'నీకంటే మంచివాడే' అంది కోపంగా.

అతను అనవసరంగా నవ్వేసేడప్పుడు.

'ఏఏ విషయాల్లో నాకంటె మంచివాడు!'

'అతను తాగుబోతు కాదు!'

'భేష్. అమాయకు డన్నమాట, ఇంకా!'

'వ్యభిచారం లేదు!'

'దౌర్భాగ్యుడన్నమాట. ఈ విధవ లక్షణాలకి తగ్గట్టు అమానుషం మనిషిట కదా!'

'అవన్నీ నీ కనవసరం, అతను నా భర్త!'

—పకపకా నవ్వేశాడు వెంకటపతి.

'యూ ఆర్ ఏ పూర్ గర్ల్. అనుమానపు మనిషితో కాపురం ఏడ్చేకంటే, ఏ తాగుబోతో, నాలాటివాడే నయం!' అన్నాడు వెంకటపతి.

'నువ్వు ఈ జన్మకి కాదుకదా వెయ్యి జన్మలెత్తినా బాగుపడలేవు వెంకటపతి. నా ఉసురు వూరికే పోదు. అనుభవిస్తావు. రాక్షసుడివి నువ్వు. నా బ్రతుకుని తిన్న దెయ్యానివి. ఈరోజు నా జీవితం ఇలా కాలిపోడానికి కారణం నువ్వు. నీలాటి దుష్టుడిచేతిలో పడకుండా శంకర్రావు చేతిలో పడటం అదృష్టం. దేవుడు అంతవరకు నాకు మేలే చేశాడు!'


'దెబ్బ దెబ్బల్లో సుఖం వుందని చెప్తున్న నిన్ను ఏమనాలో తోచడంలేదు సీతా!'

'నా ప్రాణానికి యముడిలా ఎదురుగా నువ్వు లేకపోతే, నేనీ నరకంలో అడుగు పెట్టవలసిన పరిస్థితి కలిగేది కాదు!'

అతను కొన్నిక్షణాలు వూరుకొని మెల్లగా అన్నాడు.

'సీతా, అవున్నిజమే కాదనను. జరిగిందేదో జరిగిపోయింది, సీతా! నువ్వు ఒక ఇంటిదానివైపోయినా, నీమీద నా మనసుని చంపుకోలేకపోతున్నాను. నా కోరిక చావడంలేదు. చంపుకోలేను కూడా. మరోలా అనుకోక చెప్పేది విను. నా వెనక వున్నది అమ్మ ఒక్కతే. ఆ కన్యయ్య కాపురం చేసుకొంటోంది.

సీ పెళ్ళిరోజునే నిర్ణయించు



[illegible] ఈ జీవితంలో పెళ్ళిచేసుకో [illegible] కూడదని. దాన్నిబట్టైనా, నేనెంతగా నువ్వంటే ఛస్తున్నానో అర్థంచేసుకోవాలి. మొగుడుచాటు మనిషివి కాబట్టి భయపడ వలసిన అగత్యంలేదు. అప్పుడప్పుడు నా కోరిక తీరిస్తే చాలు! ఏమంటావ్?'

'పెళ్ళయిన దాన్ని పట్టుకొని ఎంత మాటలన్నావ్ పతీ! నీకళ్ళుపోనూ! ఆడ దాని వుసురు పూరికేపోదు. అయ్యో! దేవుడా! నేను చేసిన పాపం ఏమిటి? ఈ రాక్షసుడు వస్తివిధంగా కాల్చుకు తింటు న్నాడు' భోరుమని ఏడుస్తోంది సీత.

'అనవసరంగా దేవుణ్ని తిట్టి మరి కొంచెం పాపం మూట కట్టుకోకు సీతా! కత్తిలాటిదానివి. అర్భకుడి చేతిలోపడి, అష్టకష్టాలుపడుతుంటే నాలాటి మనసుగల వాడెవడూ సహించలేడు, మంచిగా చెప్తుంటే నీకు చెవికెక్కడంలేదు సీతా!'

'పతీ! దయచేసి వెళ్ళిపో! అదిగో ఆయనొస్తున్నారు' దీనంగా చేతులు [illegible]

వెంకటపతి మెదడు ఆ సమయంలో కత్తిలా పనిచేసింది. శంకర్రావు గడప దిక్కినవెంటనే పసిగట్టి అన్నాడు, 'సీతా, జరిగిందంతా నో సీడకలగా అనుకో. దేవుడు ఏ పని ఎందుకుచేస్తాడో అర్థం కాదు. అంతే సీతా అంతే! నీ పెళ్ళికి పూర్వం మనం గడిపిన రోజుల్ని మాత్రం మధు రంగా గుండెల్లో దాచుకొందాం!' అంటు న్నాడు పతి.

'పతీ!' దిక్కులు పిక్కటిల్లేటట్టుగా అరిచింది సీత. ఆందురుపులోవున్న, ఆక్రోశం, భయం, దుఃఖం వెంకటపతిని కలవర పెట్టలేదు. అతనిక్కావల్సింది భార్యా భర్తలు విడిపోవడమే. విడిపోయేక సీతని ఏదో మాయచేసి తను దక్కించుకోవాలి.

'బాధపడకు సీతా బాధపడకు. ఇకముం దెప్పుడూ నీకు కనబడేందుకు కూడా ప్రయత్నం చేయను. నువ్వు సుఖంగా వుంటే అంతే చాలు నాకు.' వెనక్కి తిరిగి [illegible] శంకర్రావుని [illegible] 'ఆం మీరా' అన్నాడు.

శంకర్రావు మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయాడు.

శంకర్రావు సీతనివాదిలేశాడు. కొట్టాడు. తిట్టాడు. సీత నిజమే చెప్పిందతనికి. కాని ఆ దౌర్భాగ్యుడికి నిజంకాని అబద్ధం లాటి నిజమే కావాలి. వినని మూర్ఖుడు సీతని ఆ వూరిలోనే వదిలి వెళ్లిపోయాడు.

అప్పుడు సీతకి మూడోనెల.

* * *

కళ్ళల్లో నిలచిన కన్నీటిని [illegible] కొన్నాడు పతి. గొంతు [illegible] నట్లయింది తుపాను వెలిసినట్లు ఆ రాత్రి అతని గుండెల్లో [illegible] ఏదో గూడుకట్టుకొంటోంది. '[illegible]' తనని పట్టి పీడిస్తున్నట్టుగా [illegible] అతనుకొన్నాడు. [illegible] పుదంతం శారదకి తెలిస్తే ఎంతగా [illegible] హ్యంచుకొంటుందో? [illegible]

టుందో? పసిది శారదకి తన గురించి తెలీనే కూడదు. శారదని తనింతకాలం కళ్లల్లో పెట్టుకుని పెంచాడు. దాని కప్పుడే పదహారేళ్ళు వచ్చేయి. పెళ్లిచేసే బాధ్యత తీర్చుకోవలసిన సమయమిది. కానీ తను గమనించకనేపోయాడు శారద పెళ్లిగురించి. తను చచ్చిపోతే ఎలా? అందులో ఈరాత్రి... తనకి అనుమానంగా వుంది చచ్చిపోతానని. కళ్ళుమూస్తే యముడు కనబడుతున్నాడు.

'అక్కా' అని పిలిచాడు శాంతమ్మని.

'ఏం కావాలి తమ్ముడూ!' శాంతమ్మ అడుగుతోంది.

'ఒకవేళ నేను చచ్చిపోతే శారదకి పెళ్లిచేస్తావుగా!'

'అవేం మాటల్రా! నీ చేతుల్తో నువ్వే శారదకి నిక్షేపంగా పెళ్లిచేస్తావ్. మరేం కంగారుపడకు.'

—అతని కళ్లల్లో ఏదో పిచ్చి వెలుగు వెలిగింది.

'నాకు బ్రతుకుతానని నమ్మకం లేదక్కా. అసలు ఇంతకాలం బ్రతకడమే ఆశ్చర్యంగా వుంది.'

క్షమించు సీతా

శాంతమ్మ కళ్లల్లో నీరు గిర్రున తిరిగింది. అతని గుండెల్లో చెలరేగుతున్న తుఫాను గురించి శాంతమ్మకి తెలీదు. చావుకు కాళ్లుచాపిన పతిని పూర్వపు జ్ఞాపకాలు సారచేపల్లా తింటున్నాయి. కన్నుమూస్తే ఆక్టోపస్‌లా కనబడుతున్నాడు యముడు. సీతకి తను చేసిన ద్రోహానికి ఫలితంగా ఇప్పుడు నరకానికి వెళ్లాలి. తప్పదు. తను చచ్చిపోతాడీరాత్రి. వెంకటపతి ప్రక్కలో కూర్చుని శాంతమ్మ తమ్ముడి మొహంలోకి చూస్తోంది.

'ఏడుస్తున్నావా అక్కా! ఈ దుర్మార్గుడి సంగతి నీకు తెలీదక్కా. పాపీ చిరాయువు అన్నట్టుగా కాకిలా బ్రతుకుతున్నాను. అవును నేను పాపిని. కనక నేనప్పుడే చావను. పాపిగా నేనింకా బ్రతకాలి. శారద పెళ్లిచెయ్యాలి. నా చిట్టితల్లి శారద పెళ్లిచెయ్యాలి. దేవుడా! ఎప్పుడూ లేంది ఈరోజు నీకు చేతులు జోడిస్తున్నాను. నాకింకా బ్రతకాలని వుంది. నన్నిప్పుడే తీసుకెళ్లకు,'

* * *

సీతకి కూతురు పుట్టింది. అదే వూర్లో వున్న స్వంత ఇంట్లో వుంటోంది. సాయంత్రం చెరువుగట్టుకి నీళ్లు తెచ్చుకునేటందుకు మినహా బయటకి రాదు సీత.

వెంకటపతి సీతమగురించి చాలా తెలుసుకొంటున్నాడు.

సీత పసిదాన్ని చూసినప్పుడల్లా ఏడుస్తుంది. ఆ పసిముండ పుట్టకపోతే తన జీవితాన్ని నరిపుచ్చుకొనేది సీత. అదో భారంగా తయారైందిప్పుడు. దానికోసం సీత బ్రతకాలి. ఒక్కోసారి శంకర్రావు దగ్గరకెళ్లి పసిదాన్ని చూపి, తనే పాపమూ ఎరగనని చెప్పి భోరున ఏడవాలని పిస్తుంది సీతకి. పసిదాన్ని చూపి కరుగుతాడని సీత ఆశ. కానీ సీతకి మొహం చెల్లడం లేదు. పోను పోను బ్రతుకుపైన రోత కలుగుతోంది సీతకి. కన్నకూతుర్ని చూడ్డానికి కూడా రాలేదు నికృష్టుడు. అసహ్యం వేస్తుందతన్ని తలచుకొంటేనే. తన చేతుల్లో పెరిగితే పసిది, అదికూడా ఈ నరకాన్ని అనుభవించాలి. తను కళ్ళుమూస్తే దీనికో ఒకరు దాన్ని చేరదీయకపోరు. అన్నభావం కూడా లేక పోలేదు సీతకి. తన పిచ్చి ఆలోచనల్కి తనే నవ్వుకొనేది బాధగా సీత.

ఆరోజు నీళ్ళ బిందె తీసుకొస్తున్న సీతని వెంకటపతి వెంగొస్తూ పలకరించేడు.

'సీతా!'

సీత ఆగింది. దరిదాపుల్లో ఎవరూ లేరు. అతన్ని సీత మెల్లగా అడిగింది.

'నేను నీకేంకావాలి కదూ!'

వెంకటపతికి విషయం ఎలా కదపాలో తోచక మాట్లాడే సమయంలో సీతే విషయాన్ని కదిలించడం చాలా ఆనందాన్ని కలిగించింది.

'నీకు తెలీదా సీతా!' అన్నాడు బొంగురు కంఠంతో.

సీత రెండడుగులు వేసింది ముందుకు.

'నాకోమాట ఇస్తావా పతి!'

'నీకోసం ఏం చెయ్యమన్నా చేస్తాను సీతా! ఈ రోజుమీద నీకు నమ్మకం వుండడమే ఒక వరంగా భావిస్తాను సీతా!' అన్నాడు పతి.

'సరే! రాత్రికి ఇంటికిరా. చెప్తాను!' అని గబగబ అడుగులేస్తూ వెళ్లిపోయింది సీత.

* * *

ఏదో కొబ్బరిచెట్టు విరిగిపడింది. లోపల గొడ్ల షెడ్డుపైన. షెడ్డు పెద్దగా చప్పుడు చేస్తూ కూలిపోయింది. వర్షం జల్లు తీవ్రంగా వుంది. సముద్రం తీవ్రంగా హోరు పెడుతోంది.

వెంకటపతి సంధి పుట్టిన మనిషిలా. 'సీత—సీత' అంటున్నాడు. ఏడుస్తున్నాడు. పిచ్చిచూపు చూస్తున్నాడు.

శారదని ఎలాటి పరిస్థితిలో తను ఇంటికి తీసుకొచ్చిందీ గుర్తుకొచ్చి అతని గుండె తల్లడిల్లిపోయిందా సమయంలో.

* * *

సీత ఇంటి ఆరుగెక్కి తలుపు తట్టాడు. తలుపు దగ్గరకేసి సీత పడుకొన్నదని భావించాడు. తలుపు తెరుచుకొన్నది. లోపలికి అడుగుబెట్టాడు. ఇంట్లో కిరసనాయిలుదీపం వెలుగుతోంది.

ఆ గుడ్డి వెలుగులో పట్టెమంచం

పైన నిద్రపోతోన్న సీతని చూశాడు. దగ్గరగా వడిచాడు. అతనిలో కోరిక వెర్రిగంతులు వేస్తోంది. ఇన్నాళ్ళుగా తను పడిన శ్రమకి ఫలితం అందుకో బోతున్న ఉత్సాహంతో నిద్రపోతున్న సీత మొహంపైకి వంగి, ముద్దులతో వింపే శాడు వెంకటపతి.

హత్యచేసే మనిషి పాపాన్ని గురించి ఆలోచించని రీతిలో సీతని...నిద్రలోవున్న సీతని...గబాల్న మంచంపైనుండి క్రిందికి దూకాడు. అతనికేదో అనుమానం వచ్చింది.

'సీతా...సీతా...' అని పిలిచాడు. కిరసనాయిల్ బుడ్డి. గుడ్డివెలుగులో ఆమె మొహాన్ని చూశాడు. సీత తల ప్రక్కకి వరిగిపోయి వుంది. అప్పటికే సీత ఈలోకం వదిలి చాలాసేపయింది.

కంగారుగా. భయంగా 'సీతా' అని బిగ్గరగా కేక పెట్టాడు వెంకటపతి. వుయ్యాల్లో నిద్రపోతున్న పాప కెవ్వు మన్నది అతని కేకకి.

వెంకటపతి తమాయించుకొని, నిబ్బ రంగా నిల్చున్నాడు. మెల్లగా శారద పడుకొనివున్న వుయ్యాలదగ్గరగా నడిచాడు వుయ్యాల్లో చిన్న వుత్తరం కనబడింది వణుకుతున్న చేతుల్తో తీసి చదువు కున్నాడు వెంకటపతి.

పతీ !

నాకోసం ఈ రాత్రికి తప్పకుండా వస్తావని తెలుసు. నీమనసులో నాపైన ఎంతబలమైన కోరికవుందో నాకు తెలుసు పతీ !

బ్రతికుండగా నాకుగా నేను నీకు సమర్పించుకోలేను. పతితను కాలేను పతీ! ఇంతకాలం సమస్యగా తయారైన నా బ్రతుక్కి ఈ రోజు ముగింపు దొరికింది


నువ్వు నా ఇంటిగడప తొక్కేసరికే నేను ఈ లోకం వదిలి చాలాసేపయి వుంటుంది. నీ దాహాన్ని తీర్చకలిగేశక్తి నా శవానికే గనక వుంటే తప్పక తీర్చుకో. చచ్చిన మనిషిని గనక నాకు ఏవిధమైన అభ్యంతరం వుండదు.

ఆఖరిది, మొదటిదీ ఒక్కటే కోరిక విన్నడిగేది. నా పాప శారదని చేరదీసి దాన్ని పెంచు. ఇది పెద్ద సహాయమే ! పెద్ద బాధ్యతే వప్పగించే

వని మన్నించుకుంటే క్షమించు. నా శరీరం బ్రతికుండగా ఇంతబరువు నీకవ్పగిస్తున్నా ననుకొంటావేమో !

పతీ! నీకు శంకర్రావు గురించి తెలిసింది చాలా తక్కువ. అతను బాగా తాగుతాడు. వ్యభిచారి కూడాను. వాటికితోడు

మీరు మీమనస్సు



రాల్లిన్ జేమ్స్ పిహెచ్.డి.

అబద్ధాలని కనిపెట్టే యంత్రం

ఎవరయినా అబద్ధం చెప్తున్నారంటే తెలుసుకొనటం ఎలా?

ఇది చాలా పాతసమస్య. దీనిని పరిష్కరించటానికి మనశ్శాస్త్రవేత్తలు కొంత కాలంగా ఎన్నోరకాల పద్ధతులను వాడి చూస్తున్నారు. సిటీల్లో కొన్ని పోలీసు వారు అబద్ధాలని కనిపెట్టే యంత్రాలుగా వాడుతున్నారు.

ఒకరకం పద్ధతి— ఇది పాతది—స్వేచ్ఛా సహవాసం సిద్ధాంతాన్ని వాడుతుంది. ఒక వ్యక్తి నేరం చేశాడనే ఆరోపణ ఉంటే, ఆ వ్యక్తికి ఆ నేరానికి సంబంధించిన మాటలు కొన్ని, దానితో సంబంధమేలేని మాటలు కొన్ని కలగాపులగం చేసి చెప్తారు. ఒక్కొక్కమాటకి సమాధానంగా లేక ప్రతి శబ్దంగా ఏదో మాటలని చెప్పమని అనుమానింప బడుతున్న వ్యక్తికి చెప్తారు. ఈ మాటలు బయటపడటానికి పట్టే కాల వ్యవధులని గమనిస్తారు.

సెన్సారు

పరీక్ష చెయ్యపడుతున్న వ్యక్తి నేరస్థుడే అనుకోండి. అప్పుడు, నేరానికి సంబంధించిన మాట వినగానే అతనికి తోచిన మాటని బయటికి అనటానికి భయపడ్తాడని ఈ పద్ధతి కనిపెట్టిన వారి సిద్ధాంతం. అంటే, వాని బుద్ధి ఒకరకం సెన్సారుగా పని చేస్తుందన్న మాట! అందుచేత సెన్సారు కత్తిరించిన మాట బదులు కొత్తమాట బయట పడటానికి ఆలస్యం అవుతుంది కాబట్టే కాల వ్యవధులు నిజానిజాలని తెలుపుతాయన్నమాట.

ఈ పద్ధతి అంత బాగా పనిచెయ్యలేదు. సమాధానాలు ఆలస్యం కావటానికి నేరం చేసిన వారి భయమే ఉండనవసరం లేదు. నిర్దోషులు కూడా కొన్ని సమయాల్లో వివిధ కారణాలవల్ల సమాధానాలు ఇవ్వటానికి ఆలస్యం చెయ్యవచ్చు. అయితే కొందరు పరిశోధకులు ఈ రకం చిక్కులని తగ్గించే సాధనాలని కొన్నిటిని తయారు చేశారు.

మనలో మానసిక సంచలనం కలిగినప్పుడు దేహంలో ఎన్నో మార్పులు వస్తాయి. గుండె కొట్టుకొనే వేగంలో, శ్వాసలో, రక్తపుపోటులో చెమట కారటంలో మార్పులు వస్తాయి. ఈ మార్పులని అదుపులో పెట్టటం సాధారణంగా అందరికీ కష్టమే. అందుచేత నేరం చేసిన వారిలో మానసికంగా సంచలనం కలుగ చెయ్యగలిగితేదేహంలోమార్పులు గమనించవచ్చు

పోలికలు

ఇది ఒక రకం సిద్ధాంతం. అయితే ఇది నిర్దుష్టమయినది కాదు. ఎందుకంటే నేరం చెయ్యని వారిలోనూ నేరానికి సంబంధించిన ప్రశ్నలు వింటే భయాందోళనలు కలగవచ్చు., దేహంలో మార్పులు కలుగవచ్చు.

ఒక ఉదాహరణ చెప్తాను— ఒకచోట దొంగతనం జరుగుతుంది. దొంగ ఒక కారుని [అదీ దొంగిలించినదే] వాడి దానిని ఒకవీధిలో వదిలేసి పారిపోతాడు. అదే వీధిలో ఒక పెద్ద మనిషి ఉంపుడుకత్తె ఉంటుంది. ఈ పెద్దమనిషిని పోలీసు వారు ప్రశ్నించటం సంభవిస్తుంది. ప్రశ్నించేటప్పుడు దేహంలో మార్పులని గమనించే యంత్రాన్ని వాడుతారు. కారు దొరికిన వీధిపేరు చెప్తారు. వెంటనే ఆ పెద్దమనిషి రక్తపుపోటు, లేక గుండె కొట్టుకునే వేగం మారవచ్చు! మరి ఆయన నేరస్థుడా? ఒక విధంగా చూస్తే ఆయన నేరస్థుడే. చట్టవిరుద్ధమయిన వనితాసంపర్కం అనే నేరం ఆయన చేస్తూ ఉండవచ్చు— కాని దొంగతనం చెయ్యలేదు కదా! రెండు రకాల పరిస్థితులవల్ల పోలికలు కల దైహిక పరిణామాలు ఏర్పడి తప్పు అనుమానానికి దారి తీయవచ్చు.

కాకతాళీయం

కాకతాళీయంగా నేరంతో ఏదో సంబంధం కల వ్యక్తి అన్యాయంగా అనుమానానికి గురికావచ్చు. అందుచేత యంత్రాలు అబద్ధాలని కనిపెట్టలేవు, కేవలం కొన్ని ప్రశ్నల వల్ల ఏర్పడే మానసికాందోళనని గుర్తించగలవు అని మాత్రం మనం తెలుసుకోవాలి.

ఈ నిజాన్ని గుర్తిస్తే, అబద్ధం కనిపెట్టే యంత్రాన్ని పోలీసు పరిశోధనలో తెలివిగా ఉపయోగించుకోవచ్చు.

[కాపీరయిటు]

క్షమించు సీతా

అనుమానం. అతనితో నిన్ను పోల్చిచూస్తే, నువ్వు దేవుడివని చెప్పాలి. నామీద నీకు గల ప్రేమ, అభిమానం ఎంత బలమైనవో అర్ధం చేసుకొన్నాను. తాగుబోతువే అయినా నీవల్ల ఇతరులెవ్వరికీ, ఎప్పుడు ఏ కష్టం కలిగించిన మనిషివి కావు. ప్రేమించిన మనిషి మనసుని ఏవిధంగా ఆకట్టుకోవాలో తెలీక మూర్ఖపు దారులు తొక్కి నా జీవితం ఇలా ముగియడానికి నావిధంగా కారకుడివి నువ్వు. అందుకు నేను బాధపడ్డంలేదు; నాకు మొదట్నుంచీ కూడా, తాగుబోతులంటే అసహ్యం. అందుకే నేను నిన్ను ప్రేమించలేక పోయాను. ఒకవిధంగా అది నా దురదృష్టం కూడాను. ఏనాడు కూడా పాపకి నన్ను గురించి నిజం చెప్పకు. కన్న తల్లిని, తండ్రినీ, ఆఖరికి నిన్నుకూడా అది అసహ్యించుకొనే పరిస్థితికి దాన్నెపుడు రానీకు. ఇది నా కోరిక. నువ్వు తప్పకుండా తీరుస్తావనే ధైర్యంతో నేను వెళ్ళిపోతున్నాను.

ఇంత బాధ్యతని నీ నెత్తిన పెట్టినందుకు నన్ను క్షమించు పతీ, క్షమించు.

సెలవు.

సీత!

* * *

శారద భయంగా వెంకటపతి మొహంలోకి చూసింది. శాంతమ్మ 'అమ్మాయీ' అని పిలుస్తోంది,

గాలి విసురు ఎక్కువైంది. సముద్రపు హోరు ఎక్కువగా వుంది.

చెట్లు గాలి తాకిడికి వూగిపోతున్నాయి. కుందేలు పైకి లంఘించే తోడేలులా గాలి ఉధృతంగా వీస్తోంది.

వెంకటపతి బాధగా మూలిగేడు. శారద చేతుల్ని తన చేతుల్లోకి తీసుకొని నిమిరాడు. ఏదో తెలియని మమత, అపేక్ష మమకారాలతో వెంకటపతి.

వెంకటపతి కళ్ళల్లోకి ఒక్కసారిగా నీరు పొంగింది. ఆ కన్నీరు అతని హృదయాన్ని కరిగించేలా వుంది. శాంతమ్మ, శారద వెంకటపతి కళ్ళకి కనిపించడం మానేశారు.

క్యాషియర్ హత్య

ఢిల్లీ వాజ్ సినిమా థియేటరు క్యాషియరు 55 ఏళ్ళ రామ్‌పాల్ అనే ఆయన 7000 రూపాయలు బ్యాంకులో కట్టడానికి తీసుకు వెళుతుండగా ఓ పచ్చని ఫియట్ కారులో కొంతమంది దిగి, ఆయన్ను చంపి, ఆ ధనం ఎత్తుకు పారి పోయారట—ఇది 29వ తేదీన జరిగింది.

భర్తకుపుట్టని కవలలు

వెస్ట్ జర్మనీలో ఒకామెకు పుట్టిన కవలలు ఒకే తండ్రికి పుట్టిన పిల్లలు కారని గైనకాలజీ నిపుణులు వుద్ఘాటించారట. ఈ కవలలు 32 ఏళ్ళ ఇన్‌గ్రిడ్ అనే ఆమెకు 1968 నవంబరులో పుట్టారట. కవలల్లోని ఆడపిల్లమాత్రం ఇన్‌గ్రిడ్ భర్త సైనర్‌కు పుట్టినదనీ, రెండోసంతానం—మగపిల్లాడు మాత్రం సైనర్‌కు పుట్టలేదని వారంటే ఆమె దానికి అంగీకరించి 'మేబీ' అందట. తనకు కాన్పు రాడానికి తొమ్మిది నెలల్రకితం తన భర్త ఊళ్లో లేని సమయంలో తనోవ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నట్లు ఆమె కోర్టువారికి నివేదించిందట.

అతిథిగృహానికి ఆహుతి

పాటియాలా వైద్య కళాశాల రిజిస్ట్రారు సత్‌పాల్ మిట్టాల్ అనే ఆయన, ఆయన భార్యా సిమ్లాలోని పంజాబ్ విశ్వవిద్యాలయానికి చెందిన అతిథి గృహంలో 27 తేదీన చనిపోయివున్నారట.

బొంబాయి ప్రజల దయాగుణం

బొంబాయి ప్రజలకు రాన్రాను దయా, జాలీ ధర్మంవంటివి పెరిగి పోతున్నాయని, వారిధర్మ మాని రోడ్డు ముష్టివారు సంవత్సరానికి 36 లక్షలు పోగేసుకుంటున్నారని యస్. డి. గోఖలే [ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషియల్ వెల్ఫేర్: సెక్రటరీ] వెల్లడి చేశారట. లెక్కల ప్రకారం తేల్చి, ఏటికి సుమారు 36 లక్షల రూపాయలు ముష్టివారి పరమవుతోం దని, యీ డబ్బు అంతకన్నా చక్కని దానధర్మ కార్యాలకు వుపయోగిస్తే మంచిదనీ ఆయనన్నారుట.



ఒక వారం విపరీతం పాలాక్షుడు

సంతానప్రాప్తికి వివాహం అవసరం లేదు!

సంతానం కావాలనుకోవడానికి కేవలం వివాహం చేసుకు తీరాలని తీర్మానం లేదని ఫ్రాన్‌రెన్సిన్‌లో 26 ఏళ్ళ ఏనిక్ ఎరాజావో అనే ఉపాధ్యాయిని ప్రకటించిందట. ఆమె అక్కడి స్కూలులో ఉపాధ్యాయినిగా పోయినేడు వచ్చిందట. ఇపుడామె గర్భవతట. తనకు భర్తలేడని, వుండనవసరం లేదని ఆమె అన్నదట. ఇలాటి అవినీతి పరురాలైన ఉపాధ్యాయిని తమ పిల్లలకు పాటాలు చెప్తే పిల్లలూ చెడిపోతారని పిల్లల తలిదండ్రులు ఓ మహాజరు తయారు చేస్తే—ఆమె చర్యను బలపరుస్తూ మరి కొందరు తయారయ్యారట— ఏ నాణానికయినా బొమ్మా బొరుసూ వుంటుంది కదా!! నాచురల్లీ.

కత్తిపీటతీర్చిన తగువు

హోసూరు తాలూకా ముక్కాలిపల్లిలో మునియప్ప అనే ఆయన తన కూతురు లక్ష్మక్కని తిమ్మరాజు అనే అతనికిచ్చి [7నెలల క్రితం] వివాహం చేసి, వారిని తన యింట్లోనే అట్టే పెట్టుకుని, తన ఆస్తి నంతా కూతురుపేర రాసేశాడట. ఆ ఆస్తిని తన పేరుకు మార్చమని తిమ్మరాజు భార్యను వేధించుకు తిన్నా ఆమె లొంగలేదన్న కోపంతో కత్తిపీట తెచ్చి ఆమె మెడనరికి పారిపోయాడట తిమ్మరాజు.

పెళ్ళిళ్లూ—విడాకులూ

జపానులో ప్రతి 16 సెకనులకు ఓ మనిషి పుడుతున్నాడని, 44 సెకనులకు ఓ మనిషి చనిపోతున్నాడనీ, 31.3 సెకనులకో వివాహం, ప్రతి 5 నిముషాల 30 సెకనులకో వివాహ రద్దూ జరుగుతోందని పోయిన సంవత్సరం లెక్కల మూలంగా తేలిందని ఆ ప్రభుత్వం తెలియజేసింది. పోయిన సంవత్సరం 1925000 పుట్టుకలు, 722000 చావులు 1025000 పెళ్ళిళ్ళూ, 95000 విడాకులూ జరిగాయట.

అసహనంతో హత్య

ఢిల్లీలో నారాయణ సింగ్ అనే ఆయన భూపత్ అనే ఆయన భార్యను గురించి అసహ్యంగా మాట్లాడాడన్న కోపంతో మరో యిద్దరి సహాయంతో భూపత్ ఆ నారాయణసింగ్‌ను 27వ తేదీ రాత్రి సబ్జీమండి ప్రాంతంలో కొట్టి చంపేశాడట.

సవతిపోరు

అత్తియూరులో దొరస్వామి అనే వో టీ అంగడి యజమాని పెద్ద భార్య మునియమ్మకు చిన్నభార్య లక్ష్మికి సూర్యోదయం తోనే రంధి ఆరంభమయ్యేదట. వో రోజు వారు జోరుగా పోట్లాడుకుంటుండగా దొరస్వామి యిద్దర్నీ పడచివాట్లు పెట్టి తను అంగడికి వెళ్ళిపోయాడట. పెద్ద భార్య మునియమ్మకు మనస్సు విరిగిపోయి తన ముగ్గురు పిల్లలను [3 నెలల పసిపాప — 2 ఏళ్ళ 8 ఏళ్ళ పిల్లలు] తీసుకుని, ఊరువదలి వో నూతివద్దకు వెళ్ళి ముగ్గురు పిల్లలనూ అందులో పడేసి, వారు చనిపోయాక తనూ దూకి చనిపోయిందట.

సంచితో సహా స్నేహితుడూ

ఢిల్లీలో వో సినిమా హాల్లో సినిమా చూస్తున్న మహమ్మద్ షరీఫ్ అనే ఆయన తనవద్దనున్న సంచిని పక్కనున్న స్నేహితునికిచ్చి లఘుశంక తీర్చుకోడానికి బాత్‌రూముకు వెళ్లి వచ్చే సరికి ఆస్నేహితుడు, అతనితో పాటు మరో స్నేహితుడూ తన సంచితోసహా అంతర్ధానమై పోయారట—కిమర్థం-ఆసంచిలో 1642 రూపాయలూ వోరిస్టువాచి వున్నాయట— మరికనేం!




లైట్సు ఆవ్

జాదవపూరు విశ్వవిద్యాలయంపై వైస్ప్రాన్సలర్ డాక్టర్ గోపాల్ సేన్ 30 వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు యధావిధిగా విశ్వవిద్యాలయంలో తిరుగుతూ ఫిజిక్సు విభాగానికి వచ్చేసరికి గుర్తు తెలీని కొంతమంది ఆయనమీదపడి మారణాయుధాలతో తలమీద, పొత్తికడుపులోనూ గాయపరచి, పారిపోయారట. రామకృష్ణ మిషన్ సేవా పరిషద్ ఆసుపత్రిలో చేర్చాక ఆయన చనిపోయారు. డాక్టర్ సేన్ 31వ తేదీ రిటైర్ అవ్వాల్సినవారట. ఈయన హత్యాసందర్భంలో యూనివర్శిటీ విద్యార్థి 21 ఏళ్ళ రణ్ బోస్ అనే అతన్ని పోలీస్ పట్టుకుందట. ఈతను అమియాబోస్ అనే గుండె చికిత్స నిపుణుని

రంగుల రాజ్యం

మూస్



లేడి జాతుల్లో అన్నిటికన్నా పెద్దది ఇది. అమెరికా ఉత్తర ప్రాంతాల్లో నివసిస్తూ ఉంటుంది. చూడ్డానికి అందంగా అయితే ఉండదు కాని గంభీరంగా ఉంటుంది. కాళ్ళ అనవసరంగా పొడుగుగా ఉన్నట్లు, శరీర భాగం ఆ పొడవుకు తగినట్టుగా పొట్టిగాను వుంటాయి. పైగా ముందుకాళ్ళు ఎత్తు కావడం వల్ల నడక వికారంగా వుంటుంది. జంతువు సుమారు 6—8 అడుగులు ఎత్తు వుంటుంది. తోక చాలా పొట్టి. ఆడదానికి కొమ్ములు ఉండవు. మరీ వికారంగా ఉంటుంది.

మూస్ కొమ్ములు లేడికొమ్ముల్లా ఉన్నా తల దగ్గరగా ఉండే మొదలుభాగం అతికిఉంటాయి. అరచెయ్యి ఆకారంలో ఉంటాయి కొమ్ములు. మొత్తం కొమ్ముల వెడల్పు 6 అడుగుల వరకూ వుంటుంది. అంతపెద్ద కొమ్ములూ ఒక ఏడాదిలోనే పెరుగుతాయి. అన్ని లేళ్ల లాగే ఇది కూడా చెట్ల ఆకులూ అవీ ఇవీ తింటూ ఉంటుంది.

సాధారణంగా సద్దు చెయ్యకుండా మొహమాటం, సిగ్గు చూపే ఈ జంతువు, సంపర్క కాలం వచ్చేసరికి ధైర్యం చిక్కబట్టి అరుపులు ఆరంభిస్తుంది. అవసరం వస్తే తోటి మగవాటితో భయంకరంగా పోరాడుతుంది. శంఖం ఊదీ ఆడదాని గొంతులాగా వినిపిస్తే మనదగ్గరికి చేరతాయట, ఆడజంతువు ఉందేమోనని.

మూస్ మాంసం చాలా రుచి. గత శతాబ్దాల్లో వీటిని చాలావరకు చంపి వేశారు. ఆ విధంగా నూరు సంవత్సరాల క్రింద మూస్ కనబడ్డమే అరుదుగా ఉండేది. కాని అప్పటినుండి ప్రభుత్వం దాన్ని రక్షించడానికి కొన్ని శాసనాలు చేసింది. ఇప్పుడు వీటిసంఖ్య ఎక్కువగానే ఉంటోంది.

మనిషికాక మూస్‌కి మరొకశత్రువు ఉంది. అది తోడేలు, సాధారణంగా ఇతర జంతువులని కూడా తిన్నా చలికాలంలో మూస్ మీదనే ఎక్కువ ఆధారపడతాయి. సామాన్యంగా అయితే మూస్ వీటివాత పడదు. కాని తోడేళ్ళు సుమారు 16 వరకూ గుంపుకూడి ఒక్కొక్క మూస్‌ను ఎదుర్కొంటాయి. మొదట ఒకే వరుసలో తోడేళ్ళు కొన్నిమైళ్ళు నాపోతాయి. మూస్ కనపడగానే ఆగుతాయి. చుట్టుముట్టినట్టుచేసి మీద పడతాయి. పారిపోటుగా మూస్ పరుగెత్తిందా, మీదపడి కరచి చంపుతాయి. అలాకాక అది ధైర్యంగా నిలబడితే అవి ఎదుర్కోలేక కొంతసేపు ఆగి తమదారిని పోతాయి. అమెరికాలో ఈ సమస్యని ప్రత్యేకం స్టడీ చేసారు. డజను సార్లు తోడేళ్ళు ఎదుర్కొన్న సందర్భాల్లో ఒకసారి [లెక్కకి] మూస్‌వాటి వాత పడుతుందట.

అయిర్లండులో ఒక లేడీ శిలాజాలు దొరికాయి. దానిని ఎల్క్ అంటారు. మూస్‌లాగే ఉండేది. దాని కొమ్ములు 11 అడుగులు మించి వుండేవి. నీతి కథల్లో లేడి తనకొమ్ముల అందానికి మురిసి, పుల్లలాటి కాళ్లని అసహ్యించుకొని, చివరకు కొమ్ములవల్ల చెట్లలో చిక్కుకొని వేటగాడి పాలబడి తన తెలివి తక్కువ దనానికి విలపించి మరీ మరణించిందని వింటాము. సరిగ్గా అలాటిదే ఈ జాతికి జరిగి ఉండాలి. ఆ కొమ్ములు భారంవల్ల చురుకుగా కదలికకు ఆటంకం కలిగి ఆ జాతి నశించిపోయింది.

ఒకవారం విపరీతం

కుమారుడు...రణ్ బోస్ బహుశా నక్సలైటు అయ్యుంటాడని పోలీసు అనుమానమట.

ఉత్తరకలకత్తా బీర్‌పారా కాలనీ ప్రాంతంలో వో బీకాం విద్యార్థిశవం అనేక గాయాలతో కనుపించిందట.

బోరాగన్ ప్రాంతంలో యిల్లు మారుస్తున్న వో సబ్‌ఇనస్పెక్టరు మీద ఎవరో బాంబులు విసిరారట.

బర్ద్వాన్ పట్టణంలోని జుగ సాహిత్యభవన్ అనే వో పుస్తకాల షాపు మీద ఎవరో బాంబులు విసిరారట. తత్ఫలితంగా వో వ్యక్తి మరణించాడట.

హోటలు కట్టేసి, మోటారు సైకిలు మీద యింటికి వెళ్తున్న సులేమాన్‌సింగ్ అనే ఆయన్ని బైనాకురి— గ్రాకర్‌రోడ్డు అస్సన్‌సోల్ ప్రాంతంలో ఎవరో నక్సలైటుల ననుమానింపబడే వారు పొడిచి చంపివేశారట.

నాదియా జిల్లా బాక్సాలో 31 వ తేదీ రాత్రి



నాగేంద్రనాద్‌ఘోష్ అనే ఆయన్ని ఎవరో ఆయనింటిలోనే చంపేశారట.

హావురా జిల్లా జోగాబా అనేచోట యస్సార్ బర్మన్ అనే అసిస్టెంటు సబ్‌ఇనస్పెక్టర్ని [పోలీసు] వో నలుగురు వ్యక్తులు చుట్టుముట్టేసరి కాయన రివాల్వరు ప్రేల్చారట. తత్ఫలితంగా 23 ఏళ్ళ పరేష్ చంద్రచక్రవర్తి అనే నక్సలైటుకు చెందిన వ్యక్తి చనిపోయాడట.

కాంగ్రెసు యం. యల్. ఏ. శ్రీ సురేష్‌రావ్ పూనియా అనే ఆయన 31వ తేదీన జయపూర్‌నుంచి రాజపుర్‌కు వచ్చి రైల్వే వెయిటింగ్ రూములోకి వెళుతుండగా [రాత్రి పూట] ఎవరో ఆయన మీద కాల్పు జరిపారట. గాయం అయినా ఆయన తన ప్రాణరక్షణ కోసం గదిదాటి బయటకు పరిగెత్తబోయేసరికి కొంతమంది ఆయన్ను మళ్ళీ కాల్చి, క్రిందపడేసి, మారణాయుధాలతో పొడిచి పారిపోయారట. ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా ఆయన చనిపోయారట. ●

మరొజన్మ

దమ్మతమఱి సంజీవరావు



వాడు రామ్మూర్తి. నక్సలయిటూ కాదు. వాళ్ళలా కత్తుచ్చుకుని పీకలు కోయడు. కానీ, అన్నీ నక్సలయిటు భావాలే వాడివి. పాతంటే గిట్టదు వాడికి. సమాజం తనకి పట్టిన పాతభావాల బూజుని దులుపుకోవాలంటాడు.

చాలా విచిత్రమయిన మనిషి. కాని మంచివాడు. నాకు మిత్రుడంటూ ఉన్నాడంటే వాడు రామ్మూర్తే. మా స్నేహం ఇప్పటిది కాదు. పలకా బలపం చేతిలో పట్టుకుని అ ఆ లు నేర్చుకునే వయసు నుంచీ, గడ్డానికి సబ్బురాసి రేజర్లు నుపయోగించి నీటుగా కాలేజీకి వెళ్ళే వరకూ కలసి చదువుకున్నాం.

మొదట్నుంచీ రామ్మూర్తిది ఒక రకమైన స్వభావం. చేయాలనిపించిన పనిని చేసి తీరేవాడు. ఆ తర్వాత పర్యవసానం ఎలా ఉంటుందన్న ఆలోచన గానీ భయంగానీ లేదతనికి.

నా స్వభావం అందుకు పూర్తిగా విరుద్ధం. ప్రతి చిన్న విషయానికీ భయం బిడియం అడ్డు వచ్చేవి నాకు. రామ్మూర్తిలా ధైర్యం, తెగువ నాకుండేవి కాదు. కానీ ఇవేవి మా స్నేహాని కడ్డంగా నిలవలేదు.

తొమ్మిదో క్లాసులో కాబోలు జరిగిన సంఘటన ఒకటి గుర్తుకు వస్తోంది.

తెలుగు మేష్టారంటే మాకందరికీ హడలు. నున్నటి బోడి గుండు. మధ్యలో పిలక. చూపుల్లో అగ్ని. చేతిలో బెత్తం. ఆయన కనిపిస్తే చాలు బిక్కచచ్చి పోయేవాళ్ళం. కానీ, రామ్మూర్తి ఇదంతా పట్టించుకునేవాడు కాదు.

ఒకసారి చంపకమాల పద్యం ఒకటి వప్పజెప్పమన్నారు. రామ్మూర్తి చదువుకుని రాలేదు. నేనూ అంతే. నాకు చాలా భయం వేసింది. నిబ్బరంగా ఉన్నది ఒక రామ్మూర్తి మాత్రమే.

చివరి బెంచీలో పక్క పక్కనే కూచున్నాం. చదువుకుని రాని వారినందరినీ ఒక పక్కన నుంచో పెట్టారు. అందరి వంతూ పూర్తయాక వాళ్ళ వీపులు చిట్లిపోతాయ్.

రామ్మూర్తి వంతు వచ్చింది. అంతకు ముందే వాడు పుస్తకం ముందు బెంచీ మీద తెరిచి ఉంచాడు. చూసుకుంటూ పద్యం చదివాడు. దూరంగా కుర్చీలో కూచున్న మేష్టారికి రామ్మూర్తి చేసిన

వని కనిపించలేదు.

తర్వాత నా వంతు.

వణుకుతూ నించున్నాను. రామ్మూర్తి నన్ను మోచేత్తో పొడిచి పుస్తకం చూడమన్నట్టు సైగచేశాడు. నాకు భయం వేసింది. ముచ్చెమటలు పోశాయి. ఎంత ప్రయత్నించినా పుస్తకం వేపు కళ్ళు తిప్పలేక పోయాను.

దాని ఫలితంగా నా చేతులు వాచి పోయేయి. నామీద దెబ్బలు వర్షంలా పడ్తుంటే రామ్మూర్తి మేష్టారి వేపు కోపంగా చూడ్డం నేను గమనించాను.

మరునాడు మేష్టారు రాలేదు. ఆ మరునాడు మేష్టారు తలకి కట్టుకట్టి ఉంది. ఆపని ఎవరు చేశారో నాకు ఒక్కడికే తెలుసు. నిజాన్ని దాచుకున్నాను.

బడి అయిపోయిం తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు చెప్పాడు రామ్మూర్తి. గోడ చాటు నుండీ రాయి విసిరాడట.

'పాపం' అన్నాను.

'పిరికి వెధవ్వి' అన్నాడు.

'ఎవరయినా చూసుంటే? ఏమయేది నీ ధైర్యం?' అడిగాను.

'ఏం భయమా? చూస్తే చూశారు. నాలుగు తన్నేవారు. అంతేగా... దెబ్బకు భయపడేరకం కాదోయ్ ఇది, నేను చేయదల్చుకున్నదేదో చేశాను. ఆ తర్వాత ఏమయినా ఫర్వాలేదు. నేను సిద్ధమే ... అయినా అతనికి మనల్ని కొట్టే అధికారం ఉన్నప్పుడు మనకి మళ్ళీ కొట్టే

మరబొమ్మ

అధికారం ఎందుకు లేదు?' వాడి తత్వం తెలిసున్న నేనే ఆశ్చర్యపోయాను వాడి మాటలు విని.

పెద్దయి కాలేజీలో చేరిన తర్వాత అవే మాటలు మరో రూపంలో చెప్పేగు. 'నేను నమ్మిన ఆశయాల కోసం ఏమయినా చేస్తాను.'

మరో నమ్మకం వాడిది. దేవుడి మీద నమ్మకం లేదు. ప్రపంచాన్నంతటినీ ఏదో అజ్ఞాత శక్తి పాలిస్తుందని నా వాదం. ఆ మాటే వాడి ముందంటే అదంతా నో ఫోర్స్ అని కొట్టేసేవాడు. 'ఒరేయ్! అందర్నీ రక్షించగలవాడు దేవుడు అన్నావుగా. మరి ఏడీ! కరువు కాటకాల్లో చచ్చిపోతున్న మనుషులను ఆదుకోడేం? వరదల్లో మునిగిపోతున్న ప్రజలకి చేయి అందివ్వడేం?'

నేనేం చెప్పగలను?

ప్రతివారం గుడికెళ్ళటం అలవాటు నాకు. ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ముందు చేతులు జోడించి నిలబడి అదో విధమయిన తృప్తి, ఆనందం పొందేవాడిని నేను. ప్రతిసారీ నాతోపాటు అక్కడిదాకా వచ్చి గుడి బయటే ఉండి పోయేవాడు రామ్మూర్తి.

ఒకసారి బలవంతం మీద లోపలికి తీసుకెళ్ళాను. వరుసలో నిలబడి దేవుడి దగ్గరికెళ్ళేసరికి అరగంట పట్టింది. ఆ అరగంట సేపూ ఆ మామ్మయిల వేపు చూస్తూ నిలబడ్డాడు రామ్మూర్తి.

విగ్రహం ముందుకొచ్చేసరికి చేతులు జోడించి అందరిలాగే భక్తిగా కళ్ళు మూసుకున్నాడు. ఆశ్చర్యం వేసింది నాకు. మనసులోనే దేవుడికి కృతజ్ఞత అర్పించుకున్నాను – రామ్మూర్తిని మార్చినందుకు.

బయటకు వచ్చేక అదేమాట అన్నాను వాడితో. గలగలా నవ్వేడు. నాకేం బోధపడక తెల్లబోయేను. కాసేపయింతర్వాత తన నవ్వాపి అసలు సంగతి చెప్పేడు. వాడు అక్కడి వెళ్ళేసరికి దక్షిణ కోసం పూజారి చేయి జాపాడట. అది గమనించకుండా ఉండనట్టు ఉండాలని అలా చేసేడట పేడు. 'ఇదట్రా నీ గుడి?' మళ్ళీ నవ్వేడు.

నాకూ నవ్వు వచ్చింది.

విచారమూ కలిగింది.

మరో సంవత్సరం గడిచిపోయింది.

పరీక్షలయిపోయాయి. సెలవులు.

ఓరోజు—

మధ్యాహ్నం కుర్చీలో కూచుని శరత్‌ది 'భారతి' చదువుతున్నాను గాలి సమీరంలా వచ్చాడు రామ్మూర్తి గదిలోకి.


'ఏం చేస్తున్నావోయ్?'

'కనిపించటంలా? చదువుతున్నాను.'

'ఎప్పుడూ ఏం చదువోయ్? ... వల్లకాదు...' నా చేతిలోని పుస్తకం విసిరేశాడు. మళ్ళీ తీసుకున్నాడు 'శరత్‌దా'. అని తల పంకించి, కాస్సేపు పేజీలు తిప్పి 'శరత్ రచనలు నాకు నచ్చవోయ్' అన్నాడు పుస్తకం గిరాటేసి.

'ఎందుకో?' అడగకూడదనుకుంటూనే అడిగాను.

'ఎందుకేమిటోయ్?...శరత్ సృష్టించిన పాత్రలన్నీ చూశావా. అన్నీ 'సబ్‌మిసివ్' ఇన్ నేచర్. పరిస్థితులకెదురు నిలిచి పోరాడగల ధైర్యం లేనివాళ్ళు. హీరోలకందరికీ కష్టాలే. ఆ కష్టాలను మరిచిపోవటానికి వాళ్ళలో కొన్ని బలహీనతలు. ఇక ఆడవాళ్ళున్నారు. చాలా మంచివాళ్ళు. అలాంటి వాళ్ళు గయ్యాళిటికి చాలా దూరం. ఎందుకోయ్ ఆ మంచితనం? 'దేవదాసు' చదివేవా? మంచి పుస్తకం. సుఖపడాలనుకొన్న ఆడదాని కంత పెగు




ఇంటి పనులయిన తరువాత
టీ సేవించి పొందండి విశ్రాంతి
ఎప్పుడూ A-1 డస్ట్ టీయే సుమండీ
అది తప్ప మరొకటి కాదు
రుచి భరితము, సువాసన పూరితము
A-1 డస్ట్ టీ డబ్బు మిగుల్చును!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ
BB 6095

మరబొమ్మ

పండాలి...'

జవాబు ఏం చెప్పాలో తోచలేదు నాకు.

'అలాంటి నవల్స్ చదవకు. వాటిని సమర్థించి వాదించడానికి ఒక్క పాయింటూ దొరకదు...' ఎలా వచ్చేడో అలా వెళ్ళిపోయేడు.

సెలవులయిపోయాయి. ఫలితాలు తెలిసాయి. నేను పాసయ్యాను. రామ్మూర్తి ఫెయిలయేడు.

నాకు వెంటనే ఉద్యోగం వచ్చింది. బెంగుళూర్లో.

వెళ్ళిపోయేరోజున స్టేషను దగ్గర రామ్మూర్తి కళ్ళల్లో నీళ్ళు తిరగటం చూసేను. వాడినలా చూడ్డం అదే మొదటిసారి. నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి 'విష్ యూ గుడ్ లక్' వాడి గొంతు వణికింది.

బెంగుళూరు వెళ్ళాంతర్వాత జడపా దడపా ఉత్తరాలు రాస్తుండేవాడు. ఆర్నెల్లు గడిచింతర్వాత ఉత్తరాలు రాయటం హఠాత్తుగా మానేశాడు. ఎన్ని రాసినా ఒక్కదానికీ జవాబు లేదు రామ్మూర్తి వాళ్ళ నాన్న కుటుంబరావుగారు మాత్రం ఒక ముక్క రాశారు. రామ్మూర్తి ప్రస్తుతం ఊళ్ళో లేడని మళ్ళీ సమాచారం తెలియలేదు.

రైలు ఒక్కకుదుపుతో ఆగింది. ఆలోచనలనుండి దూరమయేను. 'ఇంకో పది నిముషాల్లో సికింద్రాబాదులో ఉంటాం' అనుకున్నాను

సెలవు కోసం ప్రయత్నిస్తే అతికష్టం మీద ఇప్పుడు దొరికింది. హైదరాబాదు బయలుదేరటంలో ముఖ్యోద్దేశం రామ్మూర్తిని చూడ్డామని.

సికింద్రాబాదులో రైలు దిగాను.

చుట్టూ కలయజూశాను రామ్మూర్తికి టెలిగ్రాం ఇచ్చాను వస్తున్నట్టు. అయినా వాడి జాడ లేదు. నాకోసం అనుక్షణమూ ఎదురు చూడవలసిన వ్యక్తి ఎందుకు రాలేదు? ఊళ్ళో లేడా?

'బాబూ...మధుసూదనం' భుజంమీద చేయి వేసి పిల్చినదెవరో కాదు కుటుంబరావు గారు.

'ఏరా...? రామ్మూర్తి రాలేదేంటి

'ముందు ఇంటి కెళ్దాంపద' ఇద్దరం స్టేషను బయటకొచ్చాం.

రిక్షాలో వెళుతుండగా అడిగేను. 'రామ్మూర్తి ఊళ్ళో లేడా!' ఆయన మొహంలో రంగులు మారాయి.

జవాబు లేదు.

జరుగకూడని దేదీ జరుగలేదుకదా అని భయపడి పోయాను.

ఇంట్లో అడుగుపెట్టగానే ఎదురుగా కనిపించింది రామ్మూర్తీ, నేనూ కలిసి తీయించుకున్న ఫోటో.

రామ్మూర్తి బొమ్మనుమాత్రం ఎవరో చింపి మళ్ళీ అతికించి పెట్టారు. రామ్మూర్తి మొహం ఫోటోలో వికృతంగా కనిపిస్తోంది.

'ఏమిటీ ఫోటో ఇలా...'

'ముచ్చటతో పండిన జీవితం అందంగా ఉండదు బాబూ. ఇదికూడా అలాటిదే. చింపి మళ్ళీ అతికిస్తే ఏం బావుంటుంది?'

నాకేమీ అర్థంకాలేదు. 'ఎవరు చేశారీ పని?' ఆవేశాన్ని తమాయించుకుని అడిగాను.

'నేనే బాబూ'

ఆశ్చర్యపోయాను. రామ్మూర్తి నెంత ప్రేమగా పెంచారో నాకు తెలుసు.

'ఆశ్చర్యపోతున్నావుకదూ. అవును మరి. నాకే వేసింది ఆశ్చర్యం. ఆవేశంలో చింపివేశాను. మళ్ళీ ప్రేమ ముంచుకు వచ్చింది. అతికించడానికి ప్రయత్నించి విఫలుడ్నయ్యాను'

ఏమిటీ సమాధానం? దీని వెనక దాగిన నిజం ఏమిటి? 'రామ్మూర్తి ఎక్కడ' గొంతు పెగల్చుకొని వచ్చాయా మాటలు...

'జైల్లో' పరిస్థితి నుండి వచ్చిన ఆటంబాంబులాంటి సమాధానం.

అదిరిపోయాను. ఏమిటి? రామ్మూర్తి... జైల్లోనా?...ఏం తప్పు చేశాడు? తల తిరిగిపోతోంది ఎందుకు? ఎందుకు???

కుటుంబరావుగారు నా పరిస్థితి గమనించి నట్టున్నారు.

'రామ్మూర్తి హత్య చేశాడు' మరో బాంబులాంటి వాక్యం. నరనరాల్ని పిండి వేసే [illegible]. పచ్చి నిజం !

'రామ్మూర్తి ఇది నీ కిమ్మన్న ఉత్తరం'

కుటుంబరావుగారి చేతిలోని కవరు తొందరగా లాక్కున్నాను.

మధూ,

నువ్వు తప్పకుండా ఇక్కడికి వస్తావు. నువ్వు వచ్చేసరికి నీ ఎదురుగా లేకపోయినా నా ఉత్తరం నీ ఎదుట ఉంటుంది.

నువ్వు వెళ్ళిపోయిం తర్వాత నేను దాదాపు పిచ్చివాడి నయిపోయాను పరీక్షలకు మళ్ళీ చదవలేక పోయాను. మమత కురిపించే హృదయం కోసం పరితపించి పోయాను.

ఎవరో కుసుమలో స్వర్గం ఉందన్నారు.

కుసుమ ఎవరో తెలుసుగా. కనీసం పేరయినా విని ఉంటావు. పదిమందీ తాకి విడిచిన కుసుమం కుసుమ. ఇంతకంటే వివరంగా ఎలా చెప్పను?

కానీ—

ఆమె చిరునవ్వులో మత్తు ఉంది. ఆమె సాన్నిధ్యంలో స్వర్గం ఉంది. తను ఆ నరకంనుండి తప్పించమంది. నన్ను ప్రేమిస్తున్నానంది. పెళ్ళి చేసుకోమని వేడుకుంది.

నీకు తెలుసుగా నాకు ప్రేమమీద నమ్మకం లేదనీ, పెళ్ళిమీద మోజులేదనీ—

కుసుమను చూసింతర్వాత ప్రేమలో నమ్మకం కుదిరింది. పెళ్ళిమీద గాలి మళ్ళింది.

ఎవరికీ తెలీకుండా గుళ్ళో పెళ్ళి చేసుకున్నాను. ఎవరికీ భయపడికాదు. తెలపటం ఇష్టంలేక. ఆమె నా స్వంతం అనుకోగానే నేను గర్వించాను. తృప్తిపొందాను అలాంటి ఛింతకు ముందెన్నడూ పొంది ఎరుగను.

ఛాన్సుకు తెలియగానే మండిపడ్డారు.

నేనూ, కుసుమా కలిసి వెళ్ళిపోతున్నాం అందరికీ దూరంగా. లోకం నింద వేస్తుంది నేను బెదరను.

నన్ను కోసం నువ్వయినా అర్థం చేసుకుంటావన్న ఆశతో.

మిత్రుడు

రామ్మూర్తి

తలెత్తేను ఎదురుగా కళ్ళనీళ్ళతో కుటుంబరావు. చేతిలో మరో కాయితం. అదో పాతపేపర్ కటింగ్ చదివాను.

ప్రవర్తనమీద అనుమానంకలిగి భార్యను హత్య చేసిన కారణంగా రామ్మూర్తి అనే యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. హతురాలిపేరు కుసుమ'

రామ్మూర్తి చివరికి ఎలా అయిపోయేడు. మైదానాన్ని మెచ్చుకున్న రామ్మూర్తి ఎలాంటి బలహీనతకు లొంగిపోయేడు.

కళ్ళు వర్షిస్తున్నాయి. అపుకోవాలని ప్రయత్నం చేయటంలేదు.

నాలుగేళ్ళు గడిచేయి. పెళ్ళి చేసుకున్నాను పాపాయి పుట్టింది.

ఆరోజు—

హృదయం పేరుకు లోగుపుతున్నాను ఎదురుగా పాప మరబొమ్మతో ఆడుకొంటోంది. కీ ఇచ్చింది. బొమ్మ డాన్స్ చేయసాగింది. మరో కీ యిచ్చింది. చేతులూపుకుంటూ బొమ్మ నడవ సాగింది. ఆనందంతో చప్పట్లు కొట్టసాగింది పాప.

బొమ్మ టేబిల్ చివరి అంచువరకూ వచ్చి కిందకుపడి విరిగిపోయింది.

అకస్మాత్తుగా రామ్మూర్తి గుర్తుకు వచ్చాడు. ●



ఈ బొమ్మలో వివియన్ నెవెన్ కొన్నిరకాల సోఫాలని, పెత్తులని అమ్మటానికి సాయపడుతున్నట్లు గ్రహించవచ్చు! అవి ఫోమ్ రబ్బర్‌తో చేసినవి, వింతరంగు కలవీను. వాటిని తయారు చేసేవాడు అలాన్ వుల్లర్.

—ఫాన్

వారఫలం

22-1-1971 శుక్రవారం మొదలు 28-1-1971 గురువారం వరకు

మేషం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాసి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృషభం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిథునం: వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. వారం ఆఖరులో మీరు అనవసరమైన శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం: వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. పాటివారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వారం ఆఖరులో ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరగలదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

సింహం: అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. పాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం మధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది.

స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి.

కన్య: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

తుల: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. కొన్ని వ్యవహారాలలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

వృశ్చికం: వృత్తిలో నూతన అవకాశాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణించగలదు. అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది పట్టు కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు.

ధనుస్సు: సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

మకరం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో అనవసరమైన [illegible] కలుగుతుంది. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కుంభం: అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. పాటివారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో వ్యతిరేక పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మీనం: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరుతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. స్థిరాస్థి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

—మహేష్



నలుగురాడువాళ్ళు కలిస్తే చాలు మగవారిని ఆడిపోసుకోవడం పరిపాటి! ఈమధ్య నిలాగే నల్గురం ఈ మగవాళ్ళని భూతద్దంలో పరీక్షించడం ప్రారంభించాం. మొదట కబుర్లు—పేకాడ్డం, కూరల విపరీతపు ధరలు, కొత్తగా పెట్టిన చీరల కొట్టు, ఇంట్లో పనిమనిషి తొందర— మీదనే నడిచాయి. చివరికి డైలాగు ఆడవారి అభిమాన పదార్థమైన పురుషుని లోటుపాట్లవైపు మళ్ళింది. మా నల్గురిలో ఇద్దరు కన్నెపడుచులు. ఇద్దరు గృహిణులు— అంటే మగవాడిమీద మాట్లాడ్డానికి అథారిటీ ఉన్నవాళ్ళన్నమాట. 'మాకేం తెలియదనుకోకండి. యీ అయిస్కాంతంలాంటి సబ్జక్టుమీద మేమూ క్షుణ్ణంగా మాట్లాడగలం' అంటూ ఛాలెంజి విసిరారు కన్నెపడుచులు. రోజులు మారాయి! అనుకున్నాను.

పసివాళ్ళ దగ్గరనుంచి ముదుసలి ముత్తయిదువులదాకా స్నేహితులున్న నాకు అందరి కబుర్లూ వినడం సరదా. ఈ నల్గురి పరిశీలనలూ పరిశీలించాక—ఈ ప్రపంచంలో ఏ యితర మగవాణ్ణి అపార్థం చేసుకున్నంతగా యింకెవరినీ అపార్థం చేసుకోరు పాపం, అనిపించింది. ఈ అపార్థాల జాబితాకి నా ఉడతాభక్తి దోహదం లేకపోలేదనుకొండి!

పక్కింటిమామ ఎంతో మర్యాదస్థుడు. ఆడవారిపట్ల అంత సహృదయంతో ఇంకే మగవాడూ ప్రవర్తించడు అనుకున్నాను— ఆ సంగతిలో ఇక మావారు దిగదుడుపే అని నిశ్చయించేశాను. మా ఆయన స్నేహితు డొకాయన—ఎంతో ఉత్సాహంగా వుంటాడు. అతగాణ్ణి పోలిన జాలీఫెల్లో యింకొకడు ఉండడని నమ్మాను. మావారి మేనమామ అంతటి మంకుపట్టు మహానుభావులిక కనపడరని భావించాను. కాని ఇంటాయన మంచితనం నా గుడ్డితనం మరుగున పడిపోయిందేమో నన్న అనుమానం కూడా రాలేదు.

అందుకే నలుగురం కళ్ళ భూతద్దం లోంచి పరిశీలించి—పాతకాకి చూపుకు స్వస్తిచెప్పి—కొత్త చూపుతో చూడాలని ప్రయత్నించాం. పాపం మగవారు—మన వారు ఏ పరాయి పురుషునికీ తీసిపోరు.



[illegible] మన ఆందోళనలూ—అన్నీ చాలామట్టుకు ఊహించుకున్నవీ పునాదిలేనివీ...అబ్బో! అంతమాత్రంచేత అప్పుడే ఆయనగారు శుభ్రరంగడుగా కాలరెత్తి గర్వపడక్కర లేదు. అందరిలోకీ మిన్న అనిపించుకోవాలంటే ఆయనగారు చాలాదూరం సాగాలి.

అందరూ కథలో 'నే ప్రేమించాను సుశీ' అంటూ టక్కున అనేస్తారా— ఆయనగారి నోటికి ఆ మాట అంతు పట్టదు. అయితే ఒకటి—ధైర్యం కూడగట్టుకుని ఆ మాట పలగ్గలిగారంటే నిజం అని మనం తెలుసుకోవాలి. భర్తగారిలా చూస్తే చాలా అవలక్షణాలు కనపడవచ్చు. ఆ ఆలోచనలూ, ఆ మగాళ్ళ పరదాలూ, పేకాటపిచ్చీ, క్రాస్ వర్డ్ పిచ్చీ— మనకి అంతుపట్టక పోవచ్చు. కానీ ఈ సరదాలను భరించడమే న్యాయం — ఎందుకంటారా. కొందరి మగాళ్ళకి ఇలాంటి పిచ్చిలుండవు —ప్రమాదకరమైన పిచ్చి ఉంటుంది — ఉదాహరణకి— టెంపరరీ భార్యలూగట్రా!

ఇతరస్త్రీల మొగుళ్ళ ఇంటిపనిలో సహాయం చేయవచ్చుగాక. కాని ఆయన గారేం ఆడంగా? అంటూ విసుక్కు పడకండి. ఎక్కడో ఒకటి అరా తప్పించి యింటిపనికేమీ రారు. పరాయి మొగుళ్ళు అందంగా బట్టలు వేసుకుంటారని ట్రిమ్‌గా ఉంటారనీ చాలామంది ఆడవారు వాపోతారు. కాని అది మన తప్పే. మనం వాళ్ళ దుస్తుల విషయంలో కుతూహలం చూపిస్తేకదా వారికి ఆసక్తి కలిగేది? నిజానికి మన గుడ్డితనమే మన అసంతృప్తికి కారణమేమో. అంతేకాదు పశువు కెప్పుడూ పక్కగొడ్డు తింటున్న గడ్డి పచ్చగా వున్నట్టు తోస్తుందిట! అందుకే మన దృక్పథాన్ని పట్టే మన మగవాళ్ళు కన్పిస్తున్నారేమో ...

అందుకే మగవారిని వారి పోకడలని వారి దృక్పథాలని గురించి మేం ఏమనుకున్నదీ వరసగా చెప్తే బావుంటుందని అనిపిస్తోంది ... ఎందుకంటే ఆడదానికి మగవాణ్ణి మించిన ఆనందం లేదు. మగవాణ్ణి క్షమించిన పేచీ లేదు. ఏమంటారు?

వన్నెలు వగలాటలు



యర్రంచంద్రశేఖరం

2

పంచాయితీ ఆఫీసుకి బయల్దేరాడు రామం. ఆ ఊరివారంతా లక్ష్మయ్యగారిని ప్రెసిడెంటుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలనుకున్నారు. ఆ విషయం ఒకరోజు వారివద్ద కదిపి చూశారు. వారు గ్రామస్థుల ప్రతిపాదనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ 'అరవై ఏండ్లు నిండినవాడిని ఆలోచన అడగకూడదట! అరవై ఏండ్లు నిండినవారికి పెత్తనం ఇయ్యకూడదట...! అరవై ఏండ్లు పైబడి అన్ని జంజాటలను వదులుకొని నిశ్చింతగా గడుపుతున్న నాకు ఈ వయసులో పెత్తనం ఎందుకు?' అని నిష్కర్షగా చెప్పి తప్పించుకున్నారు లక్ష్మయ్యగారు. కనీసం రామాన్నైనా అందుకు ఒప్పించమని కోరారు లక్ష్మయ్యగారిని. రామం యిష్టపడితే తనకు ఏ అభ్యంతరమూ లేదనీ, తనకు యిష్టమేననీ అన్నారు. కొన్ని షరతులపై రామం ప్రెసిడెంటుగా ఉండడానికి ఒప్పుకున్నాడు. ఎటువంటి పరిస్థితులలో కూడా గ్రామంలో చీలికలు ఏర్పడకూడదు. అంతా ఒకమాటపైన నడుచుకోవాలి. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ అనే భేదాభిప్రాయాలు రాకుండా చూసుకొనే బాధ్యత ఊరిలోగల పెద్దలందరిదీ! ప్రతి చిన్నవిషయానికీ ఆవేశాలు పెంచుకోకూడదు. ఇటువంటి షరతులన్నింటికీ ఊరిపెద్దలను ఒప్పించి, నామమాత్రంగా తను ప్రెసిడెంటుగా ఉండబోతున్నట్లు, బరువుబాధ్యతలు అందరూ కలిసి పంచుకోవాలని వారికి నచ్చజెప్పి ఒప్పించి, ప్రెసిడెంట పదవి స్వీకరించాడు రామం. అప్పటినుండి యిప్పటివరకు ఎటువంటి కలతలు లేకుండా గ్రామం మొత్తం రామం సలహాలపై నడుస్తూ ఆదర్శ గ్రామంగా పేరు సంపాదించుకుంది. ఎంతో కృషిచేసి గ్రామానికి విద్యుచ్ఛక్తి తెప్పించాడు, లైబ్రరీ స్థాపన సంకల్పించాడు. చుట్టుప్రక్కల ఉన్న గూడెం ప్రజలకు వయోజనవిద్య ఆరోగ్య సూత్రాలను గురించి బోధ ఏర్పాటు చేశాడు. ఆస్పత్రిభవనానికి పునాదులు వేయించే ప్రయత్నంలో ఉన్నాడు. అతని కృషి, సహృదయత పల్లెలోని ప్రతివ్యక్తిని ఆకర్షించింది. అందరూ అతనిని తమ కుటుంబవ్యక్తిలా చూస్తున్నారు. ఏసమస్య వచ్చినా అతనిద్వారా పరిష్కరించబడవలసిందే! పేదవారికి చేయూతనిచ్చి ఎంతో సహాయం చేస్తున్నాడు. బంజరు భూములకు దరఖాస్తులు పెట్టించి, వాటిని మంజూరుచేయించి వ్యవసాయపు పెట్టుబడులను ప్రభుత్వం నుండి శాంక్షను చేయించి వారికి ఉపాధులు కల్పించాడు. ఆవిధంగా పేదలపాలిటి పెన్నిధిగా పేరు సంపాదించుకున్నాడు.

రామం చూపరులను యిట్టే ఆకర్షించగల అవయవ సౌష్ఠవంగల వ్యక్తి. చక్కని శరీరచ్ఛాయతో, ఎత్తుకు తగిన లావుతో, కళకళలాడే ముఖవర్చస్సు కలిగి ఉంటాడు. అందరినీ చిరునవ్వుతో సంతోషంగా పలుకరిస్తాడు. అతని శత్రువులు కూడా అతనిని గురించిన చెడు మాట్లాడుకోరు. ప్రచారం చేయరు. ఇన్ని సలక్షణాలమధ్య ఒక్కదుర్గుణం ఉంది. అతను ముక్కోపి. అయినా కోపం అంత త్వరగా రాదు. ఒకవేళవస్తే ఆ కోపంతో ఆవేశంతో తనను తానే మరిచిపోతాడు. అందువల్ల అతనిని అందరూ ఎంత గౌరవిస్తారో అతని కోపానికి అంత భయపడతారు.

* * *

భళ్ళు చవిపోవడంతో సర్వస్వాన్ని కోల్పోయిన స్త్రీ ధరించిన నల్లచీరెతో పోటీ పడుతోంది ఆ నిశిరాత్రి. ఏమైనా అఘాయిత్యం చేయబోయేముందు వెలుగు నంతంచేసే చోరులలా మేఘాలు నక్షత్రాల కాంతిని కప్పివేస్తున్నాయి. ఆగి ఆగి వినవస్తూన్న ఉరుములు. అక్కడక్కడ పడుతూన్న చినుకులు. విజృంభించిన వాయుదేవుడు. రాబోతూన్న బీభత్సానికి నాందీ ప్రస్తావనగా కనబడుతూన్న ప్రకృతిలో ఉస్మానియా యూనివర్సిటీ గర్ల్స్ హాస్టలులోని ఒక గది కిటికీ తలుపులు ఆగకుండా శబ్దం చేస్తున్నాయి. ఆ శబ్దానికి ఉలికిపడి లేచిన శారద కిటికీ తలుపులు మూయడానికి మంచం దిగి నాలు గడుగులు వేసింది. తెరుచుకుంటూ మూత పడుతూన్న ఆ తలుపుల మధ్య నుండి కనుపిస్తూన్న ప్రకృతి విజృంభణ ఆమెను భయంతో ముంచెత్తింది. గుండె దిటవు పరచుకొని ఆ కిటికీ తలుపులను ఎలాగో మూసింది.

ఆమె జీవితానికి యిటువంటి భయంకర నిశిరాత్రులకు ఏదో అవినాభావ సంబంధము ఉండి ఉంటుంది. ఈవిధంగా ప్రకృతి విజృంభించినప్పుడల్లా ఆమెకు గతస్మృతులు గుర్తుకు రావడం పరిపాటి. ఈరోజు కూడా అదే జరిగింది. గతం గుర్తుకు రావడంతో, భయంవల్ల ఒక్కసారి ఒళ్ళు జలదరించింది. ఆ భయాన్ని దూరంచేసుకోవాలనే ఉద్దేశంతో తలగడలో తల దూర్చి నిద్రపోవడానికి ప్రయత్నించింది. ఆ నిద్రాదేవిని ఆశ్రయించేవారికి ఉండవలసిన అర్హతలులేని కారణంగా ఆ దేవి

'శారదను తనలో ఐక్యం చేసుకోవడానికి నిరాకరించడం జరిగింది. ఎట్లా. పాలుపోక కాటుక కళ్ళనుండి చారలుకట్టిన కన్నీటితో విలవిలలాడిపోతూంది ఆమె. పిశాచాలు వికటాట్టహాసం చేసినట్లు గతం ఆమె కళ్ళముందు స్ఫురణకు రాసాగింది. గతం...ఆ గతంలో తనకు జరిగిన ఘోరమైన అన్యాయాలు స్మృతిపథంలో మెదలడంతో ఆమె తన ధైర్యాన్ని కోల్పోయి, గుండె జల్లుమనగా నీరు కారిపోగా బెదురు చూపులతో ఒక్కసారి కెవ్వున కేకవేసింది.

ప్రశాంత వాతావరణంలోనైతే ఆ కేక హాస్టలువారందరికీ నిద్రాభంగం కలిగించి ఉండేది. కాని ఉరుములు మెరుపుల మధ్య గది తలుపులు కిటికీలు బంధించి ఉన్న కారణంవల్ల ఆ గదిలోనే నిద్రిస్తూ ఉన్న ఒక్క శాంత నిద్రనుమాత్రం భంగపరచ గలిగింది.

ఉలికిపాటుతో లేచిన శాంతకు శారద పరిస్థితి కొన్ని క్షణాలవరకు అర్థం కాలేదు. కొన్ని క్షణాలు గడిచిన తర్వాత ఆమె పరిస్థితి అర్థంచేసుకొని శాంత శారదను తన ఒడిలోనికి తీసుకొని భయంతో వణికిపోతున్న ఆమె హృదయానికి ఊరట కలిగించింది.

'శారదా! ఇలా అప్పుడప్పుడు నిద్ర నుండి అకస్మాత్తుగా లేచి భయంతో కేకలు వేస్తూ ఉండడం ఒకటి రెండుసార్లు జరిగింది. ఎంత గుచ్చి గుచ్చి అడిగినా కారణం చెప్పడంలేదు.'

'.......................'

సమాధానం చెప్పకుండా వెక్కివెక్కి ఏడవసాగింది శారద.

'శారదా సమాధానం చెప్పకుండ ఏడుస్తే నన్ను చంపుక తిన్నట్లే!'

'శాంతా... అం...త...మా...ట...నకు ఈ... నిర్భాగ్యురాలి,... కోసం ... అంత పెద్ద... ఒట్టు... వే... సు... కో...దు'

వెక్కిళ్ళ మధ్య, తడబడుతూ అంది శారద.

'శారూ! ఏ ముహూర్తంలో మన మిద్దరం స్నేహితులమయ్యామో? మన స్నేహలత పెరిగి, పుష్పించి, ఫలించింది. నీ కోసం నేనేమైనా చేయగలను. నీ కష్టసుఖాలలో భాగం పంచుకొనే అవకాశం నాకివ్వు. ఈ సంగతి నీకెన్నిసార్లో చెప్పాను. నీవు నన్ను పరాయిదానివిగా చూస్తున్నావు. ఇది నీకు న్యాయమా...?'

తన హృదయంలో శారదపై నిండిన జాలినంతా కళ్ళల్లో నింపుకుంటూ ప్రశ్నించింది.

'శాంతా! నీవు జీవితంలో తటస్థపడి ఉండకపోతే నేను ఏమైపోయి ఉండేదాన్నో...? నాపైన నీకింత జాలి గలగడానికి నేను ఎన్ని జన్మల పుణ్యాన్ని మూటగట్టుకొని ఈ జన్మ ఎత్తానో...? అంధకారంలో కాంతి కిరణంలా, గుడ్డివాడికి చేతి కర్రలా, నీ ఆసరాయే నాకు లేకపోతే నేను ఏనాడో చరిత్ర హీనురాలనై పోయేదాన్ని.'

'ఊరికే జరిగిపోయినదాన్ని గురించి అలా బాధపడతావెందుకు? అమావాస్య తరువాత పౌర్ణమి, చీకటి తర్వాత వెన్నెల సహజమేకదా...! ఎప్పుడూ నీలో నీవే కుమిలిపోతూ ఉంటావు. పోనీ ... నీ గత చరిత్రంతా నాతో చెప్పి నీ హృదయ భారాన్ని కొంత తగ్గించుకోకూడదూ...? ఇలా ఎంతకాలమని నీలో నీవు బాధపడుతూ ఉంటావు...? పన్నూ నీ బాధలో పాలు పంచుకోనీ'




శాంత కళ్లలో మెరిసి ముత్యాలలా మెరిసిపోతున్న కన్నీటిని చూసి బావురు మంది శారద.

'భగవంతుడు నాకీ జన్మ ఎందుకు ప్రసాదించాడో అర్థం కావడం లేదు. ఎప్పటికప్పుడు నాపై తమ క్రూరత్వాన్ని ప్రదర్శిస్తూ, నన్ను వరిపివేయాలని చూసే వారికి జయమూ, నన్ను ఆదుకొని నాకు సహాయపడదామనుకొనే వారికి అపజయమూ కలుగుతూ ఉంది. అది నా దురదృష్టం...! నాకోసం ఎంతో శ్రమపడ్డావు. నా బాధల్లో పాలుపంచుకున్నావు. నన్ను పోషిస్తూ, నీ చదువు కోసం నీ పెద్దలు పంపిస్తూన్న డబ్బు రెండు భాగాలుగా చీలి నీకైన అవసరాలను కూడా తగ్గించుకొని నా కోసం త్యాగం చేస్తున్నావు. అందుకు నేను అర్హురాలినా? ఏ విధంగానూ నీ ఉపకారానికి ప్రత్యుపకారం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నా యిలా ఎంతకాలం నీ నుండి ఉపకారాలను పొందుతూ ఉండగలను...? దానికీ ఒక హద్దుంటుంది కదూ...? నీ సహచర్యంతో 'మంచి' అనే పదానికి అర్థం తెలుసుకో గలిగాను. నీతో పరిచయానికి ముందు ఆపదానికి కూడా నిర్వచనం లభించలేదు. భగవంతుడు నాకు ప్రసాదించిన బాధామయ జీవితానికి నిరంతరం వగచి, వగచి, గుండెలు బద్దలయ్యేలా విలపిస్తూన్న నాకు జీవితం

మల్లెలు...

పై ఆశలు చిగురింప జేశాయి నీ ఆప్యాయత మృదు వాక్కులు. కమ్మనైన గతాన్ని మరిచి పోగలుగుతున్నాను కొంతవరకు. కాని పూర్తిగా అది సాధ్యపడడం లేదు. ఏ ఘడియలోనో నాకు తెలియకుండానే నేను గతస్మృతులలో ప్రవేశిస్తున్నాను. బాధతో విలవిలలాడి పోతున్నాను. దీనికి అంతమెప్పుడో అర్థం కావడంలేదు. ఎడారిలో దారితప్పిన ప్రయాణికునిలా గమ్యం తెలియని బ్రతుకైంది నాది,' అని హృదయ విదారకంగా విలపిస్తూన్న శారదను ఎలా ఓదార్చాలో తోచక కొన్ని క్షణాలు నిర్విణ్ణురాలై గడిపింది శాంత. ఆ తర వాత మెల్లిగా తేరుకొని 'శారదా...! నీవు ఏడుస్తూ నన్నుకూడా ఏడిపిస్తావా...?' దీనంగా ఆమె కళ్లల్లోకి చూస్తూ అడిగింది.

ఆ మాటతో శారద కళ్లు తుడుచుకొని ఏడుపు మానింది. ఆ ముఖంలో దైన్యం, నిస్సహాయత, జీవితంపై విసుగు స్పష్టంగా కనిపిస్తూ ఉన్నాయి. ఒక దీర్ఘమైన నిట్టూర్పు విడుస్తూ, 'శారూ... నిన్ను ఎంతగానో బతిమాలుకుంటున్నాను. ఇది వరకు కూడా బతిమాలాను. ధైర్యంగా నిలబడి కష్టాలను ఎదుర్కోవాలి. నీవు భరించలేని కష్టాలకే గురై ఉండవచ్చు...



కాదనను. కాని యికముందు నీకు ఏటు వంటి యిబ్బందులూ కలుగకుండా చూసే బాధ్యత నాది. ఇంకా నీవలా బాధపడుతూ ఉండే నామీద నీకు నమ్మకం కలుగ లేదేమోనని అనుమానం కలుగుతూ ఉంది. మనసును దిటవు పరచుకోవాలి. పడిన కష్టాలకు యెంతకాలమని బాధపడతావు...?'

'శాంతా...! నీ ఋణం ఎలా తీర్చుకో గలనో చెప్పు...? యెన్నోవిధాల నాకు ధైర్యాన్ని కలుగజేస్తున్నావు. నీకు నేను ఆ జన్మాంతం కృతజ్ఞత చూపించినా తక్కువే...! ఈ రోజుల్లో తల్లిదండ్రులకు, అక్కచెల్లెళ్లకు, అన్నదమ్ములకే ఒకరిపై మరొకరికి ప్రేమలు కరువయ్యాయి — అలాంటప్పుడు ముక్కూ ముఖం తెలియని నాపైన ఎంతో ఆదరణ చూపుతున్న నిన్ను దేవతగా నా మనసులో ప్రతిష్టించుకున్నాను' మనసును కుదుట పర్చుకుని అంది.

'అంత పెద్దమాట లెందుకు? ఒక వ్యక్తి మరొక వ్యక్తికి చేయగలిగినదానికన్న ఎక్కువ నేనేం చేస్తున్నాను? నీవలా మాట్లాడి నన్ను చిన్నబుచ్చకు.'

'మీ పెద్దలకు తెలిస్తే నిన్నే మంటారోనని నాకు చాలా భయంగా ఉంది...! అదీగాక మీనాన్నగారి అభి ప్రాయానికి విరుద్ధంగా నీ చదువు సాగుతూ ఉందని చెప్పావు...'

'ఆ అనుమానం నీకేమాత్రం అవసరం లేదు. మా బావ సంగతి నీకు తెలియదు. గొప్ప విశాలహృదయం గలవాడు. ఆయనకు పేదవారంటే పంచప్రాణాలు. ఈ విషయం తెలిస్తే ఎంతో సంతోషిస్తాడు. ఉత్సాహంతో నన్ను అభినందిస్తాడు. ఎక్స్‌కర్షన్‌కు వెళ్లివచ్చాక మనమిద్దరమూ మా ఊరు వెడదాం. బావదగ్గరినుండి నిన్న యీరోజూ ఉత్తరమూ వచ్చాయి. నేను వ్రాసినదానికన్న ఎక్కువ డబ్బే పంపించాడు. మనయిద్దరికీ పుష్కలంగా సరిపోతుంది' సంతోషంతో అంది.

'ఇద్దరికీ సరిపోవడమేమిటి? ఇద్దో శాంతా...! నా అవసరాలను ఎలాగో తీరుస్తూనే ఉన్నావు. ఈలాంటి విలాసాలకు నిన్ను డబ్బు ఖర్చుచేయనివ్వను. ఈ డబ్బే ఉంటే వచ్చేసంవత్సరం ఫీజుకు ఉపయోగ

వడుతుంది. ఉండడానికి వ్వాలమిస్తే వడుకోను మంపమడగిపట్లుంటుంచి నీతో నేను బ్రతుకుదేరడం. అయినా నాకెందుకు శాంతా ...ఈ ప్రయాణాలు? అటువంటివి నోచుకొని పుట్టలేదు నేను.'

'నీవలా మాట్లాడితే నాకు కోపం వస్తుంది శారూ...! అవకాశం లేనప్పుడు బాధలు పడ్డావు. నీకు తోడుగా నేనుండి నిన్ను నాతో సమంగా చూసుకుంటా నని అంటున్నప్పుడు కూడా నీవలా నిరుత్సాహపడితే నా మనసుకు కష్టం కలుగుతుంది. నీవు అరచి గీపెట్టినా, నిన్నిక ఒంటరిగా ఒదలను. ప్రమాణం చేసి చెబుతున్నాను. నిన్నొక యింటిదాన్ని చేసినతర్వాతే నా సుఖం నేను చూసుకుంటాను. ఎందుకోగాని నిన్ను చూసిన మరుక్షణంనుండి నాకు నీపై ఎనలేని ఆప్యాయత, అనురాగం ఏర్పడ్డాయి.'

'శాంతా అంత త్యాగం నాకోసం చేయ వద్దు. నే నొక యింటిదాన్ని కావడం నీ వనుకుంటున్నంత తేలికైన పనికాదు. నీ ఈ మాటలు చాలు. నా హృదయం సంతోషంతో పొంగిపోతూ ఉంది. నా గత చరిత్ర తెలిసినవారెవ్వరూ నన్ను చేసి ట్టరు. దాన్ని తెలియజేయకుండా ఎవరినీ వివాహమాడ తలచుకోలేదు నేను. ఈ జన్మకిక యింతే...!' నిరాశ, నిస్పృహ లతో నిండిఉన్నాయి ఆమె మాటలు.

'శారూ...! ఎన్నిసార్లు అడిగినా నీ పూర్తి వివరాలు చెప్పకుండా తప్పించు కుంటున్నావు. ఈ రోజు అది కుదరదు. ఎలాగూ నిద్ర చెడిపోయింది. తెల్లవార్లు జాగరణైనా చేసి ఈ రోజు నీ కథ వింటాను.'

'వద్దు. నా పూర్వ చరిత్రంతా చాలా జుగుప్సాకరమైనది. నీకుచెప్పి నీమనసు కష్టపెట్ట తలచుకోలేదు.'

'అలా అనకు. పద్మం పంకిలంలో జన్మించింది. దాని జన్మ గురించిగాని, దాని చుట్టూ ఆవరించి ఉండే పంకిలాన్ని గురించిగాని ఎవరైనా ఆలోచిస్తున్నారా...? నీవు చెప్పి తీరాల్సిందే ... !'

'తప్పదంటావా...?'

'తప్పదు. ఏమాత్రం తప్పదు ... !!' మొండిగా అంది శాంత.

'శాంతా ... ! నా సంగతులన్నీ విని అసహ్యించుకోవు గదా...?'

'శారూ ... ! ఇంతేనా నీవు నన్ను అర్థం చేసుకున్నది...?' బాధపడుతూ అంది.

'మన్నించు...!'

'సరే...! త్వరగా చెప్పు—


'మా అమ్మ మోసపోయింది. తత్ఫలితంగా నేను జన్మించాను. స్త్రీలకు సమాన హక్కులు, స్త్రీ జనాభ్యుదయం అనే నినాదాలు ఉపన్యాసాలలో, పుస్తకాలలో తప్ప ఆచరణలో ఉండవు. అమ్మను మోసగించిన యువకుడు విద్యావంతుడు, ధనికుడు. నాగరికత అనే ముసుగులో తలదాల్చుకున్న అనాగరికుడు. పయోముఖ విషకుంభం. ఆమె యౌవ్వనంతో తన దాహాన్ని తీర్చుకున్నాడు. తన ప్రతిబింబం అమ్మలో పెరుగుతూవున్న సంగతిని తెలుసుకొని ముఖం చాటువేసుకున్నాడు. ఈ విషయం నలుగురికి తెలియకముందే అమ్మ యింటినుండి వెళ్ళిపోయింది. ఎన్నో కష్టాలు పడింది. లెక్కలేనన్ని అవమానాలకు గురైంది. నవమాసాలు మోసి చివరకు నన్ను కన్నది.

'నేను పుట్టడంతో ఆమె కష్టాలు ద్విగుణీకృతమయ్యాయి. ఆమెకు నిలవడానికి ఎక్కడా నీడ దొరకలేదు. తనను మోసగించిన ఆ యువకుణ్ణి నలుగురిలో ఆమె బయటపెట్టలేదు. నిదర్శనాలు, రుజువులు ఉన్నప్పటికీ ఆమె అతనిని బాధించడానికి ఏ ప్రయత్నమూ చేయలేదు. ఆమె చనిపోయిన తర్వాతగాని అవి ఉన్నట్లు నాకు తెలియలేదు. ఆమె అందమే ఆమెకు శత్రువైంది. ఎన్నో అవమానాలను హింసలను ఎంతో ఓర్పుతో సహించింది. కాని మరొక స్త్రీని వివాహం చేసుకొని హోదా, పరువు ప్రతిష్ఠలతో సంఘంలో పెద్ద మనిషిగా చలామణి అవుతూన్న అతని పేరుమాత్రం బయటపెట్టలేదు. అనాది నుంచి భారత స్త్రీ యిటువంటి అన్యాయాలకు అక్రమాలకు గురి అవుతూనే వచ్చింది.

'ఎంతో కష్టంమీద మా జీవితాలు గడవడం నాకు కొద్దిగా గుర్తుంది. ఎన్నో రాత్రులు ఉపవాసాలుచేస్తూ ఉండేవాళ్ళము. అమ్మ తనకు లేకపోయినా బాధపడేదికాదు. నేను ఒక్కపూట పస్తుంటే చాలు ఆమె కన్నీళ్ళ ధారలు కడుతూ ఉండేవి. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని నన్నుమాత్రం చదివించింది. ఎన్నో అవస్థలుపడుతూ, లవారి యిండ్లలో చాకిరి చేసుకుంటూ, ...న శీలాన్ని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ నాకు పదమూడేళ్ళు వచ్చేవరకు సాకింది. నేను అప్పుడు ఆ ఊరిస్కూలులో ఎనిమిదవక్లాసు చదువుతున్నాను. అప్పుడే ప్రపంచమంటే ఏమిటో తెలుస్తూ ఉంది నాకు. రెండు మూడు నెలలుగా అమ్మ ఆరోగ్యం క్షీణించసాగింది.

'నేను ఒకరోజు స్కూలునుండి యింటికి రావడం ఆలస్యమైంది. చీకటిపడింది. ఆలస్యమైనందుకు అమ్మ కోప్పడుతుందేమోనన్నభయంతో ఉరుకులు, పరుగులతో యింటికి రాసాగాను. ఇంటికి చేరిన నాకు లోపలనుండి కేకలు వినబడడంతో ఆశ్చర్యపోయాను. తలుపు ఓరగావేసి ఉండడంవల్ల లోపల జరుగుతూవున్న దృశ్యం నాకంటపడింది. అమ్మ ఎవరినో తిడుతూ ఉంది. ఎవరో వ్యక్తి తడబడుతూన్న మాటలతో పడుతూ, లేస్తూ అమ్మ చేతిని పట్టుకొని లాగుతున్నాడు. నాకు భయంవేసింది. లోపలికి వెళ్ళడానికి ధైర్యం చిక్కలేదు. అలాగే నిర్జీవప్రతిమలా నిలుచుని లోపల జరుగుతూన్న దృశ్యాన్ని చూడసాగాను. అమ్మ ఏడుస్తూ ఉండడంవల్ల నాకు ఏడుపు వచ్చింది. పెద్దగా ఏడుస్తే ఆతడు నన్ను కూడా ఏమైనా చేస్తాడేమోనని భయంతో వణికిపోసాగాను. పెద్దగా కేకలువేసి అందరినీ పిలవాలన్న ఊహ గాబరాతో వణికిపోతూన్న నాకు తట్టనేలేదు. అంతకుముందే మేఘావృతమై ఉన్న ఆకాశంనుండి క్రమంగా చినుకులు ప్రారంభమైనాయి...ఉరుములు...మెరుపులుకు తోడు గాలి విజృంభించి వర్షం ఎక్కువైంది. తడిసిపోతూ యింటి ముందు నిలుచున్నానే కాని ధైర్యంచేసి లోపలికు వెళ్ళలేకపోయాను. ఆ మసక వెలుతురులో లోపలి దృశ్యం కనుపిస్తూ ఉంది. అమ్మ తన శక్తినంతా కూడ తీసుకొని అతనితో పెనుగులాడుతూ ఉంది. ఆ నీచుడు అమ్మను లోబరుచుకోవాలని విశ్వప్రయత్నం చేస్తూ ఉన్నాడు. వాడు తనను పట్టుకుంటున్నప్పుడల్లా కొరుకుతూ ఉంది. కళ్ళెర్రజేసి అరుస్తూ ఉంది...దున్నపోతుమీదపడిన వర్షంలా ఆ దుర్మార్గుడు ఏ మాత్రం చలించడంలేదు. అమ్మ చీరె చినిగి పీలికలై వ్రేళ్ళాడుతూ ఉంది. రవిక తన నిస్సహాయతను వ్యక్తం చేసి శరీరాన్ని కప్పి ఉంచలేకపోయింది. రాక్షసరూపం దాల్చాడా దుర్మార్గుడు. నా ప్రాణాలు పైనే పోవడ మారంభించాయి. నాలుక పిడచగట్టింది. మళ్ళీ పెద్దగా అరుద్దామనే ఊహ ఆ సమయంలో నాకు కలిగింది గొంతులోపలి నుండి మాట పెగిలి రాలేదు. వర్షపునీరు నా ఒంటినిండా కారుతూ ఉండడంచేత చలికి వణికిపోసాగాను. అకస్మాత్తుగా ఒక పెద్దమెరుపు మెరిసింది. అమ్మచేతిలో కత్తిపీట కనుపించింది. అర్ధనగ్నంగా అపరదుర్గమై విజృంభించడం కనుపించింది.

'వర్షం యింకా పెద్దదైంది... ఎక్కడో పిడుగుపడినట్లు చప్పుడైంది. భయంతో వణికిపోయాను. నాకేమీ తోచక అక్కడే కూలబడిపోయి ఏడువసాగాను. పెద్దపొలికేకలతో ఎవరో క్రిందపడిన చప్పుడు వినిపించింది. ఆ దుర్మార్గుడు తలుపు తెరుచుకొని ఆ వర్షంలో బయటికి పరుగెత్తాడు. నేను వాడికి కనుపించకుండా తలుపుచాటున నక్కాను. వాడు కనుచూపు మేర దాటి పోగానే భయపడుతూ యింటి లోపలికి అడుగులు వేయడం ప్రారంభించాను. లోపల కనుపించిన దృశ్యంతో నాకళ్ళు బైర్లు కమ్మాయి. కత్తిపీట అమ్మకంఠంలో పూర్తిగా దిగబడి ఉంది. అమ్మ వెల్లకితలా పడి ఉంది. రక్తం



ముడుగుకట్టింది. ఇదంతా చూసిన నేను భయంతో వెంటనే తేరుకోలేక పోయాను తేరుకున్న తర్వాత ఏం చేయాలో తోచ లేదు. బయటికి పరుగెత్తి ఎవరినైనా పిల్చుకువద్దామనుకున్నాను. కాని బయట వర్షం ఇంకా అధికమైంది. బిగ్గరగా కేకలు వేయసాగాను అమ్మకు ఏమైందో తెలియలేదు కదలడంలేదు. అమ్మవైపు చూడడానికే భయం కలగడంవల్ల రెండు కళ్లనూ మూసుకున్నాను అప్పుడప్పుడు వ్రేళ్ల సందులనుండి అమ్మను చూస్తూ భోరున ఏడవసాగాను. ఎన్నిసార్లు చూసినా అమ్మలో చలనం కనుపించలేదు. చనిపోయిన వారు కదలరని ఎవరో చెప్పగా విన్నాను. అనుమానం కలిగింది బిగ్గరగా ఏడ్చాను ఉరుములు... మెరుపులు...వర్షం...ప్రకృతి విలయ తాండవం తగ్గలేదు. అలాగే శోషవచ్చి పడిపోయాను...అంతే! ఆతర్వాత జరిగిన సంగతులు నాకేమీ తెలియలేదు'

ఇంతవరకు కథచెప్పిన శారద కళ్ల వెంట కన్నీరు ధారలుకట్టి బుగ్గల క్రిందుగా ప్రవహించడం చూసిన శాంతకు కూడా దుఃఖం ఆగలేదు.

'అందుకేనా శారూ...!ఉరుములు మెరుపులతో వర్షం వచ్చినప్పుడల్లా ఉలికిపడి లేచి ఏడుస్తావు' శారద కన్నీటిని తుడుస్తూ ఓదార్పు మాటలంటూ తన కళ్లను పమిట చెంగుతో తుడుచుకుంది శాంత కొన్నిక్షణాలు ఆగదిలో నిశ్శబ్దం ఆవరించింది. ఇద్దరిముఖాలు చిన్నబోయి కన్నీటి చారలతో ఎంతో విషాదాన్ని వ్యక్తం చేయసాగాయి.

మెల్లిగా తేరుకున్న శాంత శారదవైపు చూస్తూ 'శారూ...! నా శారూ...! ఎంత ఘోరమైన దృశ్యాన్ని చూశావే...?చిన్నతనం ప్రపంచజ్ఞానం తెలియని రోజులు. ఆ రాక్షస కృత్యాన్ని కళ్లతో చూడడం. ఎటువంటి గుండె నిబ్బరం కలవారికైనా భయం కలగడం సహజం...!అటువంటిది అమాయకురాలివి, చిన్నదానివి అంతటి కఠోరదృశ్యానికి తట్టుకోలేక పోవడంలో అసహజమేమీ లేదు. భగవంతుడు నీకు ఎంత అన్యాయం చేశాడే...?'

'ఆ భగవంతుడు చేసిన దేముంది శాంతా...? కర్మ ఫలానుభవాన్ని ఎవరు తప్పించుకో గలగారు...? ఆనాటి సీత,

మల్లెలు...

ద్రౌపది, సతి అనసూయలవంటి మహా పతివ్రతలకే తప్పలేదు. సాధారణ మానవులం. మన మెంతటివాళ్లం ...?' అని ఒక్క క్షణం ఆగి మళ్లీ 'నాకు తెలివి వచ్చేసరికి ఆ ఊరి ఆస్పత్రిలో ఉన్నాను. రెండురోజులకు ఆ షాక్‌నుండి తేరుకో గలిగాను. ఆస్పత్రినుండి యింటికి వెళ్లాను. ఇల్లంతా చిందర వందరగా ఉంది. అమ్మ శవాన్ని చుట్టుప్రక్కల వాళ్లు దహనం చేశారట ... కత్తిపీట అమ్మకడుపులో దిగబడి ఉండడంతో దానిని హత్యగా ఊహించిన పోలీసులు నేరస్థుడికోసం గాలిస్తున్నారని తెలిసింది. ఉన్న ఒక్క పెట్టె తెరిచాను. అందులో పాతగుడ్డలు తప్ప ఏమీలేదు. వాటిని కదిలించి చూస్తూ ఉండగా ఒక కవరు కనుపించింది. అందులో ఫోటో, రెండు ఉత్తరాలూ కనుపించాయి. ఆ కవరును జాగ్రత్తగా యిప్పటికీ ఉంచుకున్నాను. ఉపయోగిస్తా యనుకున్న ఒకటి రెండు జతల గుడ్డలను ఒక పాత సంచిలో కుక్కి ఆ కవరును కూడా అందులోనే దాచిపెట్టాను.

'అమ్మ చనిపోయిన తర్వాత యిక రోజు అక్కడ ఉండ బుద్ధి పుట్టలేదు. అమ్మ గుర్తుకు వచ్చినప్పుడల్లా ఏడుపు వస్తూ ఉండేది. ఎక్కడికైనా వెళ్లిపోవా లనుకున్నాను. క్షుద్బాధ నన్ను నిలువునా దహించివేయ సాగింది. అడుగులు పడలేదు. మూడురోజుల క్రితం ఒక్కపూట చేసిన భోజనం...అర్ధాకలితో ...! ప్రక్కింటి ఆమె మా యింట్లోకి రావడం కనుపించింది. చేతిలో సంచీ తీసుకొని రెండడుగులు వేసి క్రిందపడి పోయాను. ఆమె దగ్గరకువచ్చి నన్ను లేవదీసి తమ యింటికి తీసుకువెళ్లింది. అన్నం పెట్టింది. నాకు బుద్ధి తెలిసిన తర్వాత వేరేవాళ్లయింట్లో ఆరోజే అన్నం తిన్నాను. అమ్మ ఎన్నికష్టాలైనా భరించింది గాని నోరెత్తి ఎవరినీ యాచించలేదు.

'అన్నం పెట్టి ఆదరించిన ఆమెవద్ద సెలవుతీసుకొని బయలుదేరాను. అంతలో పోలీసులు నన్ను వెదుకుతూ వచ్చారు. నన్ను ఏవేవో ప్రశ్నలుఅడిగి, వివరాలు వ్రాసుకొని వెళ్లిపోయారు.

'నేను వీధిన పడ్డాను. ఏమిచేయాలో? ఎటు వెళ్లాలో తోచలేదు. ఆ ఊళ్లో ఉండ బుద్ధిపుట్టలేదు. నేరుగా స్టేషనుకు వెళ్లాను. ఏదో ఒక రైలు ప్లాట్‌ఫారంమీద సిద్ధంగా ఉంది. ఎక్కి కూర్చున్నాను. అది ఎక్కడికి వెడుతుందో తెలియదు. అలసటగా ఉండడంవల్ల ఆవులిస్తూ నిద్రపోయాను.

'ఎవరో తట్టి లేపుతూ ఉండడంవల్ల లేచాను. ఎదురుగా తెల్లని దుస్తుల్లో టికెటు కలెక్టరు కనుపించాడు. 'టిక్కెట్టేదీ...?' అడిగాడు. 'లేదు' అని తల అడ్డంగా త్రిప్పాను. అప్పుడే రైలు ఏదో స్టేషనులో ఆగింది. అతను దిగిపొమ్మని బెదిరించాడు. నాకు భయంవేసి ఏడుపు సాగించాను. అతనికి జాలి కలుగలేదు. పైగా అది ఫస్టుక్లాసు కంపార్టుమెంటు. చేయిపట్టుకొని బలవంతంగా దింపబోతుంటే నేను పెద్దగా ఏడవసాగాను. ఆ కంపార్టుమెంటులో వేరే ఒక సంపన్న కుటుంబం ప్రయాణం చేస్తూఉంది. ఖరీదైన దుస్తుల్లోఉన్న ఆయన జోక్యం కల్పించుకొని నావైపుతిరిగి 'ఎవరమ్మా నీవు...? టిక్కెటు లేకుండా, అందులో ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో ఎక్కావు!' అని ప్రశ్నించాడు.

'నేను దిక్కులేని దానినండీ! మూడు రోజుల క్రితం మా అమ్మ చనిపోయింది. నాకిక ఆ ఊరిలో ఉండ బుద్ధివేయలేదు.'

'అంతా అబద్ధంసార్! ఇటువంటి వాళ్లను రోజుకు ఎంతమందిని చూస్తూ ఉంటాం...!' కళ్లెర్రజేస్తూ అన్నాడు టిక్కెటు కలెక్టరు.

'లేదండీ...! నేనబద్ధం చెప్పడంలేదు' అని దీనంగా ఆ పెద్దమనిషి కళ్లల్లోకి చూశాను. ఆ పెద్దమనిషి సహృదయుడిలా ఉన్నాడు. టి. టి. కి హైద్రాబాదు వరకు అయే చార్జి చెల్లించి రశీదు తీసుకున్నాడు. నా తలమీద నుంచి ఎంతో బరువు దించివేసినట్లయింది. అమాయకంగా వారివైపుచూశాను. వారితో నన్ను నేను పోల్చుకొని ఎంతో సిగ్గుపడ్డాను. వారి దుస్తులు, వేషభాషలు నాగరికంగా ఉన్నాయి. మళ్లీ తలఎత్తి వాళ్లను చూడలేక పోయాను. నా పరిస్థితి నాకే అసహ్యంగా తోచింది. చినిగిపోయి మురికితో కనిపిస్తున్న గుడ్డలతోనూ, ఒళ్లంతా పేరుకుపోయిన మకిలితోనూ చూసేవారికి నాపై ఏహ్యభావం కలిగిస్తూ ఉంది.

'చూడమ్మా ... ఒంటరిగా ఎక్కడికి వెళ్లా లనుకుంటున్నావ్?'

నేను మాట్లాడలేదు. మళ్లీ అడిగారు. మాట్లాడకుండా ఉండడం బాగుండదని భావించి 'ఎటు వెళ్లాలో తోచడం లేదండీ! అంతా అయోమయంగా ఉంది. తినడానికి తిండి లేకున్నా అమ్మ నన్ను చదివించింది. ఎనిమిదవక్లాసు చదువుతూ ఉండగా అకస్మాత్తుగా ఒక దుర్మార్గుడి ఘాతుక చర్యకు గురైంది.' అని జరిగినదంతా చెప్పి ఏడవసాగాను. నా మాటలు నమ్మారు ఆ భార్యాభర్తలు. వారబ్బాయి కావచ్చు పదహారు సంవత్సరాల వయసుంటుంది. అతను మాత్రం మొదటి నుండీ నన్ను చిన్న చూపు చూడడం గుర్తించాను. వారితో చెప్పి అలసటగా ఉండడం వల్ల పడుకున్నాను. మళ్లీ మెలుకువ వచ్చి చూసే సరికి రైలు సికింద్రాబాదు స్టేషనులో ఆగింది. తెల్లవారింది. వారంతా ముఖాలు కడుక్కుంటున్నారు. నన్నూ కడుక్కోమన్నారు. కడుక్కున్నాను. ఆ తర్వాత వారితోపాటు నాకు కూడా టిఫిను యిప్పించారు. మొహమాట పడుతూనే టిఫిను పూర్తి చేశాను.

'అమ్మాయీ! నీ కభ్యంతరం లేకపోతే మా యింట్లో ఉండు. నా భార్యకు సాయంగా కూడా ఉంటుంది.'

ఆప్యాయతతో నిండిన వారి మాటలు నాకు ధైర్యాన్ని కలిగించాయి. నా మనసులో భగవంతుడే ఈ విధంగా దారి చూపించాడని ఊహించాను.

'ఏమ్మా మాట్లాడవు? నీ కిష్టం లేకపోతే చెప్పు.'

'అబ్బే...! అదేం లేదండి, ఈ పరిస్థితిలో మీరు నన్ను భగవంతుల్లా ఆదుకుంటున్నారు. సంతోషంగా వస్తాను.'

'నాన్నగారూ! అన్నీ ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చారా...? ముక్కూ ముఖం తెలియని వాళ్లను అంత త్వరగా నమ్మకూడదు.'

'వారబ్బాయి మాటలు నాకు కొంత నిస్పృహను కలిగించాయి. అతని మాటలను పట్టించుకొని నన్ను వద్దంటారేమోనని భయపడ్డాను. కాని అలా జరగలేదు. వారితోపాటు నన్ను వారి యింటికి తీసుకు వెళ్లారు.

(ఇంకా ఉంది)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వనితాలోకం వ్యాసరచన పోటీ!

'కుటుంబ నియంత్రణ ఉద్యమం ఎలా సాగుతోంది?'

మొదటి బహుమతి రు. 250

రెండవ బహుమతి రు. 200

మూడవ బహుమతి రు. 150

ముగింపు తేది 30—1—1971

భూగోళంమీద మానవజాతి సంఖ్య ఇప్పుడు పెరుగుతున్నట్లు పెరిగితే త్వరలోనే ఒకరినొకరు తినవలసి వచ్చేటంత భయంకర పరిస్థితి ఏర్పడగలదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారతప్రభుత్వం, దేశంలో ఎందరో ప్రముఖులు ఈ హెచ్చరింపుని పాటిస్తున్నారు. పెద్ద పెట్టున 'కుటుంబనియంత్రణ' పద్ధతులద్వారా జనాభా పెరుగుదలని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నారు. 'పరిమిత కుటుంబం' ఉద్యమం మనదేశంలో కొంతకాలంగా సాగుతోంది.

* ఇది ఎంత బాగా సాగుతోంది?
* మన ప్రజలలో అధిక సంఖ్యాకులు కుటుంబ నియంత్రణ సిద్ధాంతాన్ని స్వీకరిస్తున్నారా?
* కుటుంబ నియంత్రణకోసం ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతులు ప్రజలకి నచ్చుతున్నాయా?
* కుటుంబ నియంత్రణ ప్రచారం ఎలాగ ఉంటోంది?
* కొందరన్నట్లు కుటుంబనియంత్రణ ఉద్యమం [illegible] దుర్వినియోగానికి దారితీస్తున్నాయా?
* కుటుంబనియంత్రణ ఉద్యమాన్ని మరింత విజయవంతం చెయ్యడానికి అవసరమయిన విధానాలు ఏమిటి?

ఈ ప్రశ్నలకి సమాధానాలు ప్రపంచానికంతటికీ ముఖ్యమయినవే; అతిపేద దేశమయిన భారతదేశానికి మరింత ముఖ్యమయినవి! భారతదేశం వనితాలోకం వాటిని పరిశీలించాలి!

తగిన మార్గాలు సూచించాలి!

ఈ వీలు కల్పించడానికే ఆంధ్రసచిత్ర వారపత్రిక, వనితాలోకానికి వ్యాసరచన పోటీ ఒకటి ఏర్పాటు చేస్తున్నాము.

వనితాలోకం ఈ పోటీలో పాల్గొని దానిని విజయవంతం చెయ్యగలదని ఆశిస్తున్నాము.

నిబంధనలు

1 ఈ వ్యాస రచన పోటీ వనితలకే పరిమితము. పురుషులు ఇందులో పాల్గొనరాదు.

2 వ్యాసాలు రెండు అరఠావు పేజీలని మించరాదు. [ఒక అరఠావు అంటే రెండు ఎక్సర్‌సైజు నోటుబుక్కు పేజీకి రెండింతలు.]

3 కాగితానికి సిరాతో ఒకవయిపు మాత్రమే రాయాలి.

4. వ్రాతప్రతిమీద వనితాలోకం వ్యాసరచన పోటీకి అని స్పష్టంగారాసి ఉండాలి. రచయిత్రి పేరు, పూర్తి చిరునామా ఉండాలి.

5. కవరుమీద వనితాలోకం వ్యాసరచన పోటీ అని స్పష్టంగా రాసి ఉండాలి. పోటీవ్యాసాలని సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7 తంబుచెట్టి వీధి మద్రాసు 1 కి పంపాలిగాని వ్యక్తుల పేర పంపరాదు.

6. వ్రాతప్రతులు ఏ పరిస్థితులలోనూ తిప్పి పంపబడవు.

7. పోటీలో తుది నిర్ణయం ఆంధ్రసచిత్రవారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుప బడవు.


8. రచనలు స్వంతవయి ఉండాలి; అనుకరణలూ, అనువాదాలూ పంపరాదు.

9. ముగింపు తేది 30—1—1971.

10. వ్యాసరచన [illegible] ఫలితాలు [illegible]—3—71 తేది ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటిస్తాము.

అరణ్య రోదనం

మధురాంతకం రాజారాం



పట్టణంలో మాకు చాలామంది బంధువులున్నారు. పెళ్లిళ్లలో ఎప్పుడైనా ముఖాలు ముఖాలు చూచుకోడమే గానీ వెలిగట్టుకుని ఒకరింటి కొకరు వెళ్లడమనేది వుండదు. ఈమధ్య ఒకసారి బస్స్టాండులో దిగి నాలుగుబారల దూరం వెళ్లానో లేదో, రోడ్డుపైన వెంకట్రావుగారు తారసిల్లి యింటికి రాక తప్పదని నిర్బంధం చేయడంతో వెళ్లక తప్పింది గాదు. వెంకట్రావుగారు నాకు బాబాయి వరుస. మానాన్నగారికి పిన్నమ్మకొడుకు.

వెంకట్రావుగారునది స్వంతయిల్లేనట! ఇల్లు పెద్దదే. సౌకర్యాలన్నీ వున్నాయి. ఒకటిరెండు పూటలు యిక్కడే గడపవలసివచ్చినా యిబ్బంది లేదు. కానీ ఆ కుటుంబంలోని వ్యక్తులు వాలకమే నాకు కాస్త విడ్డూరంగా తోచింది. వాళ్లొకరితో ఒకరు మాట్లాడుకోడమే తక్కువ. ఆ మాటల్లోగూడా ఏమంత ఆప్యాయతలు వుట్టిపడటంలేదు. ఇల్లు శుభ్రంగావుంది. ఎక్కడుండవలసిన వస్తువులు అక్కడున్నాయి. మనుషులు

నిశ్శబ్దంగా నీడల్లా మసలుకుంటున్నారు. ఎవరిగదిలోకి వారు వెళ్ళడం, ఎవరిపని వారు చేసుకోవడం, మరీ అంతగా పని కదపాలనిపిస్తే సినిమాపాట ఏదైనా కూనిరాగంగా పాడుకోవడం—యిదీ వరస! పల్లెటూరివాళ్ళ గలగల ఆ పట్నవాసపు కుటుంబంలోకి సహజంగా యిముడలేక పోయారేమో! పెట్టుపోతలకు కొంత ఖర్చయ్యేమాట నిజమే. కాని నాకేం భాగ్యం! వాటికేం విలువ వుంటుందని తెలిస్తే, యిక్కడికి వచ్చేవాణ్ణిగాను. వెంకట్రావు బాబాయి నన్ను మొగమాటపెట్టి పిలవడంలో ఒకింత బంధుప్రేమ దాగివుండకపోదనే నేను భావించాను. స్వాభిమానం నన్ను వెక్కిరించడానికెంతోసేపు పట్టలేదు. వెంకట్రావుగారు యిరవయ్యేళ్ళ క్రితం పల్లెలోవున్న ఆస్తిని అమ్ముకుని జీవితాన్ని ఒక వూపు వూపడం కోసం పట్నానికి తరలి వచ్చినవాడు. ఆ ప్రయత్నంలో తాను సాధించిన విజయాలను పదిమందికీ చూపెట్టుకోవాలని ఆయన ఆశించడం సహజమే! ఇందుకోసమే నేనిక్కడికి రప్పించబడివుంటాను. పరవాలేదు. ఆసన సౌకర్యాలు, వడ్డన సదుపాయాలు, రుచికరమైన భోజనాలు, మొదలైన వాటిదృష్ట్యా ఈయిల్లు ఒక హైక్లాసు హోటల్ని తలపిస్తున్న మాటను నేను కాదనలేను. మువ్వాకందుకు పోస్తే, నేనాకందుకు తాగుతున్నానన్న సామెత బహుశా యిలాంటి సందర్భంలో మంచే పుట్టివుంటుంది.

కానీ వెంకట్రావుగారి విరామ కేంద్రంలో హాయిగా విశ్రాంతి తీసుకోడానికి ప్రతిబంధకంగా టౌన్‌లో నాకు కాస్త పనివుండిపోయింది. ఆపని చూచుకుని చక్కా అక్కడికే తిరిగొస్తానని హామీ యిచ్చినమీదట వెంకట్రావుగారు నన్ను బయటికి వదలడానికి సమ్మతించాడు. 'ఒరే బబ్బాయ్! రాకరాక వచ్చావు. నువ్వు రెండుపూటలుండే వెళ్ళాలి. మధ్యాహ్నం నేనింట్లో వుండనేమో! మీపిన్ని వుంటుంది. భోజనంచేసి పడుక్కో! సాయంకాలానికల్లా నేనొచ్చేస్తాను' అన్నాడు.

అంతా బాగానే వుందిగానీ యింటావిడను 'పిన్ని' అనుకోడమొక్కటే నాకు యిబ్బందిగా వుంది. ఆమెను అక్కగా భావించవచ్చు. లేదా చెల్లెలనైనా లెక్కగట్టవచ్చు. వయస్సునుబట్టి చూస్తే ఆమెను పిన్నిగా తలపోయడం ఎంతగా ప్రయత్నించినా సాధ్యం కావడంలేదు. కారణం లేకపోలేదు. సన్నగా, పొట్టిగా పాలరాతితో తయారుచేసి ప్రాణం పోసినట్లుగా, వాలుజడ విన్యాసాలకు అనుగుణ్యంగా నాట్యం చేస్తున్నట్లున్న నడకతో యిల్లంతా కలయ తిరిగేస్తున్న మీనాక్షి నామక స్త్రీ స్వరూపం వెంకట్రావుగారి రెండోభార్య. పెళ్ళాం చనిపోతే మళ్ళీ పెళ్ళిచేసుకోడం తప్పని నేను చెప్పను. కాని ఆకారాన్నిబట్టి చూస్తే మీనాక్షికంటే పెద్దదిగా కనిపించే మొదటి భార్య కూతుర్నిగురించి వెంకట్రావుగారు ఆలోచించకపోవడమే విచారకరం! రాజేశ్వరి వయసుకు మించి పెరిగిందేమో నాకు తెలియదు. ఆ పెరుగుదల యిప్పటివరకూ అందంగానే వుంది. ఆ యింట్లో నాకు 'రాజేశ్వరీ! రాజేశ్వరీ!' అన్న పిలుపైతే చాలాసార్లు వినిపించింది. ఆమె కనిపించింది మాత్రం ఒకటి రెండు సార్లే! ఏదో వస్తువును ధారపోసుకుని, దానికోసం దీక్షగా వెదుకుతున్నట్టుగా ఆమె నావైపు చూచేసరికి నేను వులికిపడ్డాను. బిగ్గరగా గొంతెత్తి 'నేనుకాదు, నేనుకాదు' అని చెప్పుకోవాలనిపించింది. అలాంటి అసభ్యపు పని చేయనందుకు నన్ను నేనే అభినందించుకున్నాను. పాపం, ఆమె చూపుల స్వభావం అంతేనేమో!

వెంకట్రావుగారికి ఓ కొడుకున్నట్టు జ్ఞాపకం. ఏడెనిమిదేళ్ళప్పుడు ఒక పెళ్ళిలో చూచాను. సన్నగా, పొడుగ్గా చురకత్తిలా వుండేవాడు కుర్రవాడు. జ్ఞప్తికి వచ్చింది. వాడిపేరు గోపీ. ఇప్పుడింట్లో వాడి పొలకువైతే కానరావడం లేదుగానీ, గోడలపైన వ్రేలాడుతున్న ఛాయా చిత్రాలద్వారా వాడి ప్రస్తుత స్వరూపాన్ని గురించి తెలుసుకోడానికి వీలవుతోంది. కుర్రవాడు దుస్తులపైన, తలవెంట్రుకలపైన, వచ్చీరాని మీసాలపైన రకరకాల ప్రయోగాలు చేస్తున్నట్టున్నాడు. 'బాబాయిగారూ! గోపి ఎక్కడండీ, కనిపించడం లేదు' అంటూ నేనే వాకబు చేశాను. 'ఆ మాట ఎందుకులేరా అబ్బాయ్! మీనాక్షికి వాడొక్కడే కొడుకా, పోషించినంత గారాబం వాడిపైన ఒలకబోసింది. రైసు మిల్లు గొడవలతోనే నాకు సరిపోతుందా, వాడాడింది ఆట. పాడింది పాట. ఇప్పటి కిప్పుడు నాలుగు రోజులైంది. వాడింట్లో కనిపించి! 'చంటిపాపేమీ కాదుగా! నాలుగూళ్ళు తిరుగుతాడేమో, తిరిగొస్తాడేమో! మీ కెందుకండీ బెంగ?' అంటుంది మీనాక్షి. తీరా చూస్తే వాడి కింకా పజ్జెనిమిదో యేడు నిండలేదు...'

నగరంలో నాలుగు మూలలకు వెడదిరిగి బాగా ఆకలవుతున్నా దారిలో ఎదురైన హోటళ్ళనన్నీ తప్పించుకుని వెంకట్రావుగారిల్లు చేరుకునే సరికి గంట రెండు కావచ్చింది.

'కాళ్ళు కడుక్కోండి. భోజనం వడ్డించేశాను' అంది యింటావిడ.

'అప్పుడే వడ్డించేశారా! ఒకవేళ నేను రాకపోతే?' ఆశ్చర్యం ప్రకటించాను.

బదులు మాట లేదు. ఆ మౌనంకన్నా తేరగా తిండి దొరికితే మళ్ళా రాక ఎక్కడికి పోతావులేవోయ్ అని వున్నా బాగుండేది.

కాళ్ళు కడుక్కున్నాను. భోజనాగారంలో ప్రవేశించాను. డైనింగు టేబిలుపైన విస్తరి వేయబడివుంది. శాకపాకాల్నీ వడ్డింపబడి వున్నాయి. ఇతరంగా ఏది కావాలన్నా అడగనక్కరలేకుండా మంచినీళ్ళతో సహా అన్నీ సిద్ధంగా వున్నాయి.

కిక్కురుమనకుండా భోజనకార్యం నిర్వర్తించాను.

భోజనానంతరం కొంతసేపు భుక్తాయాసం తీర్చుకోడం నా అలవాటు. అందుకోసం ప్రత్యేకించి గోపీ గదిని ఎన్నుకోడంలో నాకు దురాలోచన ఏదీ లేదు. కానీ దురాలోచన అనేది ఎక్కడ ఎప్పుడు, ఏ విధంగా కలుగుతుందో ఎలా చెప్పగలం! చేతికి దొరికిన పుస్తకాన్ని తిరగవేస్తుండగా అందులో ఒక ఉత్తరం కనిపించింది. పొందికగా వ్రాయబడివున్న చిరునామా కేసి చూచేసరికి, అది ఆడపిల్ల దస్తూరీ అయివుండవచ్చు ననిపించింది. ఇన్‌లాండ కవరుగనుక చూస్తుండగానే విడిపోయింది 'డియర్ గోపీ!' అంటూ ప్రారంభమైంది ఉత్తరం. ఆ తరువాత గూడా అందులో వ్రాయగూడని విషయాలేవీ లేవు. 'ఏమిటో నీకు రాయాలనిపించింది. కలం చేతికి తీసుకున్నానుగాని ఏం రాయాలో తోచడంలేదు. గంట పదయింది. ఇంట్లో అందరూ నిద్రపోయారు. బయట వెన్నెల కాస్తోంది. ఆ నాడు, మాయింట్లో అందరూ సినిమాకు వెళ్ళినప్పుడు,


అరణ్యరోదనం

మళ్ళా నేను ఎదురెదురుగా డాబాపైన కూర్చున్నప్పుడు గూడా యిలాగే వెన్నెల వచ్చింది. నీకు జ్ఞాపకముందా గోపీ! ఆ వెన్నెల్లో నీ కంటిపాపలో ప్రతిబింబం చూచుకోవాలని నేనెంతగానో ప్రయత్నించాను. నువ్వెక్కడ బాబూ! నింపాదిగా వుండవు. ఉండనియ్యవు. గోపీ! పేరుకు తగ్గట్టు నువ్వు చిలిపివాడివి. మనిషి కింత చిలిపిదనం తగదు. నిన్నగాక మొన్న ఒక నవలలో 'తీయటి బాధ' అంటూ ఒక పదం కనిపించింది. నిన్ను తలచుకుంటే నా కలాగే వుంటుంది మరి! ప్రతి ఉత్తరంలోనూ వస్తానని రాస్తావే గానీ రావు. నాకే రెక్కలుంటేనా, ఎగిరి వచ్చి వచ్చేసేదాన్ని...'

మరైతే బాల్య క్రీడల వయసు దాటి గోపీ ప్రణయగాథలో కథా నాయకుడుగా వెలుగొందు తున్నాడన్న మాట! మంచిదే. వెంకటావుకి రికున్న స్తోమతకు గోపీ ఈ పాటికి బాగా చదువుకుంటూ ఏ డాక్టరో ఇంజనీరో అయివుండడానికి ప్రయత్నించి వుండొచ్చు. చదువబ్బక పోయినంత మాత్రాన ప్రణయం జోలికి వెళ్ళగూడదన్న నిర్బంధమేమీ లేదు. ఎటొచ్చీ ఆ మాత్రంపనికి వయోనియమం కూడా అక్కరలేదని గోపీ ఉదాహరణవల్ల తెలిపోతోంది. ప్రేమలేఖను పఠించిన తీరుతోనుంచీ చూస్తే ఆ అమ్మాయిఎవరో గంధర్వకాంతలాగా లేనని స్ఫురిస్తుంది.

నూటికి తొంభైపాళ్ళు ఆమె గోపీకన్నా వయోధికురాలై వుండాలి. ప్రణయ జీవులది వేరేప్రపంచం. లౌకికమైన అవరోధాలను వాళ్ళు ఖాతరు చెయ్యరు. వేచి చూచుకోడాలు, వెన్నెలనుచూచి పులకించడాలు, ఎదురెదురుగా కూచోడాలు, కంటిపాపలో ప్రతిబింబాలు వెదుక్కోడాలు, 'తీయటి బాధ'కు లోనుగావడాలు యివన్నీ వాళ్ల పవిత్రప్రేమలో అంతర్భాగాలు! ఆదికాలంనుంచీ ప్రణయజీవుల ఆటలు నిరాటంకంగా సాగడానికి వీల్లేకుండా అడ్డు తగులుతున్న క్రూరకర్కోటక లోకం ఒకటుంది గదా, అందులో వేరొక్కణ్ణి! నాకు ప్రణయమంటే అట్టే పెద్ద సదభిప్రాయంలేదు. అది కేవలం శరీరవాంఛకు మారువేషమేనని నా అనుమానం. అలాగని శరీర వాంఛ స్వతహాగా చెడ్డదని నేననుకోను. అది ప్రాణులసహజ ధర్మమనిగూడా ఒప్పుకుంటాను. కానీ ఈశారీరక సంబంధాల విషయంలో జంతువులకన్నా మనిషి కాస్త మెరుగ్గా వుండాలని ఆశిస్తాను. అందుకోసం ఏర్పాటైన వివాహ వ్యవస్థపట్ల నాకెంతో గౌరవంవుంది. ప్రేమించి పెళ్ళిచేసుకున్నా నాకిష్టమే! పెళ్ళిచేసుకుని ప్రేమించుకున్నా సమ్మతమే! అప్పుడిక ప్రేమ అనేది వచ్చి శారీరకవాంఛ అయినప్పటికీ లోకానికి హాని జరగదని సంతోషిస్తాను.

ఆలోచనలో వుండగానే కునుకుపట్టింది. కాళ్ళు నొప్పెట్టేట్టుగా తిరిగి కడుపు నిండేటట్టుగా తిన్నతరువాత కంటి నిండుకూ నిద్ర రానడంలో ఆశ్చర్యం లేదు. మేలుకునేసరికి యిల్లు ఏకాంత ద్వీపంలా వుంది. మంచినీళ్ళు కావలసివచ్చి హాల్లోకి వచ్చాను 'పిన్నిగారూ!' అంటూ పిలిచి చూచాను. అలికిడి లేదు. తలుపు తెరచుకుని వంటగదిలోకి వెళ్ళాను. గ్లాసుతో నీళ్ళు ముంచుకుంటూ [illegible] తలుపువెనక మిగలమంటూ ఏదో వస్తువు కనిపించింది. తీసి చూద్దునుగదా [illegible] పత్రిక [illegible] కనిపించింది [illegible] మాట! [illegible] సుందరంగా వుంది, [illegible] మినహాగా [illegible] ఆనందంగా [illegible]! [illegible] చూచాను. [illegible] యింకా మంచి మంచి [illegible] వున్నట్టున్నాయి. [illegible] మగబొమ్మలు, [illegible] గాఢ పరిష్వంగాలు, చాలా [illegible] వున్నాయి చిత్రాలు! బొమ్మలింతగాతే యిలావుంటే యిక కథలెంత [illegible] వున్నాయో హహా [illegible] నింపాదిగా [illegible] ఆది [illegible] రూము గాకపోవడమే యిబ్బందు! అంతే బంధువులంట్లు [illegible] ఎవ్వరూ లేనప్పుడు యిక్కడికి రానే కూడదు. వచ్చినతరువాత వచ్చినపని చూచుకుని వెళ్ళిపోకుండా వంటగదిలో నిషిద్ధమైవున్న శృంగార సాహిత్యాన్ని దోసిళ్ళనిండుగా జుర్రుకోవచ్చునా [illegible]! ఆపుకున్నీ తలగాలున యిప్పటికైనా [illegible] చేస్తాను. చన్నీరు త్రాగినప్పటికీ [illegible] కడుపులో అగ్గి [illegible]. [illegible] నిద్రపోయి లేచినప్పటికీ బుర్రలో [illegible] ప్రారంభమైంది. [illegible] [illegible] వచ్చేవాను [illegible] [illegible] చించి. [illegible] ప్రకృతి [illegible] కూచోడం! [illegible] నాను. నేనాపాటికి [illegible] ఆ ఇంటి



వెనకవైపునవున్న పూలతోటలోకి వెళ్ళడం నిజంగా నల్లటి నాలికేనే! అయ్యలారా! నా వృత్తి రహస్య పరిశోధన గాదు అది సాహసం కూడా గాదు. వరండా పొడుగునా నడిచి మలుపుతిరిగి ప్రహరీ గోడ వెంబడి కట్టడం చివరిదాకా నడిచి అక్కడ తోటలో ప్రవేశించడం కోసం మెట్లు దిగబోతున్నాను. పూలమొక్కల పదును ఏదో కదిలినట్టు తోచింది. అడుగు వెనక్కువేసి అలాగే నిలబడిపోయాను. కదిలింది పూలమొక్కదు పుష్పబోణి. ఆవిడ నేలపైన ఏం జరుగుతున్నదీ గమనించే స్థితిలోలేదు. అల్లంత దూరంలో వున్న మేడవైపు దీక్షగా చూస్తోంది. ఆమేడ తాలూకు రెండో అంతస్తు కిటికీ దగ్గర నిల్చుని చేతివ్రేళ్ళను సాచి వంచి వివిధ పద్ధతుల్లో అభినయ ముద్రలు ప్రదర్శిస్తున్న పురుష పుంగవుడు నన్ను చూడగానే తెరమరుగుకు జారుకున్నాడు. ఈ అవాంతరానికి కారణమేమిటో తెలియక, కలవరపాటుతో ఆమెకళ్ళు క్రిందికి దించి భూతలంవైపు చూసేసరికి హతవిధీ! నేను ప్రత్యక్షమయ్యాను 'నువ్వటమ్మా! నేనింకా...' అంటూ ఏదో మాట్లాడ్డానికి ప్రయత్నించాను. ఆవిడ అడ్డుతగిలింది. 'మీరు నిద్ర లేచేశారా! పిన్ని మ్యాట్నీకి వెళ్ళింది. ఇంట్లో ఏం తోచక యిలా వచ్చాను. ఉండండి కాఫీ చేస్తాను...' అంటూ తురంగంలా యింటివైపు వెళ్ళిపోయింది.

తోటలో ఒక బెంచీ చూచి, దానిపైన కూలబడ్డాను.

నేను వెంకట్రావుగారింటికి వచ్చింది అవినీతిపైన రీసెర్చిచేసి పరిశోధనా వ్యాసం సమర్పించడానికి కాదు. కానీ అందుకు కావలసిన మెటీరియల్ మాత్రం యిక్కడ పుష్కలంగానే లభించేటట్టుంది. కాని అంతపని చేయాలనుకున్నట్టయితే మొదట 'అవినీతి' అంటే ఏమిటో నిర్వచించాలి. 'నీతి' కి 'అవినీతి'కి మధ్య స్పష్టంగా సరిహద్దు గీత గియ్యాలి. అలాంటి గొప్పపని నాలాంటి అల్పజ్ఞుడి వల్ల సాధ్యమౌతుందని నేననుకోను. ఎందుకంటారా? సత్యాన్ని ఏడు నిలువుల లోతున పాతిపెట్టి ఆ సమాధిపైన అసత్యం ఏడంతస్తుల కట్టడం కట్టుకుని అందులో కులకడం, న్యాయాన్ని అడవులపాలుచేసి అన్యాయం పూళ్ళా-

అరణ్యరోదనం

వాళ్ళా విలుకోడం, నీతి అపహాస్యానికి లోనైపోతుండగా అవినీతి భుజకీర్తులతో తరాబరులతో అట్టహాసంగా ఊరేగింపు రావడం, యిలాంటి దారుణాలను నా కళ్ళతో నేను ప్రత్యక్షంగా చూచాను. కానీ అందుకు నేను చింతించలేదు. ఈ విలువల తారుమారు సాహిత్య ప్రపంచంలోకి గూడా చొరబడి కథల్లోనూ, నవలల్లోనూ అటద్దాల కోరులు, అన్యాయ వర్తనులు, అవినీతిపరులే హీరోలుగా చలామణీ అయ్యే పరిణామం వచ్చేస్తుందని కొందరు, అప్పుడే వచ్చేసిందని కొందరు చెబుతుంటే విని నాగుండె లవిసిపోయాయి. ఏదిఏమైనప్పటికీ నైతిక విలువలు తల్లక్రిందులైపోతున్న ఈ సంధియుగంలో తొందరపడి స్టేట్‌మెంట్లు యివ్వకుండా ఎవరిజాగ్రత్తతో వాళ్ళుండడం మంచిది. అందువల్ల పెండ్లికాని నిండుజవ్వని పొరుగింటి మగవాడివైపు చూడడం సహజమే ననుకుందాం! కూతురికి సకాలంలో పెళ్ళి చేయకపోవడం వెంకట్రావుగారి తప్పు. 'బెటర్ లేట్ దేన్ నెవర్' అన్నాడుగదా! ఇప్పటికైనా కళ్ళుతెరిచి ఆమెకు పెళ్ళి చేసెయ్యడం ఈ సమస్యకు పరిష్కారం. వెంకట్రావుగారి రెండోభార్య సెక్స్ పత్రికలు చదవడం మానెయ్యాలని మనం చెప్పనేవద్దు. ఎటొచ్చీ ఆ పనికి వంటగదిని వినియోగించుకోకుండా, భర్తతోబాటు శయనాగారంలో వున్నప్పుడే అందుకుపక్రమించడం మెప్పు! ఇక పోతే ప్రేమలేఖలు వ్రాయొద్దనీ, ఒంటరిగా దొరికిందిగదా అని వెన్నెల్లో వయసొచ్చిన అమ్మాయిఎదుట కూచోవద్దనీ, యిలా వెంకట్రావుగారబ్బాయి దగ్గర ధర్మపన్నాలు వల్లించడం మన అవివేకాన్ని మనం బయట పెట్టుకోడమే! వాడిదసలే ఉడుకురక్తం. వినిపించుకుంటాడన్న నమ్మకం ఏ కోశానాలేదు ఆ అమ్మాయిని కాస్తా పట్టితెచ్చి వాడికి కట్టబెట్టడమొక్కటే మనకు తోచే ఉపాయం! అందువల్ల వాళ్ళొకరికొకరు ప్రేమలేఖలు వ్రాసుకునే తతంగమైనా కట్టుబడిపోతుంది. అవినీతి ఎంతతగ్గినా మంచిదే!

నా జిజ్ఞాసలో నేనున్నాను అవతల చీకటి సాంబ్రాణిపొగలా పారాడసాగింది,

లేచి యింటి ముంగిటికి వచ్చేశాను. ద్వారందగ్గర వెంకట్రావుగారి చెప్పులు కనిపించాయి. ఇంట్లోవుండే ఆయననోరు ఒక క్షణమైనా మాట్లాడకుండా ఊరుకోదే! ఆయనకోసం గదుల్లోకి తొంగి చూస్తుండగా మీనాక్షమ్మ కనిపించింది. 'ఆయన డాబాపైకి వెళ్ళినట్టున్నారు' అంటూ ముక్తసరిగా ఆ చూకీ తెలియజేసింది.

వెళ్ళడానికైతే నేనూ డాబా పైకి వెళ్ళాను. కానీ ఎంతోసేపు అక్కడుండలేక పోయాను. కారణ మేమిటంటే — నూరుగజాలదూరంలో అందమైన భవనం ఒకటుంది. అదేదో లాడ్జింగుహౌసు అయి వుంటుంది. నేమ్ బోర్డు ముందువైపున వేలాడుతూ వుంటుంది గనుక యిక్కడికి కనిపించడంలేదు. వెంకట్రావుగారి డాబా పైన్నుంచీ చూస్తే కనిపించేవి లాడ్జితాలూకు వెనుకభాగమే! ఆ వెనుకభాగంలోగూడా మరీ వెనుకగా కనిపించేవి స్నానాలగదులు. వరుసగావున్న ఆ స్నానాలగదులకు పిట్టగోడకుమధ్య సన్నటి దారి. విద్యుద్దీపాల కాంతి శరీర లావణ్యానికి మెరుగులు దిద్దుతుండగా స్నానానికి సిద్ధమైవచ్చిన మగువలు, స్నానం చేసి ఈవలికి వచ్చిన సుందరీమణులు అక్కడ యదేచ్ఛగా మసలుతున్న దృశ్యం యిక్కడికి స్పష్టంగా కన్పట్టుతోంది.

వెంకట్రావుగారిని నేను పలకరించలేదు నా అడుగుల చప్పుడైనా ఆయనకు వినిపించి వుండవలసింది. వినిపించకపోవడమే మంచిదయింది. ధ్యానం, కర్మ, భక్తిలాంటివి యోగాలైతే, సౌందర్య దిదృక్షాపేక్ష మాత్రం యోగం గాకపోతుందా? యోగభంగం గావించి పాపం మూటగట్టుకోడానికి మనసొప్పక గుట్టుచప్పుడుగా క్రిందికి దిగి వచ్చేశాను.

ఎవడికి తగిన బలహీనతలు వాడికుంటాయి. నా బలహీనతేమిటో యిక్కడ బయటబడి చెప్పుకుంటున్నాను మనసుకు సరిపడని విషయం ఎక్కడైనా జరిగితే నా కక్కడినుంచి దూరంగా వెళ్ళిపోవాలనిపిస్తుంది. డాబాపైన్నుంచీ క్రిందకిదిగి, నేను చక్కా వీధిలోకే వచ్చేశాను, చెప్పకుండా వెళ్ళిపోతున్నందుకు వెంకట్రావుగారింట్లో చింతించే వాళ్ళెవరూ ఉండరు. వెళ్ళిపోయినట్టు తెలిసిన తరువాత ఇంట్లో అన్నివస్తువులు పదిలంగా వున్నదీ లేనిదీ చూచుకుని వాళ్ళు సంతృప్తి పడగలరు.

హైరోడ్డుపైకి వచ్చిన తరువాతగానీ నాకు గమ్యస్థానాన్ని గురించి ఆలోచించాలన్న బుద్ధి పుట్టలేదు సినిమాప్రోగ్రాం ఒకటే బాకీ వుండిపోయింది పట్టణానికి వచ్చి సినిమా చూడకుండా వెళ్ళడమంత నామోషీపని మరొకటుండదు. 'హవ్వ. యిదేం మనిషమ్మ! టౌనుకువెళ్ళి సినిమా చూడకుండా వచ్చేసారా ఎవరైనా' అంటూ ఆడవాళ్ళు ఈసడించి పారేయకుండా వుండడం కోసమైనా సినిమాకు వెళ్ళాలి.

లేదంటే మ్యాట్నీలు పూర్తయివుంటుందేమో! పరవాలేదు. ఎంత ఆలస్యంగా వెళ్ళామన్నది లెక్కకు రాదు సినిమాహాల్లో అడుగుపెట్టి రావడమే గొప్ప.

వెళ్ళాను టికెట్టు కొన్నాను. హాల్లో ప్రవేశించాను బ్రహ్మ ప్రయత్నంమీద ఖాళీకుర్చీ కనిపెట్టాను. దగ్గరలోవున్న ధియేటరు నైతే ఎన్నుకున్నాను గానీ, అందులో జరుగుతున్న సినిమా ఏమిటో తెలుసుకోలేదు. నిర్మాత ప్రవరోగాని మహానుభావుడు కథపేరుచెప్పి పిచ్చి పిచ్చి వేషాలు వెయ్యకుండా సూటిగా ప్రేక్షకులకు కావలిసింది ఏమిటో తెలుసుకుని దాని చిత్రమంతటా గుప్పించడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నించాడు జలక్రీడలా, ఉద్యానవన విహారాలా, బీచిహౌస్ల గెంతడాలా, క్లబ్బులో డ్యాన్సులా, నోహో. అంతా, భలే గమ్మత్తుగా వుంది. ఈలలతో, చప్పట్లతో, ప్రక్క సీటువాడి వీపును బాదడంతో ప్రేక్షకులుగూడా తమ రసజ్ఞతను వీలయినంత బాహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. కొంపదీసి నేనేదైనా నైట్‌క్లబ్బులోకి వచ్చేసి వుంటానేమో నన్న అనుమానం నాకు కలగకపోలేదు. ప్రతిశాస్త్రంలోనూ తియరీ, ప్రాక్టికల్ విభాగాలుంటాయి గదా! డిటెక్టివ్, సెక్సు సాహిత్య సముదాయమంతా తియరీ అయితే, అందుకు ప్రాక్టికల్ విభాగంలా ఆ చిత్రరాజం పరుగిడుతోంది.

ఇంటర్వెల్లో దీపాలు వెలిగాయి.

బయటి ప్రపంచం యింకా విశ్రాంతం వదిలించుకోలేదో తెలుసుకోవాలని ఈవలికి వచ్చాను.

మెట్లు దిగుతుండగా వేరొక వైపు నుంచీ రెడ్డి, నాయుడు నా భుజాలపైన చేయి వేశారు.

రెడ్డి అంటే సుధాకరరెడ్డి, నాయుడు పూర్తిపేరు రాఘవులునాయుడు.

'అమ్మ దొంగా! ఎంతకాలానికి దొరికావురా నాన్నా!' అన్నాడు రెడ్డి.

'చిట్టిబాబుసిరోజా వదిలిపెట్టగూడదు' అన్నాడు నాయుడు.

ఇదేమిటో విడ్డూరంగానే వుంది. ఆ రెడ్డీ, ఈ నాయుడూగూడా 'మా వూరు గూళ్ల వాళ్లే! మరీ యింత ముష్కరంగా వూరికొక బడిలేని కాలంలో మేము ముగ్గురమూ ఒక బడిలోనే చదువుకున్నాము. రెడ్డిది రామానుకుంట. (అది వూరిపేరు) ఎక్కడికివెళ్లాలన్నా అతడు డొంకదారిగుండా మైలుదూరం వచ్చి మా వూరి దగ్గర బస్సెక్కవలసిందే! నాయుడిది మేకలపాలెం. మావూరి నెరువ్రకింద వాళ్ల పొలాలుండడంవల్ల వాడుగూడా తరచుగా కనిపించేవాడే! మరైతే అప్పటికి నేనెలా వీళ్లను తప్పించుకుని తిరుగుతున్నవాడనైనట్లు ఈ పలకరింపేమిటి. దొంగను గనుక వదిలిపెట్టరాదని ఎంత పొడమేమిటి? నా బుర్రకంతా అయోమయమే విదురైంది.

'ఏమిట్రా బాబూ! వదిలిపెట్టరా నన్ను! ఏంచేసానో చెప్పండి' అన్నాను.

'ఉండండు. ఇప్పుడు కాదు నీ పని' అన్నాడు రెడ్డి.

'సినిమా వదిలిపెట్టాలి. నీ భరతం పట్టాలి' అన్నాడు నావైపు కొర కొర చూస్తూ నాయుడు.

'నాకు లీలగా ఏదో అర్థమైంది.

'ఒరే బాబూ! ఒకమాట చెప్పండి నాకు. మీరు పనిచేసిందెక్కడ?' దిగులు దిగులుగా ప్రశ్నించాను.

దగ్గరగా వంగి రెడ్డి నా చెవిలో ఒక లాడ్జిపేరు చెప్పాడు. అంతలో నాయుడు జోక్యంచేసుకుని రెడ్డిని రెక్కపట్టుకుని వెనక్కు లాగేశాడు—


'వద్దు రెడ్డీ! ఒక్కసారిగా వాణ్ణి హడల గొట్టేయకు ... వివరాలు వాణ్ణి తెలుసుకుందువుగాని; మళ్ళీప్పుడు నింపాదిగా సినిమాచూడరా బ్రదర్! కనిపించకుండా వెళ్ళిపోవాలని దొంగవేషాలు వేసేవు, జాగ్రత్త! గేటుదగ్గర కాపలా వుంటాను తెలుసా?'

కిక్కురుమనకుండా నోరు మూసుకుని జనుగుపిల్లిలా నా సీట్లోకి నేను పారిపోయాను. ఎక్కడికివెళ్ళినా నరే నిన్ను వదిలిపెట్టేది లేదని ఒక పెనుభూతం నావెంట తగులుకున్నట్టుగా నేను భయపడిపోయాను. వెంకట్రావుగారింటికి వెళ్లలేను. సినిమాహాల్లో వుండలేను. ఇంటర్వెల్లో నా ప్రియమిత్రులు కనిపించిన తర్వాత ఈసారి సజావుగా ఇల్లు చేరుకోగలగడంగూడా సందేహాస్పదమైపోయింది. గాలిలో ప్రాణవాయువు, నత్రజనిలాంటి వాయువులు కలిసివున్నట్టు విన్నాను. బాబూ! అందులో అవినీతి ఎన్నో శాతం అని గొంతెత్తి తెలిసినవాళ్లనెవరినైనా అడగాలనిపిస్తోంది.

రెడ్డి కింటిదగ్గర రంభలాంటి పెళ్ళాం వుంది. నాయుడు ఏరికోరి ప్రేమవివాహమే చేసుకున్నాడు. దాంపత్య సౌఖ్యంలో లోటొకటి మరొకటని చెప్పడానికి కారణాలు అన్వేషించడం వృధాప్రయాస. సాయంకాలపు వేళల్లో ఇద్దరూ కలిసి బస్సెక్కుతుండగా చాలసార్లు చూచాను. ఏదో పని వుండకపోదా అనుకున్నాను. పసిగట్టిన వాళ్లు అనుమానం ప్రకటిస్తే చెవిలో వేసుకోడానికి మనస్కరించలేదు. మంచిది. ఇదొక యుగధర్మంగా భావించి వీళ్ళు గడ్డిని విందు భోజనంగా మెసవదలిస్తే నేనభ్యంతరపెట్టను. కాని ఈ చావకూడు రుచి చూచే సౌఖ్యంనుంచి ఏ ఒక్క నరమానవుడూ వంచితుడు కాగూడదని ప్రతిజ్ఞ పట్టినట్టుగా వీళ్ళు నాలాటి చాదస్తపు ముండాకొడుకుని యిరుకున పెట్టడంలో అర్థంలేదు.

గడియారం చూచుకున్నాను. ఇంకొక అరగంటలో సినిమా ఆఖరైపోవచ్చు.

చివాలున లేచి నిల్చున్నాను. అదృష్టవశాత్తు నా సీటు ద్వారానికి దగ్గరగా వుండిపోయింది. కొద్దిక్షణాల వ్యవధిలో హాల్లోనుంచి ఈవలికి వచ్చాను. గేటు కీపరును బతిమాలుకుని రోడ్డుపైన పడ్డాను. సందుల్లో గొందుల్లో దూరి



కూరలూ గుణాలూ :

వెల్లుల్లి

వెల్లుల్లి మిక్కిలి వేడి చేస్తుంది. కఫం, శ్లేష్మం, వాతం, సూతికారోగం, సన్నిపాతం, దేహమంతా చల్లబడే మహావాతం, పురాణ జ్వరం, వాతనొప్పులు, కీళ్ళనొప్పులు, పక్షవాతం, శూల, ఊపిరిగొట్టు నొప్పి, అగ్ని మాంద్యం, అజీర్ణం, కడుపుబ్బు, బల్ల, గుల్మం, మూల వ్యాధి, క్రిమి, కుష్ఠు, క్షయ, అరుచి, హృద్రోగం, ఉబ్బస, సర్వాంగవాతం, ఆమవాతం, తలనరముల రోగం, నడుము మొదలు కాళ్ళ వరకు వుండు నొప్పులు ఈ రోగములు కలవారికి యిది మేలు చేస్తుంది. ఎముకలు విరిగిన వారికిది పథ్యమయినది. విరిగిన ఎముకలు శీఘ్రంగా అతుకుకొనడానికి తోడ్పడుతుంది.

వీర్యవృద్ధిని, ఆయుర్వృద్ధిని చేకూరుస్తుంది. ఇది మంచి దీపనకారి. (Stimulant) శరీరంలో గల దుష్టరక్తాన్ని, దుష్ట ద్రవ కూటములను కరగించి విడగొడుతుంది. పొట్టకు బలాన్ని యిస్తుంది. కడుపులోని వాతాన్ని వెడలించి, మూత్రం, ఋతురక్తం, చెమట వీనిలోని దోషాలను తొలగిస్తుంది.

నరముల రోగాలను నివారిస్తుంది. చెడుగాలి, చెడు నీరు వీని దుర్గుణాలను అణుస్తుంది. దీనిని సిధికాలో ఊరబెట్టి తినడం మంచిది.

చేతులు కాళ్ళు వణికెడి రోగాన్ని ఉపశమింప జేస్తుంది. మూత్రపు సంచిలో పుట్టెడు రాతిని కరిగిస్తుంది. వీటిని తగు మోతాదులో సదా తింటూ వుంటే తలవెంట్రుకలు తెల్లబడవు.

వెల్లుల్లి పాయలను మేకపాలలో ఉడికించి, నేతిలో దోరగా వేయించి, తేనెతో పుచ్చుకున్నట్లయితే మిక్కిలి ధాతుపుష్టి చేకూరుతుంది. మేహవాత నొప్పులు తగ్గుతాయి.

వెల్లుల్లి పాయల రసాన్ని కాని, వెల్లుల్లి పాయలు వేసి కాచి చల్లార్చిన మంచి నూనె కాని చెవిలో వేసిన చెవిపోటు తగ్గుతుంది.

వెల్లుల్లి పాయల ముద్దను—గోరుచుట్టు, కణుపుజేష్ట, మడమశూల, గడ్డల పైవేసి కట్టు కట్టిన అవి శీఘ్రంగా తగ్గుతాయి.

ఒంటిరేక వెల్లుల్లిపాయను రెండుముక్కలుగా కోసి—ఒక ముక్కను, విషపురుగులు కుట్టిన చోట అంటించిన విషము హరించబడుతుంది.

పచ్చివెల్లుల్లి పాయలు తినిన ఎడల మూత్రం తగ్గుతుంది. మోతాదు పూటకు 1 రేక మొదలు 8 రేకుల చొప్పున క్రమక్రమంగా వృద్ధి చేసి రెండు పూటలా పుచ్చుకోవచ్చు.

దీనిని కుమ్ములో వుడికించి తినిన మూల వ్యాధి తగ్గుతుంది.

వీని పొట్టు కాల్చిన బూడిదను ఆలివ్‌నూనెలో కలిపి తలకు నిత్యం పట్టించినట్లయిన వెంట్రుకలు విస్తారంగా పుడతాయి. వెంట్రుకలు వంకీలు తిరిగి అందంగా పుడతాయి.

చలికాలంలో వీనిని తగు మోతాదులో ప్రతి రోజూ తిన్నచో మేహవాత నొప్పులు, నరముల నొప్పులు రాకుండా నివారింపబడును.

ఆవనూనెలో వెల్లుల్లిపాయలు వేసి కాచి, ఆ నూనె గజ్జి, చిడుము మొదలగు వానిపై పూసిన అవి తగ్గును. పుళ్లలోని పురుగులు చస్తాయి.

వెల్లుల్లి పాయల్ని ఉప్పుతో నూరి కట్టిన కన్నుకు దెబ్బలు, బొప్పి, గాయములు వీని నొప్పి తగ్గుతుంది.

వెల్లుల్లిపాయల రసాన్ని వేడినీళ్ళలో వేసి త్రాగించిన ఉబ్బసదగ్గు తగ్గుతుంది.

వాతం, వాతనొప్పులు, పక్షపాతం గలవారు వెల్లుల్లిపాయల్ని ఏదో వొక విధంగా తింటూ వుంటే వారికి ఎంతో మేలు చేకూరుతుంది.

వెల్లుల్లిపాయల రసాన్ని తలకు పూసినట్లయితే పేలు చస్తాయి.

వీనిని నూరి కణతలకు పట్టు వేసినట్లయితే దారుణమైన తలనొప్పి, ఒంటి పార్శ్వ నొప్పి నయమవుతాయి.

ఒంటిరేక వెల్లుల్లిపాయ కొన్ని రకముల పాముల విషాన్ని హరించగలదు.

వెల్లుల్లి దుర్గుణాలు :— ఇది మిక్కిలి కాక చేస్తుంది. రక్తపైత్యాన్ని పుట్టిస్తుంది. పుంస్త్వమును పోగొడుతుంది. రక్తాన్ని దహించి వేస్తుంది. కళ్ళకు, స్తనకు, పేవులకు, గర్భిణి స్త్రీలయొక్క గర్భానికి హాని చేస్తుంది. మూలవ్యాధి, గ్రహణి, రక్తవిరోచనములు, రక్తవమనము, రక్తపైత్యము, రక్తకాస, పైత్యం ఈ వ్యాధులు గలవారికిది అపథ్యమయినది. రక్తప్రవాహానికి వేగాన్ని పుట్టిస్తుంది. కాకతత్త్వం గలవారి శరీరాన్ని కృశింప జేస్తుంది. దాహం పుట్టిస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. నెయ్యి 2. దానిమ్మకాయ గసము 3. పులుసు, 4. పాలు 5. బాదమునూనె 6. [illegible]తో ఉప్పువేసి వండుట.

సేకరణ ఆకుండి నారాయణ శ్రీ

అరణ్యరోదనం

తిరిగి చూడకుండా రెండుమూడు ఫర్లాంగుల దూరం నడిచాను. ఒకానొక సందు చివరికి వచ్చేసరికి మళ్ళీ నేనొక రాజవీధి పైన వున్నాను. అప్పుడు నా ఎదుట వున్నది చిదానంద జ్ఞానమందిరం. మైకులోనుంచి మాటలు వినవస్తున్నాయి. ముంగిటవేసిన పందిరిక్రింద నల్లబల్ల పైన 'ఆహ్వానము' అన్న శీర్షిక క్రింద ఒక ప్రకటనగూడా కనిపించింది 'మహాశయులారా! పదునారవయేటనే సన్యసించి, కౌపీన మాత్రధారులై హిమాలయ పర్వతములలో పాతికేళ్ళు ఘోరతప మాచరించి ధర్మప్రచారిణీ సంఘ సంస్థాపకులై ఆధ్యాత్మిక దివ్యసందేశములను దశదిశలకు వెదజల్లుతున్న శ్రీ శ్రీస్వామీ సత్యానందజీ మహరాజ్‌గారు ఈరోజు రాత్రి 9 గంటలకు 'మానవ జీవితము, బ్రహ్మచర్యము' అన్న విషయముపైన ఉపన్యసించెదరు' తప్పక విచ్చేయ ప్రార్థన.'


నా కాళ్ళకు బంధాలుపడ్డాయి. ఎన్నిడొంక తిరుగుళ్ళు తిరిగితేనేమి, ఆఖరుకు నేను రావలసినచోటికే వచ్చేశాను. ఎడారిలో ఒయాసిస్సు ఎదురైంది. అరణ్యంలో సురక్షిత ప్రదేశం కానవచ్చింది. నాలుగంగల్లో హాల్లో అడుగు పెట్టాను. పాల సముద్రపు కెరటాలు ఉవ్వెత్తుగా లేచినట్లున్న విశాలమైన గోడలు, చలువ రాళ్లు పరచినట్లున్న పాలగచ్చు. అలసిన మనసుల్ని సేదదీరుస్తూ కమ్మటి అగరవత్తుల వాసన, కాంతిని స్వచ్ఛమైన ద్రవంగామార్చి పెద్ద తటాకంగా ఏర్పాటు చేసినట్లున్న ఆవరణం. అంతంత ఆ హాల్లో అక్కడక్కడ చెల్లాచెదరుగా కూర్చున్న శ్రోతలఎదుట ఉన్నతమైన వేదిక కృష్ణాజినం పైన పద్మాసనం వేసుకుని నిటారుగా కూర్చుని స్వామీజీ అనర్గళంగా

ఉపన్యసించుక పోతున్నారు. నున్నటి తల, వెడల్పయిన ఫాలతలం. వెలుగులు చిప్పిల్లుతున్న కళ్ళు ప్రవాహాల్లా మెరసిపోతున్న పెదవులు, ఖంగున ఖంగున మ్రోగుతున్న గొంతు. అప్పటమైన బంగారాన్ని తెచ్చి పోతబోసినట్టున్న విగ్రహం. సినిమా ప్రొజెక్టరులో బొమ్మవెనుక బొమ్మలా వచ్చి దూకుతున్న భావాలు. నేను నేనని వంతులు వేసుకున్నట్టుగా స్ఫురించే పదాలు. అప్రయత్నంగా నేనా హాల్లో కూర్చుండి పోయాను. కానీ. వాక్యాలను చెవి ఒగ్గవిని, భావాలను బుద్ధికి తెచ్చుకుని, విషయంలో తన్మయత్వాన్ని సాధించే లోగా ఒక ఆవాంతం జరిగింది. జీవిత వ్యాసంగాలన్నీ ముగిసినతర్వాత చిట్టచివరి విరామకాలంలో కొన్ని మంచి మాటలు చెవిని వేసుకోడానికి వీలు కల్పించుకున్నట్టుగా అక్కడికి వచ్చివున్న శ్రోతలు ఉన్నట్టుండి స్వామీజీవైపు చూడడం కట్టిపెట్టి వెనుదిరిగి మాటిమాటికీ నావైపు చూడసాగారు. నాకూ రెండు కాళ్ళున్నాయి. రెండు చేతులున్నాయి. ఒక తలకాయ వుంది. అవయవాల అమరిక దృష్ట్యా నేను వాళ్ళకన్నా విభిన్నుణ్ని కాను. లేదంటే వయసులో తేడాఒక్కటే నాలో కనిపించే ప్రత్యేకత. ఏదీ ఏమైనప్పటికీ యిలా ఒక గంభీరోపన్యాసం జరుగుతున్న సమయంలో ప్రాధాన్యమున్నది ఉపన్యాసకుడికే దక్కడం న్యాయం. ఏవిధంగా చూచినా యిందుకు నేను అర్హుణ్ని గాను.

హాల్లో కూర్చుని స్వామీజీ ప్రాధాన్యాన్ని హరించడానికి నామనసంగీకరించ లేదు.

హఠాత్తుగా నాకొక విషయం స్ఫురించింది. రాత్రి పదిన్నర గంటలకు మా వూరికొక రైలుంది.

మరునిమిషంలో నేను ధూమ శకటాగారంవైపు వడుస్తున్నాను. ●



ధర్మో రక్షతి రక్షితః

ధర్మపథం * బులుసు వెంకటరమణయ్య

చిన్నప్పుడు ఒకమాట విన్నాను— 'నన్ను పెంచితే నిన్ను పెంచుతాను' అని రూపాయి అంటుందిట! దీని అర్థమేమిటంటే చిల్లరడబ్బులు ఖర్చు పెట్టకుండా భద్రపరచి ఒకరూపాయి దాకా కూడబెట్టినట్లయితే — తర్వాత ఆ రూపాయే వందలకొద్దీ రూపాయిలు పెరుగుతుంది. డబ్బు కూడబెట్టే మ్రగ్గామ తెలుస్తుంది కాబట్టి, రూపాయి వరకూ కూడబెట్టడంలో ఉండేకష్టం తెలిసినవాడు ఆమీద దాన్ని పెంచడానికే యత్నిస్తాడన్నమాట!

ధర్మం విషయంలోనూ ఇదే పద్ధతి! ధర్మాన్ని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుంది. దీన్నిబట్టే 'ధర్మో రక్షతి రక్షితః' అనే ఆర్యోక్తి వచ్చింది. 'రక్షింపబడిన ధర్మం మనల్ని రక్షిస్తుంది' అని దీని అర్థం.


ఏదేనా ఒకదేశం సుభిక్షంగా ఉండి, అక్కడి ప్రజలు సుఖంగా —ఏ బాధలూ లేకుండా జీవించాలంటే అక్కడ ధర్మం ఉండాలి. అంటే — అక్కడివారు రాగద్వేషాలు లేకుండా వుండాలి. పాపభీతి, పుణ్యం సంపాదించే ఆలోచనా, భూతదయా ఉండాలి.

పుణ్య పాపాలు ఉన్నాయనే నమ్మకం వున్నప్పుడు యీ సృష్టి యావత్తూ భగవత్సంకల్పితమనే విషయం కూడా తోస్తుంది. ఆ విషయం గ్రహించి, తనవల్ల లోకానికి ఉపకారం కలిగేటట్లు ప్రవర్తిస్తే ధర్మాన్ని రక్షించినట్లు అవుతుంది.

పారమార్థికదృష్టి క్షీణించి ఆర్థిక దృష్టి వ్యాపిస్తున్న యీ కాలంలో ధనాన్ని సంపాదించడమెలాగ?, తాను సుఖపడడమెలాగ? అనేవే ప్రధానంగా ఉంటున్నాయి. అందువల్లనే నాస్తికత ముఖ్యమై పుణ్యపాపాల విచక్షణ నశించి పోతున్నది. డబ్బున్నవారిని దోచుకోవడం, దోచుకున్న తర్వాతకూడా తృప్తి పొందక హత్యచెయ్యడం కొందరికి ధ్యేయమయిపోయింది. కొందరు వ్యక్తులు ఇదే పెద్ద ఉద్యమంగా గ్రహించి, దాన్ని ప్రచారం చేస్తూ, అమాయకులైన విద్యార్థులలోనికీ, గిరిజనుల లోనికీ ఈ భావాలను ఎక్కించి వారి వినాశానికి కారకు లవుతున్నారు. మహా పట్టణాల్లో బాహాటంగానే జరిగే హత్యలూ, దోపిళ్ళూ—ఈ నాగరక యుగంలోకూడా అరాజకాన్ని వెల్లడిస్తున్నవి. ప్రజా రక్షణకు ఏర్పడిన రక్షకభటశాఖ ఈ దుండగులవల్ల గట్టిదెబ్బ తింటున్నది. అట్టి ప్రాంతాల్లో ప్రజలు పిడికిట్లో ప్రాణాలు పెట్టుకుని కాలం గడుపుతున్నారు. గుండెలపై చేయి వేసుకుని నిద్రించే నిరపాయస్థితి కనుచూపుమేరలో ఉన్నట్లు కానరావడం లేదు.

ధర్మం రక్షించబడాలి. దాన్ని మనం అమలులో పెట్టి నడుచుకుంటూ ఉన్నప్పుడే అది మనల్ని రక్షిస్తుంది. అటువంటి ధర్మం నశించినప్పుడు అది మనల్ని రక్షించలేదు.

ధర్మరక్షణకు మానవునిలోని పశుత్వ రాక్షసత్వాలు నశించి దేవత్వం నెలకొనాలి—లేదా—మానవత్వంమాత్రం నిలిచి వుండాలి. అప్పుడు పుణ్యపాపాల వ్యత్యాసం మంచిచెడ్డల విభేదం తెలుస్తుంది. అలాటప్పుడే పరిపక్వమైన మానవ హృదయంలో ధార్మికత చోటు చేసుకుని ధర్మాన్ని అమలు జరిగే ప్రయత్నం జరుగుతుంది. ఆ ప్రయత్నం ఫలించి మానవాభ్యుదయం కలుగుతుంది. ధర్మం మనల్ని రక్షిస్తుందంటే అభిప్రాయం ఇదే! ●



అతని లక్ష్యం

గుళ్లపల్లి సుందరమ్మ

జరిగిన కథ

రఘు, రామం, వేణు ముగ్గురూ అన్నదమ్ములు. వాళ్ల ముద్దుల మరదలు సుధ. సుధ కుంటిపిల్ల. సుధ తల్లి జానకమ్మ. బర్మానుంచి బాధితురాలిగా వచ్చిన జానకమ్మకి ఆశ్రయమిచ్చారు శర్మగారు ఆయన భార్య పార్వతమ్మకి సుధ అంటే ఎనలేని అభిమానం. సుధ తండ్రి యుద్ధానికి ఎలా బలి అయిపోయిందీ జానకమ్మ వివరించి చెబుతుంటే పార్వతమ్మ, వేణు ఆసక్తిగా విన్నారు తండ్రి మరణాన్ని తలచుకుని బాధపడింది సుధ. రాజమ్మగారు సుధని చూసినప్పుడల్లా కుంటిపిల్ల అని ఎత్తిపొడుపుగా మాట్లాడుతుంది సుధ బాధపడుతుంది. రఘు సుధ మీద ఎక్కువ అభిమానం చూపిస్తూ వుండడం రాధ కనిపెడుతూనే వుంది.

5

అయినా ఆడపిల్లల్ని, మొగపిల్లలతో సరిసమానంగా చదివించి మంచి ప్రయోజకుల్ని చెయ్యడంవరకూ, నవనాగరికతగా భావిస్తుంటె వీరంతా ఈ పెళ్లి విషయంలోమాత్రం వ్యక్తుల స్వాతంత్రయాల్ని మాత్రమూ వదలకపోవడం ఎందువల్లనో? వయస్సూ, వ్యక్తి స్వాతంత్ర్యాలూ వాట్లకు తగిన ఆశయాల్ని కలిగుండే ఆడపిల్లల్ని; ఈ పెళ్లి విషయాల్లో కేవలం వీరి ప్రయత్నంమీదే ఆధారపడుండమనడం ఏం న్యాయమని? తమ భవిష్యత్తుని జాగ్రత్తగా నిర్ణయించుకునే అవకాశం వారికే ఎందుకు వదిలిపెట్టకూడదు వీరూ! రాధ పెళ్లి ప్రయత్నాన్ని గురించి మురళి ఆదుర్దాపడుతున్నప్పుడల్లా, తనీమాటంటే 'నీకు అక్కచెల్లెళ్లు లేరు గనక అందులోని బెదురూ, బెంగా నీకు తెలిసిరావడం లేదుగాని, ఆడపిల్లల విషయంలో ఆపాటి ఆదుర్దా, అదుర్దా చూపడంలో ఎంతో న్యాయం వుంది. అరిటాకు ముళ్లమీద పడ్డా, ముళ్లకంపె అరిటాకుమీద పడ్డా నష్టపడి నాశనమయ్యేది అరిటాకేగా. అంతెందుకూ అటువంటి ప్రమాదాలకు గురైనవారు మన కాలేజీ స్టూడెంట్లల్లోనే ఎంతమందున్నారో నువ్వెరగవు' అంటాడు మురళి. ఉండొచ్చు. మురళి చెప్పినట్టు తనకో ఆడతోడు లేనందున ఆ ఇబ్బందుల్ని గురించి తనకేమంత అనుభవం లేదు.

పదకొండు దాటొస్తోంది. ఇంకా పడుక్కోలేదేం రఘుబాబూ... పైనించే దిగొచ్చిన శంకరయ్య హెచ్చరించాడు ... 'ఇదిగో?' ఎందువల్లనో పైకెళ్ళకుండా టేబుల్‌లైట్ ఆఫ్‌చేసేసి అక్కడున్న 'సోఫాకంబెడ్' సరిగ్గా అమర్చుకుని దాని మీదే పడుక్కుని నిద్రపోయాడు రఘు

శర్మగారు ఊర్లోలేకపోవడం కారణంగా మర్నాడు కూడా ఆగిపోవలసొచ్చింది. ఆయన ప్రొద్దునే బయల్దేరి అంతా సింహాచలం వెళ్లారు. వారితో రమ్మని పిల్చినప్పుడు తనకేదో పనుందని చెప్పిన రఘు వారు మధ్యాహ్నం తిరిగొచ్చేసరికి వెనకసావిట్లో కూర్చుని సుధకి పాఠాల్చెప్తూండడం చూసి అర్థంగా రాజమ్మగారూ రాధా ఒకరి మొహాలొకరు చూసుకుంటె...

'అన్నింట్లకీ ఏవిటీ అపార్థాలూ' అన్నట్టుగా చురచురా వారిద్దరివేపు చూసింది శీల.

'మాతో రానన్నేసి చేస్తున్న పనిదా...' అన్నట్టుగా రఘు వీపుమీద ఒకటి కొట్టి అర్థంగా నవ్వాడు మురళి.

'నిజంగా మురళీ. అంతా అర్థంగాటండా కాలేదు నేనొచ్చి. నిన్ననే నీతో చెప్పాను గుర్తులేదూ ...' సాంకేతికంగా చూస్తూ అన్నాడు రఘు.

'వో అయామ్ సారీ' అనేమాట వచ్చి పోతూ. అర్థం చేసుకున్నాడు మురళి అది వాళ్లిద్దరిమధ్యా రహస్యంగా వుండాల్సిన తన స్నేహితుడి విషయం.

సింహాచలం ప్రయాణంలోని ముచ్చట్లని చెప్పుకుంటూ అంతా కలిసి సరదాగా భోజనాలు కానిచ్చి తాంబూలాలు సేవిస్తూ కొంతసేపు ఏవేవో ముచ్చటించుకున్నాక ఎవరి గదుల్లోకి వాళ్లు వెళ్లిపోయారు. నిన్న రాత్రి తనతోకూడా వచ్చిన పెద్దమనిషికి ఆ ఊర్లో బ్రాంచి వోపెన్ చెయ్యాల్సుండే నిమిత్తంగా కొన్ని ప్రయత్నాల్లో సాయంచేసి ఆయన్ని రైలెక్కించి శర్మగారింటికొచ్చేసరికి చాలా ఆలశ్యమయిపోయింది.

ఆయన భోజనం కానిచ్చేదాకా రాజమ్మగారి సలహా ననుసరించి హాల్లోనే కనిపెట్టు కూర్చున్న దత్తుగారు ఆయనొచ్చాక ఆమాటా, ఈమాటా కాస్సేపు మాట్లాడాక సూచాయగా తమ అభిప్రాయాన్ని బయటపెట్టారు. నిన్న రాత్రి ఆ పెద్దమనిషి వచ్చిన కారణాన్ని ఎలాగో పసికట్టేసిన రాజమ్మగారికి మనసులో ఏదో అర్థంకాని ఆందోళన ప్రారంభమయింది. అందుకే అంత సుదీర్ఘంగా భర్తకి బోధ పరిచి అక్కడుండి మాట్లాడేటట్టు చేశారావిడ అంతే అన్నీ విన్న శర్మగారు తాపీగా తను అందరికీ చెప్పినట్లే 'ఈ విషయంలో బాధ్యతంతా రఘుమీదే వదిలేశాం. అంతా వాడి ఇష్టం' అన్న బదులే ఇచ్చారు. ఆయనకేమీ చేసేదిలేక మేడమీదకెళ్లి నిద్రపోయేందుకు ప్రయత్నిస్తున్న రాజమ్మగారి చెవిలో చల్లగా ఈ సంగతి ఊదారు...

'ఆ ఇవన్నీ తప్పించుకుందుకు వేసే ఎత్తులు నాకు తెలియవూ' అని మొదట చులకనగా అనేసి మళ్ళీ కొంచెంసేపు

గానే 'సరి అలాగే అతనిద్వారానే మాట్లాడుకుందాం' అప్పుడు తెలిసొస్తుంది అనుకున్నారావిడ.

'అయినా ఇతనూ కొన్ని మొండిఘటం లాగే వున్నాడు. లేకపోతే అన్నివిధాలా తగినట్టువున్న నేనిక్కడుండగా అస్తమానం ఆ కుంటిదానితోటే ముచ్చట్లాడుతూ కూర్చుంటాడేవిటి? పోనీ ఏవీ ఎరగని వెర్రిబాగుల వాడేమోనంటే ... అతనంత రసికుడు మరొకడుండడన్నట్టు అంతిదిగా చెప్పింది రోహిణి. ఏమిటో మరి,' అనుకుంది రాధ నిరుత్సాహంగా.

'ఏమైనా ఇక్కణ్ణుంచి వెళ్ళేలోగా అతని అభిప్రాయమేవిటో ఎలాగన్నా తేల్చుకోవాలి.' ఇలా అనుకుంటూ పడుకుని దొర్లుతున్న రాధకి ఒక ఉపాయం తోచడంతో కాస్సేపటికల్లా తీవ్రమైన తలనొప్పితో బాధపడసాగింది. 'ఉన్నట్టుండి ఇదేవిటి' అనుకుంటూ మాత్రా మంచినీళ్ళు తెచ్చిచ్చి, కర్పూరం దిగదుడిచి ఎన్నెన్నో తంటాలు పడ్డారు రాజమ్మగారు. వేడివేడి కాఫీ, వేపగంధం తెచ్చిచ్చారు పార్వతమ్మగారు. 'పోనీ మన మురళిని ఓ సారి రమ్మని ఫోన్‌చేస్తా' అంటూ లేచారు దత్తుగారు.

'ఎందుకునాన్నా...దాన్నే ఏదన్నా మెడిసిన్ రాసివ్వమని కొని తెస్తే, తీరిపోతుందిగా!' పళ్ళతో పెదిమను కొరుక్కుని నవ్వుకుంటూ అంది లీల.

'అబ్బ ఈబాధతో నా బుర్ర కేవీ ఎక్కడంలేదు నాన్నా, ఓ దాని కొకటి రాశానంటే—'

'నిజంనాన్నా, పాపం'

'ఏవిటే నీ ఇన్‌జెక్షన్‌లూ' విసుక్కుంది రాధ.

'అన్నట్టు రఘు ఇంటోనే వున్నాడుగా అతన్ని తీసొచ్చి చూడమంటే' [illegible] అక్కగారి పరిస్థితికి జాలిపడింది లీల.


'ఆ చూశావా అతనిమాట మర్చేపోయా', అంటూ దబదబ కిందికెళ్ళారాయన.

'ఏమే మరో మరో నొప్పి మరోబాధ అయితే వుందో, లేదో, డాక్టరికి తెల్సిపోతుంది గనక, ఈ తలనొప్పి అంటే దీనికిక తిరుగంటూ లేదు. మంచి ఐడియాయే' నవ్వింది లీల.

'బాగుందిలేవే ధోరణి' పైకుబుకుతున్న తృప్తిని అణచుకుంటూ బాధని నటిస్తోంది రాధ.

'ఊఁ మరీ బాగా బాధని తోపించే భావాల్ని మేకప్ చెయ్యి' టాయిలెట్ బాక్సుని తెచ్చి రాధపక్కని పెడుతూ అంది.

'పోనీ అలాగే అనుకో" అంది మూతి తిప్పుకుంటూన్న లీల మొహాన్ని అద్దంలో



చూసి నవ్వుతూ, తేలిగ్గా పైడరద్దుకుని ముంగురులు సవరించుకుంటూన్న రాధ.

'ఏవిటే, అలా చూడ్డం. అలా నవ్వు తావేం?' రాధ అంది.

'అతన్నిక్కడికి రప్పించడంకోసరం నువ్వు పడుతూన్నపాట్లు చూస్తే.'

'అన్నీ ఇలాంటర్థాలే తోస్తాయి నీకు'

'అలా తోచేది నీక్కాని నాక్కాదు. నేనే అయితే నా మనసులో మాట స్పష్టంగా అడిగి సమాధానం రప్పించుకుంటుండేదాన్ని. అది జరిగే పనికాదని తోస్తే, పూర్తిగా ఆ ఆశే వదులుకునేదాన్ని. చల్లకొచ్చి ముంతదాచడం దేనికీ.'

'నేనేం అలా రానూ లేదు దాచా లేదు.'

'అబద్ధమాడకు. మొదట్లో అతడు నీ అందం చూసి మోహంలో పడిపోయి నీవెంట తిరుగుతాడని అనుకున్నావు. అలా జరగకపోవడంతో ఏదో నిమిత్తంగా నీవద్దకొన్ని రప్పించి మనసు రెచ్చగొట్టి పని సాధించుకుందామన్న ఉద్దేశంతో ఈ ప్లాను వేశావ్ నేనెరగనూ—'

ఇంతలో మెట్లమీద జోళ్ల చప్పుడు వినిపించడంతో కూర్చుంది లీల.

'ఏమిటండీ మీ ఒంట్లో బాధా'అంటూ ముందు రఘూ, అతనివెంట దత్తు దంపతులూ పైకొచ్చారు.

'ఏం లేదండి తలనొప్పి విపరీతంగా వచ్చేసింది. ఆ గాభరాలో ఏమాత్రం లేఖ రాసిచ్చేందుక్కూడా తోచడం లేదు' అంది

అతని లక్ష్యం

మొహమ్మీది జుట్టు వెనక్కి తోసుకుంటూ రాధ. ఎంతున్నా తనగుట్టు తెల్సుకున్న లీల ఎదుట వేషాలు వెయ్యడమంటే నిజంగా సిగ్గుగానే వుంది రాధకి.

'అలాగా' అంటూ రాధ కాదు సరికదా రాధ చీరెలోని మాటుపోగుకూడా తనకి తగలకుండా అతి జాగ్రత్తగా 'స్టెతస్కోప్'తో పరిశీలించి చూసి ఒంట్లో అంతా బాగనే వుంది. వేడిగా కొంచెం కాఫీ వంటిది తాగి మనసుకి స్విమితం కల్గేందుకు కొంచెంసేపు నిద్రపోండి చాలు' అంటూ గబగబా మెట్లుదిగి వెళ్లిపోయాడు రఘు ఆ వెంటనే అతను 'స్కూటర్ స్టార్టు చేసి వెళ్లిపోవడం స్పష్టంగా విన్న రాధ నెమ్మదిగా నిట్టూరుస్తూ, గోడవేపు తిరిగి పడుకుంది. ఏదో ఆలోచిస్తూ రాజమ్మగారు కుర్చీలో కూర్చుంటే ఏంతోచక సుధకోసరం కిందికి దిగి వెళ్లిపోయింది లీల.

సాయంత్రమయ్యాక చక్కగా టాయిలెట్ అయి రాధ కిందికి వచ్చేసరికి రఘు సెప్టిక్ దుస్తుల్తోనే పువ్వులు కోసి ముందు పోస్తూంటే, సుధా, లీలా, కూర్చుని మాలలు కడుతున్నారు.

'ఆ ఇక సెలవిచ్చా నేను' అన్నాడు తన చేతులో వున్న పువ్వుల్ని కూడా సుధ ముందున్న పళ్లెంలో పోసేసి, రుమాల్తో తుడుచుకుంటూ రఘు.

'అవిగో ఆ పై కొమ్మని ఎంత మంచి గులాబీలున్నాయో, చూడు బావా?' అంది గుమనూ సుధ.

'అబ్బే బొత్తిగా అన్నీ కోసేస్తే తోటందం పోదూ. ఏమండీ? ఔనుకదూ' అన్నాడు లీల వేపు చూస్తూ రఘు చిన్నపిల్లల్ని మరిపే ధోరణితో.

'ఔను సుధా' అంది లీల. అన్నదే చాలనుకుంటూ, తోటల్లోంచి అలాగే వాకిలి వేపు వెళ్లి స్కూటర్నందుకున్నాడు వల్ల, పాపం అంత చక్కగా తనని తీర్చిదిద్దుకు వచ్చిన రాధ అందాన్ని చూడనే లేదు రఘు.

'అయినా ఇతడికా కుంటిపిల్ల మీద అంత మమకార మేమిటి? ఇంతకీ ఇది ఆ పిల్ల అవిటిది కదా నన్న జాలిమాత్రమా, లేక యథార్థమైన స్థిరంగా చూపదల్చుకునే అనురాగమేనా' ఇదే రాధ కర్థం కావడం లేదు. ఒక్క రాధకి మాత్రమేమిటి జానకితో సహా శర్మగారి కుటుంబంలో వున్న అందరికీ ఈ ప్రశ్న అంతూ పంతూలేని వో సమస్యగానే వుంటుంది. అయినా ఈ విషయాన్ని గురించి సూటిగా రఘు నడిగి తెల్సుకోవల్సిన అవసరం ఇంకా రానందున ఇతమిద్ధంగా ఎవరి మట్టుకు వారు ఊర్కుంటున్నారు.


'ఎప్పుడో నెలల పిల్లగా వున్నప్పుడు చూశా నీపిల్లని. అయినా ఇప్పుడెంతందంగా వుందీ' అంది. దత్తుగారి కుటుంబం వెళ్లిపోయేక ఒకసారేదో మాటల సందర్భంలో జానకి.

'రంగు కూడా తల్లిలా బొల్లి తెలుపు కాకుండా మంచి బంగరు ఛాయ. ఎవడో చేసుకుంటాడు సువర్ణ పూజ' జానకి మాట నను యిస్తూ అన్నారు పార్వతమ్మగారు.

'ఎంత పెద్ద జడో, అటువంటి నొక్కుల నొక్కుల జుట్టంటే నా కమిత సరదా' అంది. ఆ అందాన్ని తల్చుకు మురిసిపోతూ సుధ.

'అబ్బబ్బ. ఈ ఆడవాళ్లకి అందం మీద ఎంతమోజు బాబూ' అన్నాడు పేపరు చూస్తూన్న రఘు నవ్వుతూ.

'అక్కడికి మహా నీకు లేనట్టు, 'ఆ పిల్లలాగా, ఈ పిల్లలాగా,' అంటూ ఎన్ని మార్లు నాతో పొగడుతూ చెప్పలేదు



బాల్యా: అభినయం చేస్తూ అడిగింది సుధ.

'వేనా, చాల్లే. చెపితే వాళ్ళ చదువునీ చురుకుతనాన్నీ గురించి చెప్పుంటానేమో గాని ఈ అందాన్నిగురించి నే నెప్పుడూ ప్రశంసించుండను. నే నెప్పుడూ ఎవ్వర్నైనా హృదయ సౌందర్యం చూస్తానే గాని బాహ్య సౌందర్యాన్ని గురించి తలవనన్నా తలవను తెలిసిందా?' పేపర్లోంచి మొహం ఇవతలికి పెట్టి నొక్కి చెప్పాడు రఘు. రఘు స్పష్టంగా అన్న ఈ మాటల్తో జానకి పార్వతమ్మగారి మనసుల్లో ఒకవిధమైన స్తిమితం ఏర్పడింది.

పార్వతమ్మగారూ జానకీ పనిమీద లేచి లోపలికెళ్ళాక తనూ లేచి స్నానానికి వెళ్ళాడు రఘు.

స్నానంచేసి బట్టలు మార్చుకుని రఘు మళ్ళీ హాల్లో కొచ్చేసరికి ఒక పాతవీణని ముందుంచుకుని తంత్రులు కూరుస్తోంది సుధ.

'అబ్బబ్బ, మళ్ళీ తెచ్చావ్! ఈ పాత డొక్కు, హాయిగా నిక్షేపంలాంటి తంజావూరు వీణుండగా. నీకేం పన్లేపోతే సరి' అన్నాడు చిరాకుపడుతూ రఘు.

'ఉండు బాబూ, ముట్టుకునే సరికే నాదం శేస్తున్న ఆ వీణని ఎవరుపడితే వారే వాయించగలరు. అందులో ఆశ్చర్యమేం వుందనీ, పాపం తీగెలూడి మేళం కదిలి శిథిలమై ఎవ్వరికీ అక్కర్లేని ఈ వీణని,

అతని లక్ష్యం

మూగబోయి నిరాశతోవున్న ఈ వీణని సరిజేసి, శ్రుతిచేసి, అందునుండే మంచి జీవనాదాన్ని పలికించగలిగితే అదికదా గొప్పదనం?' అంది తీగెల బిరడాల్ని బిగిస్తూనే నవ్వుతూ రఘువైపుచూసి సుధ. సుధ యథాలాపంగానే ఈ మాటలన్నందో లేక అంతరార్థం తెల్సి అందో తెలియదు గాని రఘుకిమాత్రం తన హృదయంలోని లక్ష్యాన్ని శాస్త్రయుక్తమైన శ్రుతిచేసి సుధ మీటించినట్టు అనిపించింది.

ఆ పాత వీణలోంచి చక్కని నాదాన్ని పలికిస్తూ, మలయమారుతాన్ని ఆలాపిస్తోంది సుధ.

వీణమీద ఇటూ అటూ పరుగులెత్తుతూన్న సుధ వేళ్ళు తనలోని లక్ష్యాన్ని మీటిస్తూన్నట్టు గానూ, ఆ నాదం తన హృదయంలో సుళ్ళు తిరుగుతూ అలాగే మారుమోగుతున్నట్టు గానూ అనిపిస్తోంది రఘుకి.

* * *


దత్తుగారి పెద్దకొడుకు తిలక్‌ని విశాఖ మార్చడంలో మిగతా అందరిసంగతి ఎలా వున్నా, రాధకి మాత్రం పరమసంతోషంగా వుంది. ఇక రాజమ్మగారు పైకి మామూలుగా కూర్చున్నా లోలోపల బెంగగానే వుందావిడకి. తను ఇంట్లో కర్రపెత్తనం చెలాయిస్తూ బాధ్యతలన్నీ నిర్మలమీద పెట్టేసి నిశ్చింతంగా ఊరిమీద తిరుగుతూండడానికి బాగా అలవాటు పడిపోయిన ఆవిడకి ఇకమీద ఏం చెయ్యడమా అన్న బెంగపట్టుకుంది పాపం.

అయితే ఆ విషయాన్ని బయట పెట్టకుండ 'ఏదో వాడికీ ఎప్పుడూ కేంపులుంటాయాయె. నీకూ చేతులో పసిపిల్లాడాయె. ఇప్పుడా కొత్తఊరు వెళ్ళి ఏం ఇబ్బంది పడతావ్ లెద్దూ. ఇక్కడే వుండు. ఈవేపొచ్చినప్పుడల్లా వాడే చూసి వెళ్తాడు తీరిపోతుంది.' అంటూ దారాళ్తియ పోగా రావిడ. అయితే ఆయింట్లో నిర్మలకున్న ఇబ్బందులన్నీ బాగా ఎరిగున్న తిలక్, ఆవిడసలహా కొంతమాత్రం ఒప్పుకోలేదు. 'ఏదో, భార్య నోటికి వెరిచి పైకేమీ అన్లేకపోయినా, దత్తుగారికికూడా కోడలు నిర్మలమీద మంచి గౌరవభావం వుంది. అందువల్ల కోడలూ, కొడుకూ, విడిగా వెళ్ళి హాయిగా వుండలన్నదే ఆయన కోరికకూడా.

'నాలుగేళ్ళాయినండి; ఆవెధవ గుంటూరంటేనే నాకు విసుగొస్తోందమ్మా. రోహిణీ మేనమామకి విశాఖ కె. జి. హెచ్. లో మంచి పలుకుబడుంది గనక, నేను హౌస్ సర్జన్ విశాఖలోనే చేద్దామనుకుంటున్నా' అంటూ ప్రారంభించింది రాధ. 'మొగుడొచ్చినా, మోహం ఒదల్లేదన్న' సామెతని సార్థకం చేస్తూ 'ఏమో ఈవిధంగనన్నా అతని మనసు మారుతుందేమో, ఏదైనా మన మంచికే అన్నట్లు ఈ నిమిత్తం కార్యానుకూలం కావచ్చుగా, అనుకుని వెంటనే భర్తచేత ఒప్పించి తనూ ఇష్టపడ్డారావిడ

దత్తుగారికి అనేక విధాలైన వ్యాపకాలూ వ్యాపారాలూ ఉన్నందున ఎప్పుడూ వచ్చే వాళ్ళూ, పోయే వాళ్ళూగానే కలియుండి వారిల్లు, కొన్నాళ్ళబట్టీ ఎన్నెన్ని అవాంతరాలొచ్చినా ఎలాగో సర్ది పుచ్చుకుంటూ, వారిల్లు కనిపెట్టుకునున్న అయ్యారు వంటింటి పనులన్నీ చూసుకుపోతూనేవున్నా పైఅందింపులూ, పర్యటాల్లూ పొద్దుట్నుంచీ రాత్రిదాకా సరిపోతూ వుంటుంది నిర్మలకి.

ఎంతెంత ఘర్షణ్లు జరిగినా దుఃపేసుకు తిరుగుతూండే అయ్యారు ఆరోజు ఉదయం జరిగిన సంఘటనకి అప్ప



ట్నుంచీ మొహం వేలేసుకునే వున్నాడు. సాయంత్రం, రాత్రీ మళ్లీ అందరూ మామూలుగానే మసులుకున్నందుకు ఏదో అప్పటికప్పుడు కాస్త సర్దుకున్నా, మనసు మాత్రం కుదుటపడకపోవడంవల్ల అలవాటు ప్రకారం రాత్రి పనులన్నీ అయ్యాక మెల్లిగా మేడెక్కి నిర్మల గదిదగ్గరకి వెళ్లాడు. అతని మనసుకి ఏవిధమైన బాధకల్గినా నిర్మలతో చెప్పుకుని స్థిమిత పడడం అతనికి అలవాటు.

'ఎంకావాలి సాంబూ మామా?' అంది పాపని ఉయ్యాల్లోవేసి ఊపుతూన్న నిర్మల.

'ఏమీ ఒద్దమ్మా. నేడేమో మనస్సే బాగలే. అద్దా నిన్ను వెతుక్కుని వస్తిని' అన్నాడు ఎప్పుడూ, ఏ ఈడువారితో ఆ ఈడు వాడిలాగ సరదాగా మాట్లాడుతూండే అయ్యరు చిన్నబుచ్చుకున్న మొహంతో వచ్చి పై మీది తువ్వాల్తో నేల దులుపుకుని గుమ్మంవద్ద చతికిలబడ్డాడు.

'ఏదో పిల్లలన్న దానికి నువ్వింత పట్టించుకో కూడదు అయ్యరూ! నన్ను చూడు. అలాగే నువ్వూ విదిలించుకు తిరగాలి అంతే.' అంది నిర్మల.

'అట్లకాదు నిర్మలమ్మా. ఎట్లవుంటేనూ నువ్వు ఇంటి కోడలివి. ఇంతో అంతో వడిదా కావలె. నీ సమాచారం వేరు నా సమాచారం వేరు. ఏమి నే చెప్పేది!' అన్నాడు మెల్లగా.

'అసలేం జరిగింది?' అంది అయ్యరికి స్థిరంగా కుర్చీలో కూర్చుంటూ నిర్మల.

'అదేందమ్మా నువ్వూ అంతా— వో? అనసమయానికి సరిగా నువ్వులేని కొదవ దానే! అంత రగడ అయిపోయేందుక్కారణంగా పోయిందీ.'

'ఉంటేనూ రాధమ్మకు నిండా కోపం జాస్తి. మురళికిన్ని కోపం జాస్తిదా, అని పెట్టుకో? వుంటేనూ! అనుకునేది. మళ్లీ అంతలో విడిచిపెట్టేసేది. మా ఇద్దరికీ వాడికనే—'

'అయితే నీ కోప్పడ్డవే నీ రోషానికంతా కారణమన్నమాట అంతేనా!' అన్నాడు మంచంమీద పడుకున్న వళాన్నే తిలక్.

'అయ్యో, మీ యజమాన్లు ఇక్కణ్ణే వున్నాడా ఏమి చెప్పేస్తానే నిర్మలమ్మా?' అని అతి మెల్లిగా తువ్వాల్తోటి కళ్లు చేసుకుంటూ అన్నాడు అయ్యరు.


'మాట్లాడ్డం అయ్యరూ' మళ్లీ హెచ్చరించాడు తిలక్.

'అది కాదండీ ఎప్పుడూ అనేవాళ్లంటే 'పోతేపోయిందిలే పో' అని గమ్మునుండెయ్య వచ్చును. ఎప్పుడూ అననివాళ్లు అంటేదా కష్టం తోచేదంతా.'

'ఆ ఇప్పుడు చెప్తావ్ కబుర్లు. రోజూ అందరూ నిన్ను ఊరకె లెత్తిస్తూంటే హడలుకుంటూ అన్నీ అందిస్తావ్ కదా?'

'ఒక్కరోజు నేనడిగితే నీకంత ఇదేం అంట' అన్నాడు లేచి కూర్చుని నవ్వుతూ తిలక్.

'అట్లకాదు నాయినా ఏమి అంటే నీ భార్యదా నీ కెత్తిచ్చేదీ, ఆశగా నీవు తాగేదీ, వాడికయిందే.' అని ఆ వరాకులో వుండేస్తిని! మరి వాళ్లంతా అంటే నన్ను నిలవనిచ్చేది లేదే. నేనేం చేస్తును! అదిన్నీ కాకుండా అట్లాంటి వేళల్లో నిర్మలమ్మనూ నాకు కొంచెం సగాయంగా వుణ్ణా. ఎట్లనో సమాళించుకుంటును. నేడనంగా ఆ సమయానికి సరిగ్గా పెద్దామె కోడలికి పని పెట్టునూ? అనేసి నేనేమన్నా కనవా కంటిని?' అన్నాడు ఒళ్లోని తమలపాకుల్ని మడిచి నోట్లో వేసుకుంటూ.



'ఆ, ఆ, అమ్మతో చెప్తానుండు—' బెదిరించాడు తిలక్.

'చెప్పమ్మీ? నేనేమన్నా అబద్ధమా చెప్తిని...'

'అదే ఆ ధైర్యమేవిటో చూస్తాగ;'

'పిచ్చినాయనా. మీరట్లా విశాఖకు పోతిరో, నేనిట్లా మా దేశంపోయ్యే బండెక్కేస్తును. అది తెల్సుకో ముందూ.' తమలపాకుని గట్టిగ తొడకివేసి తుడుస్తూ ఉత్సాహంగా అన్నాడు అయ్యరు.

'ఇంకా నయం ఆ పనిమాత్రం చెయ్యకుమా! అసలే ఇబ్బంది పడిపోతారత్తయ్య.' అంది హెచ్చరిస్తూ నిర్మల.

'ఆ—ఆ—అన్నానె చెప్పేవి. నువ్వట్లా నేనిట్లా పోవలె. అప్పుడామెకు బాగా తెలిసిరావలె ఆ వెనక. ఈ మాదిరంతా ఇంట్లో నడుచునా చూడుమ్మీ' కను బొమ్మ లెగరెయ్యడంతోపాటు మనిషంతా కూడా ఊగుతూ ఉత్సాహంగా అన్నాడు అయ్యరు.

'ఇదీ హో ఉపాయమే సుమీ' అన్నాడు నెమ్మదిగా నిర్మలతో తిలక్.

అతని లక్ష్యం

'ఆఁ చక్కగా హోటల్లో డబ్బు ఉప్పని సీవెనకాతల పని చేయించుకోవడం బాగా నేర్చావ్‌లే నువ్వు.'

'అమ్మమ్మా? అట్లా అనకు నాయనా, నిర్మలమ్మ నా బిడ్డమాదిరి. ఆమె మనను బాధపడిందంటే నాకు తాళదు. తెల్సిందా!'

'ఆ అందుకే అన్నివమ్మా దాన్నెత్తిన రుద్దుతున్నావ్.'

'ఏం చేశేది నాయనా. వయసైపోయిందీ. మీరా విడవమూ, అంటారూ, ఏదో—'

'అన్నీ బాగున్నాయిగానీ, ముందు వెళ్ళి ఆ హోటల్లోని తాంబూలాన్ని బయట ఉమ్మేసి రా? అసలే నీ భాష అంతంత మాత్రం. దానికి తోడు తాంబూలం కూడా వూడుస్తే, ఇహ చెప్పాలా.'

'అహహ, తిలక్ బాబూ, చిన్నప్పు డెట్లా వుంటివో. బిడ్డతండ్రైనా ఇప్పుడూ అట్లానే వున్నాడు.' అని నవ్వుకుంటూ లేచివెళ్ళి తాంబూలం ఉమ్మేసి వచ్చాడయ్యరు.

'వుంటేఁహా ఇంత మెత్తని బిడ్డ నిన్నే ఇట్లా అదిలిస్తుందే మీ అత్తగారూ, మరి జను... రాధమ్మని పెంచే తీరుకు ఎక్కడదా పెండ్లి చేసివ్వబోతుందో—'

'మరింక ఒప్పన్నా? పాలు తోడుపెట్టవలె. పిల్లవారి ఫలహారానికేదైనా ఏర్పాటు చేసి పెట్టుకోవలె. ఒస్తా' అంటూ తువ్వాల్ను విదిలించి భుజాన వేసుకుంటూ వెళ్ళిపోసాగాడు అయ్యరు.


'పాపం ఒంటోనున్న శక్తంతా మా కుటుంబానికే ధారపోసి వడిలిపోయాడయ్యరు ... పోనీ ఇతనిని మనతో తీసుకెళ్దాం—' అన్నాడు తిలక్.

'అమ్మో ఇంట్లో ఇబ్బందిగా కాదూ! అదీగాక 'ముగ్గురు మనుషుల కోసరం వేసుకునే భాగ్యానికి వంటమనిషి కదం, వగైరాలెందుకు' అనుకుంటూనే 'మీ అమ్మ వంటమనిషిని కూడా పెట్టనిస్తారూ?'

'ఆ, అలాగే ఇన్నాళ్ళూ ఈ కష్టమంతా న్నప్పి చాల్లేదన్నా? నువ్వేమీ మాట్లాడకు. ఏమైనా, అక్కడికెళ్ళాక శర్మగారింట్లో చెప్పి ఎవరన్నా వంటమనిషిని కుదుర్చుకోవడం, బాబుని అవిడదగ్గ రొదిలేసి మనం హాయిగా షికార్లూ, సినిమాలూ?' అంటూ నిర్మలచెయ్యి నొక్కుకున్నాడు, ఆ సౌఖ్యాన్ని ఊహించుకుంటూ తిలక్. మర్నాటి వారానికల్లా విశాఖకి బయల్దేరారు వాళ్ళు. కాపురం సర్దిపెట్టి వస్తానంటూ రాజమ్మగారూ నిర్మలా వాళ్ళవెంట బయల్దేరారు. తమ ఇంట్లో దిగవలసిందిగా శర్మగారు రాసినా, మంచి రోజున ఇంట్లో ప్రవేశించాలన్న నెపంతో, ...ంపెనీ వీళ్ళకోసరం ఇచ్చిన బంగళాలోనే వెళ్ళి దిగారు నిర్మలా వాళ్ళూనూ. ...రో మారువెళ్ళి చూసొచ్చేందుకని పార్వతమ్మగారు వెళ్ళేసరికి వాకిట్లో ...దగ్గ అలవాటు కానందున బాబు నెత్తుకునే పనిచేసుకుంటూంది నిర్మల. 'కోడ...కి సాయం' అన్న మిషతో వచ్చిన రాజమ్మగారు ఏదో సినిమా కెళ్ళడం కోసరం మేడమీద ముస్తాబవు తున్నారు గనుక. 'ఏం ఒదినా, ఇంకా కాలేదా' అంటూ సైగచేసే ఒక్కసారి... రాధ, పార్వతమ్మ గారొచ్చిన సంగతి తెలియక.

'ఇదుగో డికాక్షన్ దిగుతూంది. ఈ లోగా నువ్వ ... ఏంటే సరి' అంది శాంతంగా నిర్మల.

(ఇంకా ఉంది)



50 సెంటిమీటరుల కంటె ఎత్తు పెరగని 'హేడీరోజ్' అనే గుర్రం

(యు. పి. ఎస్.-డాడ్)

నాకీ తృప్తి చాలు!

ఎన్. ప్రేమనాథ్



"రైలు ప్రయాణమేదైనా వున్నదా?" అని వివరైన ప్రశ్నవేస్తే మాత్రము, "వున్నది" అని వెంటనే తిరుపతి టు గూడూరు ప్రయాణము" అని చెప్పగలను.

నేను రైళ్ళలో ప్రయాణము చేయడము అరచేతిలో ప్రాణాలు పెట్టుకోవడమే అన్నమాట నేనూ అంగీకరిస్తాను. కానీ, అమూల్యమైన ఆనందము లభిస్తున్నప్పుడు ఆ ప్రయాణము ప్రాణప్రదమైనదేకదా! అయితే ఆనందము రైలులో లభించిందని కాదు. ఆ రైలు ప్రయాణమువలన నాలో సంతోష పుష్పాలు విరబూచాయని చెప్తున్నాను.

అది జరిగి పదేండ్లయ్యింది. నాకప్పటికి పెండ్లయి నాలుగు సంవత్సరాలయ్యింది. నేను ఆఫీసు పనిమీద తిరుపతి ఆ రోజు...వెళ్ళాల్సి వచ్చింది.

ప్రతిరోజువలె, గూడూరు స్టేషన్ జనరద్దీగవుంది. వచ్చేవెళ్ళే, పోయే రైళ్ళు, దిగే పాసెంజర్లు ఎక్కే పాసెంజర్లు హడావిడి.. కూలీల కేకలు. దుకాణదార్ల బేరాలు...అంతా కలిసి తిరునాళ్ళలో తిరుపతిలా వుంది.

నేను జనాన్ని తోసుకుంటూ కదలుతున్న ట్రెయిన్‌లో ఫస్ట్‌క్లాస్ కంపార్టుమెంటులో ఎక్కాను. ఖాళీగ వున్నచోట కూర్చున్నాను.

ఆ కంపార్టుమెంటులో పాసెంజర్లు ఎక్కువగా లేరు ఇద్దరు స్త్రీలు...ఇద్దరూ పాతికయేండ్ల వయసువారు ముగ్గురు నడివయసు మగవాళ్ళు వున్నారు వారిలో ఒకరు నిద్రపోతున్నారు. ఇద్దరు రాజకీయాలు చర్చిస్తున్నారు. 'ఆహా! నాయకులమంటూ ప్రజలను దోస్తున్నారే కానీ, దేశానేమి రక్షిస్తున్నారని' అంటు న్నాడు తలపాగ ధరించిన మనిషి మధ్యమధ్య చుట్టపీల్చుతూ.

పక్కనే కూర్చున్న మరోమనిషి దగ్గుతూ 'దొంగ, దొంగలు, కలిసి యిల్లును దోచినట్లు దేశాన్ని దోస్తున్నారండి.' అంటున్నాడు.

అలాగే ఏదో మాట్లాడుకుంటూ పోతున్నారు.

రైలు పచ్చని పైర్లమధ్య వెళుతూంది.

రైలు ముందుకు వెడుతూంటే, చెట్లు ఒకటొకటె వెనక్కు వెళ్ళిపోతున్నాయి.

ఆ దృశ్యము ఎంత చూసిన చూడాలనిపిస్తుంది. చూసినకొలది సౌందర్యము ఇనుమడిస్తూంటుంది. ప్రకృతిలోని అందాన్ని ఆరాధించ నేర్చిన మానవుడెంత ధన్యజీవి.

నేను ట్రెయిన్‌లో ఎప్పుడు వెళ్ళినా అలా బయటకు చూస్తూ, ప్రకృతిలో నూతనత్వాన్ని ఆస్వాదించే వాడిని.

'కిషోర్‌గారు మంచి రచయిత' అంటూంది ఆ యిద్దరిలో ఒకవనిత.

నేను తక్కున తలత్రిప్పి చూసాను

ఆ గొంతు ఎక్కడనో విన్నట్లు వుంది!

ఆ కంఠములో వేయికోకిలలు మత్తుకూసినధ్వని వినవచ్చింది.!

ఆమె తల ప్రక్కగా త్రిప్పినప్పుడు చూసాను. ఆమెను...ఎక్కడో చూచినట్టు వుంది. ఎవరామె?.. వనజ...ఆమె వనజ. అబ్బ! ఎంతగానో మారిపోయిన వనజ. పదేండ్లక్రితము కాలేజిలో బి. ఎ చదువుతున్న వనజ...నేడు...నేడు కాలము తెచ్చిన మార్పులతో ప్రౌఢత్వాని తెచ్చుకొని మెరుస్తున్న వనజ. వనజ...అంటే...

నేను బి ఎస్సి చదివేరోజులలో వనజ అదేకాలేజిలో బి—ఎ చదువుతూండేది.

వనజ...కాలేజి బ్యూటీగా వుండేది.

వనజ...క్వీన్ అఫ్ బ్యూటీ.

అలలాల మెరిసేకళ్ళు, ముద్దొచ్చే ముక్కు, సన్నని పళ్ళవరుస, పిఱుదలు దాటే శిరోజాలు, చంద్రవదనము... ఇవన్నీ కలసి మూర్తీభవించిన సౌందర్య దేవత...వనజ.

ఆమె అందాన్ని వర్ణించాలను కోవడము, ప్రయత్నించడమూ, కవియొక్క అవివేకాన్ని సూచిస్తాయి. వర్ణనల కందని అపూర్వ, అమోఘ సౌందర్యమూర్తి. అలాంటి స్వప్నసుందరితో నా కథ ముడి పడింది. ఆ పరిచయమే చాలా నూతన రీతిలో జరిగింది. లైబ్రరీలో విశ్వనాథ వారి నవల 'లలితా పట్టణపురాణి' తీసుకొని వస్తున్నాను.

ఆమె అది చూసి. 'ఏమిటీ అది విశ్వనాథవారి నవలాండీ' అంది.

'అవును?' అన్నాను ఆమె పలకరించగానే ఆకాశాని కెగురుతూ.

'లలితా పట్టణపురాణి ! నో నైస్ ! ఆ పుస్తకము కోసమే నేను వస్తున్నాను. మీరు తీసుకుంటున్నారా ?' అంది. ఆమె కన్నులలో నిరాశచ్ఛాయలు కనిపించాయి.

'కావాలంటే మీరు చదివి యివ్వండి. ఆ తర్వాత నేను చదువుతానులే' అన్నాను. ఆడదాన్ని ఆదుకోనడమే ఆనవాయితీ అయి పట్టీ.

ఆమె కనులు ఆనందముతో మెరిసాయి. 'థాంక్స్' అంటూ పుస్తకము తీసుకుంది.

'మీ పేరు...' అంది.

'కిశోర్‌కుమార్. ఫైనల్ బీ. ఎస్సీ' అన్నాను.

'ఐ విల్ గివ్ ఇట్ టుమారో' అంటూ వెళ్ళిపోయింది. మెరుపువలె మెరిసి వెళ్ళిపోయింది,

కాని, నా జీవితములో అది మరపురాని మధుర సంఘటన. నా అదృష్టాన్ని అభినందించాడు శేఖర్.

'ఏ పుస్తకము పుణ్యము చేసుకొందిరా' అన్నాడు మూర్తి.

'బుక్స్ అర్ ది బెస్టు మీడియేటర్స్ బిట్వీన్ లవర్స్' అన్నాడు రావు.

నాలో ఆనందపు పాలవెల్లి పొంగిపోర్లింది.

* * *

అయితే, ఆ పరిచయము పుస్తకము

నాకితృప్తి చాలు

యివ్వగానే ముగిస్తే మీకు ఈ కథ చెప్పవలసిన పని లేదు. ఇక్కడ నుండి అసలు కథ మొదలిడింది. ఆ మరునటి రోజు పుస్తకము తిరిగి యిస్తూ,

'థాంక్యూ వెరిమచ్. చాల బాగుంది నవల. మీరూ చదవండి ' అంది.

'మీరు విశ్వనాథ వారి నవలలు తరచు చదువుతారా' అన్నాను.

'తరచు ఏమిటి! అతని రచనలన్నీ చదివాను. చదువుతాను. అతని చారిత్రాత్మక పుస్తకాలు చాలా ఫైన్‌గ వుంటాయి' అంది.

'అలా, అలా, కనపడినపుడంతా పుస్తక విమర్శనము చేసేది. సాహిత్యమైన మాట్లాడేది. నాకు సాహిత్యమంటే మహా చెడ్డ ప్రేమ అయినందున మా మధ్య

రెండు ధృవాలు

సముద్రాన అలలే నిద్ర
జనియించదు అలజడి
మనిషికి కలమాడనిది
మధురమైన బ్రతుకులేదు !

కాకి అరవులేని సమయాన
కోకిలపాటకు విలువలేదు
పిల్లి యింట్లో దూకినప్పుడే
ఎలుక పరిస్థితి తెలుస్తుంది !

చుక్కలు లేనినాడు గగనాన
నిశికన్య అందం తెలియదు
ఎడారిలో నడుస్తున్నప్పుడే
సిమెంటురోడ్డు గుర్తొస్తుంది

కన్నులు కన్పించ నప్పుడే
దృష్టికోసం ఆవేదన !
విశ్వమంత వ్యాపించిన
పరమాత్మని అన్వేషణ !

అంబలి దొరకని నాడే
ఆహారం కోసం ఆరాటం !
అమృతాన్ని చూసిన క్షణాన
సురల కసురలకు పోరాటం !

మట్టిలోని మాణిక్యం.
బయటకు తీసిన విలువ పెరుగు
చిట్టిడివి సింహరాజు,
గర్జించిన హడలెత్తును !

—గంధం జోయెల్.

స్నేహలత లేచి విరబూసేందు కెక్కటి కాలము పట్టలేదు.

'వీలున్నప్పుడల్లా మా యింటికి రండి' అనేది.

నేను వెళ్ళేవాడిని. వనజ నాన్న కూడ సాహిత్యాభిమాని కావడము మూలాన ముగ్గురము సాహిత్యముపై చర్చిస్తూండేవారము.

మా మధ్య వికసించినది స్నేహలత మాత్రమేనని ప్రేమలత కాదని నేను గ్రహించి యుంటే వనజ నాకు దూరమయ్యేది కాదు.

మా పరిచయము జరగక పూర్వమే వనజపై ప్రగాఢాభిమానము, అంతులేని అనురాగం నా హృదయములో అలముకొని నా ఎదలో వెన్నెలగ వికసిస్తూండేవి.

వనజ నాలో స్నేహితుడుగ మాత్రమే కాక, మూడు సంవత్సరాలనుండి ఆరాధకుడినై, చనువుగల అంతవికారిని కానందున, ఆమె నన్ను ప్రేమిస్తున్నదేమోనని అనుమానము, వెల్లడిచేయలేక బాధపడుతున్నదేమోనని సానుభూతి నాలో ఏర్పడ్డాయి.

'ధైర్యే సాహసే లక్ష్మి' అని ఆమె అభిప్రాయమేమిటో కనుక్కుందామనుకున్నాను.

వనజతో ఏకాంతముగా మాట్లాడే సమయానికి ఎదురు చూస్తూ యున్నాను.

ఆ రోజు వాళ్ళ నాన్న బెంగుళూర్‌కు వెళ్ళాడు. నేను వెళ్ళగానే, వనజ 'హలో కిశోర్. కూర్చో' అంది. సోఫాలలో ఎదురెదురుగా కూర్చున్నాము.

నన్ను ఒక సమస్య వేధిస్తూండడము మూలానా, ఎలా ప్రస్తావిద్దామా అని ఆలోచిస్తూ, అధైర్యపడుతూ, తిరిగి అంతలోనే స్థైర్యము అలవరచుకుంటున్నాను.

వనజ ప్రారంభించింది 'ఈ నవలల్లో చూడండి, హీరో హీరోయిన్ వున్నారు. ఒకరి నొకరు ప్రేమించుకుంటూనే యున్నారు. కానీ, అతని అభిప్రాయమేమిటోనని ఆమె, ఆమె మనస్సెవరికోనని అతను యిలా మనస్సులలో సంఘర్షణ పడుతూ, కాలాన్నంతా కార్చివేస్తారు. ఆ తర్వాత ఆమె వివాహము అన్యునితో జరిగిపోతుంది తండ్రి ప్రోద్బలముతో. అతను విరాగి అయిపోతాడు. ఆమెకూడ దాదాపు అదేస్థితిలో సంసారం చేస్తూం

ఖుంది. ఇలా వారి జీవితాలు బండపాలు కావడానికి కారణమేమిటి' అంది.

'ప్రేమగాధ ప్రస్తావించిందేమిటి' అని నేనాశ్చర్యపోయాను.

ఆమె వదనము అమాయికంగా వుంది. అంతకుమించి తెలుసుకోవాలనే తపన వుంది.

'సమస్య గుర్తుకోవడాన్కి వారిలో లోపించింది ధైర్యసాహసాలు. క్విక్ రియాక్షన్' అన్నాను నేను.

'అంతేనంటారా! విధి కాదంటారా?'

'విధి అని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. వారి జీవితాలలో అలా జరగాలని విధి నిర్దేశించింది' అన్నాను నేను.

నేను విధిని ఎక్కువగా నమ్ముతాను. అయితే పురుషప్రయత్నమును నమ్మనని కాదు. మానవుడు తన శక్తి తీరా కష్టపడి ఆపైన విధికి వదలివేయాలి. విధినే దేవుడంటాను.

నా జీవితాన్ని విధి ఎలా నిర్దేశించిందో చూడాలనుకొన్నాను.

'నేను మిమ్ములను మనసార ప్రేమిస్తున్నాను. మీరు నన్ను ప్రేమిస్తున్నారా' అన్నాను నాలుక కూడదీసుకుంటూ.

ఆమె తక్కువ 'షాక్' తిన్నట్లు చూసింది. ఆమె చూపులలో నాకు కనపడిన సోధనభావము తలచుకుంటే గుండె పిండయిపోతూంది. బహుశా, అది అకాశాని కెగరాలని ప్రయత్నించే అల్పుడిపై చూపిన సానుభూతి కాబోలు.

'సారీ, నాకలాంటి ప్రేమాభిమానాలు తెలియవు' అంది.

అంతటితో ఆపివుంటే బాగుండేది. కానీ, తిరిగి యిలా అంది. 'సాహిత్యసీమలో బంగారు పంటలు పండించి సాహిత్య లక్ష్మికి నైవేద్యముచేసే రచయితను చేబట్టాలని నా ఆశయము' నాలో అప్పటికి రచయిత ప్రవేశించలేదు. అసలా శక్తి వెలువరించలేదు.

ఆ తర్వాత నేను వారి యింటికి వెళ్లడము మానుకొన్నాను. ఆమె స్నేహపూర్వకముగ రమ్మనేది కాని, నే ఫీలయ్యి వెళ్లేవాడిని కాను.


వాళ్ల నాన్న దారిలో కనపడి 'ఏమిటి ఈమధ్య రావడంలేదే' అని పలకరించితే, ఎక్జామినేషన్స్ అనే సాకుతో తప్పుకొనేవాడిని.

అంతే. ఫైనల్ అయిపోగానే స్వగ్రామానికొచ్చాను. ఇప్పుడు గవర్నమెంటు జాబ్ చేస్తున్నాను.

* * *

వనజ ప్రక్కావిడతో కబుర్లాడుతున్నది.

'ఆమె రచయితనే వివాహము చేసు



ఎడమవైపువు పెనెల్లెన్ ద్వీపసుందరి, కుడివైపువు బొమ్మలోని అమ్మాయి మిస్ జెమైకా— ఆమె పేరు బెట్టీ ఏన్ లండన్.] (—నాఫెన్).

ఉందో? లేదా?' అనే అనుమానమూ నన్ను పీడిస్తూ వుంది.

కాస్త వనజతో మాట్లాడలంటే నాకు సిగ్గువేస్తుంది. చిన్నతనమనిపిస్తూంది అందుకే ఆ వారము పత్రికను చూస్తూ కూర్చున్నాను. రాజకీయనాయకులు యింకా కదరుతునే యున్నారు.

వనజ ఏదో చదువుకుంటూంది.

రైలు ఎల్లకూరుస్టేషన్‌వద్ద ఆగింది. ఆ స్టేషన్ అంత హడావిడిగా లేదు. పని లేసి అలసి సొలసిన పల్లెపడుచువలె ఊగుతూంది.

'హలో కిషోర్' అంటూ 'హడావిడిగ వచ్చాడు నా ఫ్రెండ్ శేఖర్.

'రచయిత కిషోరుగారు! మీదర్శన భాగ్యమే కరువాయనే' అన్నాడు ఆయాస ముగ రొప్పుతూ ఆనందాన్ని పుంజుకొని.

శేఖర్‌నా నా అప్తమిత్రుడు. వాణ్ని అకస్మాత్తుగ చూడగానే నాకు చాల సంతోషమయ్యింది.

శేఖర్ అనిన 'రచయిత కిషోర్' వనజ విన్నది కాబోలు. ఆమె అడిగింది శేఖర్‌ను.

'ఏమండి, అతను ప్రఖ్యాత రచయిత కిషోర్‌గారా' అంది.

'అవునండి. నేనూ, వీడూ బి. ట్. కాలేజిలో...' ఆరే, మీరు వనజగారు కదండి' అన్నాడు.

'అవును' అంది ఆశ్చర్యపోతూ.

'మీరు కిషోర్ కదా' అంటూ 'ఏమండి కిషోర్, నన్ను మరచిపోయూరా! రచయిత అయివారటనే' అంది.

'అరే, లేదు, మిమ్మల్ని మరచి పోలేదు. చాలాకాలము తర్వాత కలిసాము కదా గుర్తు వచ్చేందుకు కొంచెముకాలము కావలసొచ్చింది' అన్నాను నేను.

'ఇదుగోనండి. మీరు వ్రాసిన నవల 'మనస్సాక్షి' చదువుతున్నాను. నేను రచయిత కిషోర్‌గారు వీరరో అనుకున్నాను. మీరేనా?...మీరు కాలేజిలో చదివేటప్పుడు రచనలు చేయలేదనుకుంటాను' అంది.

నాకీ తృప్తి చాలు

'నిజమే! అప్పుడు నాలో రచనాశక్తి లేదు. అయితే సాహిత్యమంటే అభిమానముండేది. నా విమర్శనాశక్తికి నాస్నేహితులు మెచ్చు కొనేవారు. వనజ నన్ను తిరస్కరించడముతో వనజ మయమైన నాహృదయము దెబ్బతిన్నది.

నా హృదయము చలించింది.

నా హృదయము స్పందించింది.

నా హృదయము తపించింది.

చలింపుకు భావము, స్పందనకు రసము తపనకు రచనాశక్తి నాలో వుద్భవిల్లింది.

అంతకు ముందే నాలో అజ్ఞాతముగ రచనాశక్తి వుండి వుండాలి.

శోకతప్తుడైన వాల్మీకి నోట ఒక అద్భుతశ్లోకం వెలువడింది.

అలాగే, ఆశాశిఖరాలనుండి జారిన నాలో రచనాశక్తి వుద్భవించింది.


నా రచనలెన్నో వివిధ పత్రికలలో ప్రచురింప బడ్డాయి. నా కీర్తి ఇంటా బయట మార్మోగింది; మార్మోగుతూంది.

'ఏమిటీ ఆలోచిస్తున్నారం'ది వనజ.

'తాని శ్రీమతిని గురించి అయి వుంటుంది' అన్నాడు శేఖర్.

ఫక్కున నవ్వింది వనజ. ఆమె ప్రక్క మన్న ఆవిడకూడ నవ్వుతూంది.

నేను చిలకరి జల్లులాంటివారి నవ్వులకు తేర్కొన్నాను. వనజ యింకా నవ్వుతూంది. అలా నవ్వేటప్పుడు వనజకు బుగ్గలు సొట్టలు పడతాయి. అప్పుడు ఆమె సౌందర్యము యింకా ఇనుమడిస్తుంది.



వనజ మెడలో మంగళసూత్రము మెరుస్తూంది.

'ఏమండి, వనజగారు! మీ రెక్కడ వున్నారు. యిప్పుడు ఎక్కడి కెళుతున్నారు.? నాన్నగారు బాగున్నారా' అన్నాను ప్రశ్నల బాణాలను అంబులపొది నుండి తీస్తూ.

'అబ్బ ఆగండి రచయితగారు! నేను తిరుపతిలో వుంటున్నాను. నా భర్త రచయితకాదు కాని ఒక ఇంజనీరు' అంది.

చివరివాక్యము అనేటప్పుడు ఆమె కనులలో నిరాశ, నీడలు పరచుకొని యుండి యుంటాయని నా అనుమానము.

అంతే! ఆమె యింకా ఏదో మాట్లాడుతూ వున్నది. అదేదో నేను వినలేదు. నా మనస్సు విజయగర్వముతో వూగుతూ వుంది.

నేను రచయిత నయ్యాను. కాని వనజ భర్త రచయిత కాడు. ఆమె ప్రతిజ్ఞ అడ్డదారి పట్టింది బహుశా, వనజ గతించినదానికి బాధపడుతూ వుండాలి. వనజపల్కిన ప్రశంసా వాక్యాలు చాలు! అసమర్థునిగా నిర్ణయించిన వనజే నన్ను పొగడుతూ నీ అభిమాన పాఠకురాలిని అంటూవుంటే నా మనస్సు ఆనంద తరంగాలలో వోలలాడి పోయిందని చెప్పటము అనవసరము.

చాలు, నాకీ తృప్తి చాలు.!

స్త్రీచే మన్నింపబడటము కంటే పురుషునికి కావాలసిన దేమున్నది? అందులో తన్ను తిరస్కరించిన స్త్రీయే ప్రశంసించితే ఆ మానవుని ఆనందానికి హద్దు లేవి?

చాలు! నాకీ తృప్తిచాలు!

'మీరు రచయితనే వివాహము చేసుకోవాలనే అసిధారా వ్రతస్తులై యుండేవారే' అని నేను అనివుంటే వనజ ఏమి జవాబిచ్చేదో నా కిప్పటికీ తెలియదు.

బహుశా, అరుణిమదాల్చిన తన వదనాన్ని సిగ్గుతో ముకుళించి యుండేది.

ప్రశ్నలు

...కె. రామలక్ష్మి...

పి. సి. హెచ్. ఆర్, పోలవరం

కో—ఎడ్యుకేషన్ గురించి మీ అభిప్రాయం ఏమిటి ?

అదే ఉంటే ఈ అమ్మాయిల విపరీతపు పోకడలూ అబ్బాయిల వెకిలి ధోరణులూ ఎప్పుడో తగ్గేవి. జూలో జంతువుల్ని చూడవచ్చినట్టు అబ్బాయిలంతా అమ్మాయిల కాలేజీ గోడలకి గుమ్మాలకీ వేలాడరు. అమ్మాయిలూ అంతా తమనే చూడాలని వస్తున్నారని సిల్లీగా ప్రవర్తించరు. ఒక్క ముక్కలో చెప్పాలంటే—గివ్—అండ్ టేక్ ఉంటుంది—హాయి.

పి. వి. ఎమ్. ఆర్, మునగపాక

రామలక్ష్మిగారూ, ఎలాంటి వాళ్ళని నమ్మాలి ? ఎలాంటివాళ్ళను నమ్మకూడదు ?

చెప్పలేం సార్, పూర్తిగా నమ్మించి మోసంచేయడం సులభం అని తెలిసిన ఈ రోజుల్లో దిగితే గాని లోతు తెలియదన్న నానుడి వమ్ము అయిపోతూంది. దిగినా తెలియదు— మునిగిపోయాక గాని. అంచేత ఎప్పుడూ ఎవరినీ పూర్తిగా నమ్మేయకూడదు. అవసరార్థం నమ్మినట్టు నటించినా తప్పు లేదు.

జి. వి. ఆర్, తెనాలి

మీ 'పెద్దలు మారాలి' ఎక్కడిదాకా వచ్చింది ?

పిక్చరు పూర్తి అయేసరికి నిక్షేపంలా పెద్దలు మారుతారు. వేచి ఉండండి. తినబోతూ రుచులెందుకు?

'ప్రేమ', తిరుపతి

తెనాలిరామలింగ కవి ప్రత్యక్ష పురాణాలూ అద్భుత పురాణాలూ లాంటివి ఏన్నో చెప్పాడని ప్రతీతి. ఆ నకిలీ పురాణాలను గురించి పరిశీలించి పరిశోధించి చెప్తే మాకు చాలా సంతోషం.

ఏం ఆశ? మీ యూనివర్శిటీలో నేనే హాయిగా డాక్టరేటు తెచ్చుకోవచ్చుకదా!

టి. కె. బి. కర్నూలు

మానవుడు మరణించినప్పుడు అతనిని స్వర్గవాసి అంటారేగానీ నరకవాసి అనరెందుచేత ?

ఒకటి: ఈ లోకం ఎలాగా నరకం— వదలి వెళ్ళాడు కదా— అంచేత స్వర్గానికే— అని. రెండు: నిల్— నిసి— బోనమ్ అని— [చనిపోయిన వారిని గురించి చెడు చెప్పవద్దని]— అంచేత చచ్చి తప్పక నరకానికే వెడతాడని తెలిసినా స్వర్గాని కెళ్ళాడనడం!

పి. వి. కె. బాపట్ల

మీరు మీ శ్రీవారిని ఎందుకు మోజాగా పొగుడుతారండీ?

అయ్యో రామా! మొగుడి మీద మోజా ఏ ఆడదాని కుండదు తమ్ముడూ?

టి. ఎస్. ఎమ్ విజయవాడ

స్త్రీ ప్రకృతిలో ఎక్కువగా దేనిని ప్రేమిస్తుంది ?

ఇలా తలంలో స్వర్గధామం లాంటి తన ఇంటిని. అందులో తన వారన్న — పిల్లలనీ, భర్తనీ— తరువాతే ఇతరమైన అందాలు కన్పిస్తాయి—మామూలు స్త్రీకి.

కె. ఆర్. ఆర్. పార్వతీపురం

భూమి బరువెంతో ఊహించకలరా?

ఊహించాను— నేను మోయలేనంత!

'సంచిక 'సంపుటి' అంటే ఏమిటి?

సంచిక పత్రిక సంఖ్య తెలుపుతే— సంపుటి ప్రారంభించి ఎన్ని సంవత్సరాలైనది తెల్పుతుంది.

ఎస్. వి. ఆర్. కె. విడవలూరు

అందంవల్ల ఆకర్షింపబడతామా? ఆకర్షణవల్ల అందంగా కనబడుతుందా ?

చూడగానే ఆకట్టేది అందం. చూస్తూన్న కొలదీ అందంగా కన్పించేది ఆకర్షణ. అంచేత ఆకర్షింపబడితే అందంగా కన్పించడం అతిశయోక్తి కాదు.

బి. ఎల్. ఆర్, సికింద్రాబాదు

మనిషికి పేరు ప్రతిష్ఠ రావాలంటే ఏమి చేయాలండి?

ఒకరిని తన్నినా, తన్నులు తిన్నా—[పబ్లిక్‌గా] పేపరుకి పేరెక్కుతుంది. కాని ప్రతిష్ఠ పెరగదు. ఈ పేరు ప్రతిష్ఠ లన్నవి—వాటి దుంపతెగా, వాటంతటవి కొబ్బరిలో నీళ్ళలాగా కంటికి కనబడకుండా పెరగాలంతే.

బి. ఎన్, నెల్లూరు

కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారిపై మీ అభిప్రాయం తెలుపకలరా రామలక్ష్మిగారూ?

సాహితీపరుల మధ్య ఆయన మేరువు

జి. కె ఎమ్. బేతపూడి

అభ్యుదయవాది లేక కవి అనేవాడు తప్పక మార్క్సిస్టు అయివుండాలని ఒక విప్లవ కవిమిత్రుడు నాతో వాదించాడు. దీనిపై మీ అభిప్రాయం?

విప్లవ కవి మిత్రుడు చెప్పినప్పుడు అవుననడమే ఒంటికి మంచిది!! పోనీ ఆ కవిగారిని మార్క్సిస్టుకి నిర్వచనం కూడా అడిగి చూడండి— వినాలని కుతూహలంగా ఉంది.

పి. వి ఆర్, చేవిళ్ళ

భక్తులు ఆలయంలోకి ప్రవేశిస్తూ ముందుగా భగవంతునికి నమస్కరించక గంట కొడతారెందుకు?

బాగుంది. నాక్ బిఫోర్ యు ఎంటరు— అని కదా సభ్యతా సూత్రం. భగవంతుడైతే మటుకు ఏం చేస్తూ ఉన్నాడో— వార్నింగు యివ్వడం— మర్యాద. అందుకే కాబోలు గంట కొట్టి మరీ ప్రవేశిస్తారు!

ఎస్. ఎన్, అనకాపల్లి

నేను వర్ణాంతర వివాహం చేసుకోదలిచాను దానికి ఆ అమ్మాయి పెద్దలు మా పెద్దలు అంగీకరించడం లేదు. నాకు ఏమి చేయడానికి తోచడంలేదు. మీ సమక్షంలో పెండ్లికి అంగీకరిస్తారా? వస్తాం.

అది లేచి రావడం అవుతుంది. అంత పిరికితనం దేనికి? పెళ్ళాన్ని పోషించకల స్తోమతు వుందనుకుంటే— హాయిగా రిజిస్ట్రారుగారి ముందు పెళ్ళి చేసుకోండి— అది సూటైన దారి.

జె. బి హెచ్. డి. నిజామాబాద్

ఈ లోకంలో ఏదీ శాశ్వతం కాదని తెలిసికూడా ఈ మనుష్యులు పదవుల కోసం, రానివాటికోసం తుచ్ఛమైనపనులు చేసి తృప్తి పొందుతారు. అది వారిలో ఉన్న అజ్ఞానమా ? పదవులపైనున్న వ్యామోహమా?

అజ్ఞానం కాదు. వ్యామోహం కాదు— పదవులు పొందడంలో వున్న సరదా. ఆ పదవులు యిచ్చే అధికారం. అధికారంలో ఉన్నంత కాలం వారనుభవించే ఆనందం. తుచ్ఛమైనవే అయినా అధికారాలు బాగుంటాయి సోదరీ. అశాశ్వతం అని శరీరం మీద వ్యామోహం పోతోందా? కోరికలు కొనసాగించకుండా ఉంటాయా? పిచ్చిగాని!

ఎన్. పి. వింజమూరు

మానవుడు ఎందుకు నాస్తికుడు అవుతాడు ?

అహంభావంచేత. సర్వం తనకి తెలుసుననుకుని తన కతీతమూ అనూహ్యమూ అయిన శక్తి ఇంకోటి ఉందంటే శంకిస్తాడు. లేదని వాదిస్తాడు. పోనీ అది లేదని నిరూపించలేకుండా చీకట్లో కొట్టుమిట్టాడుతాడు. ●



ముగ్గురు మూర్ఖులు

కాదు సుమా! కథ కాదు సుమా

మహేష్

'ఒక మంత్రికి' అని అంటూ మాడామణి చంచల్రావుతో యేదో చెబుతున్నాడు చిదంబరం వెళ్ళేసరికి.

'ఒక మంత్రికి ఒక స్నేహితుడు ఉన్నాడు. అతని యిల్లు మంత్రి బంగళాకు చాలా దగ్గరగా ఉంది. ఏమాత్రం తీరికగా ఉన్నా, మంత్రి రాత్రిపూట ఆ స్నేహితుని యింటికి వెళ్ళి పన్నెండు గంటలవరకూ కబుర్లు చెబుతుండేవాడు. తన బంగళా చాలా దగ్గరగానే ఉంది కాబట్టి మంత్రి ఆ రాత్రి సమయంలో నడిచే తన బంగళాకు వచ్చేవాడు.'

'ఒకనాటి రాత్రి పన్నెండుగంటలవరకు మంత్రి మామూలుగా స్నేహితునితో కబుర్లు చెప్పాడు. తరువాత మంత్రి తన బంగళాకు తిరిగి వెళ్ళిపోదామని అనుకొనేసరికి పెద్ద వర్షం పడడం ప్రారంభించింది. ఆ సమయంలో కారు డ్రైవర్లు యెవరూ లేరు. ఆ పరిస్థితిలో మంత్రి తిరిగి తన బంగళాకు వెళ్ళడం ఒక సమస్య అయింది.'

'ఇంత వర్షంలో తడిసి యింటికి వెళ్ళడం యెందుకు? ఈ రాత్రికి యిక్కడ పడుకో, ఉదయం వెళ్ళవచ్చును' అన్నాడు స్నేహితుడు.

'సరే' అన్నాడు మంత్రి.

'మంత్రి పడుకోవడానికి మేడమీద ఉన్న గది యిద్దామను కొన్నాడు ఆ స్నేహితుడు. ఆ సమయంలో ఆ గదిలో పిల్లలు నిద్రపోతున్నారు. కాబట్టి వాళ్ళను లేపడానికి స్నేహితుడు మేడ మీదకు వెళ్ళాడు. పిల్లల్ని లేపి, యింకో గదిలో పడుకొమ్మని చెప్పి అతను కిందకు వచ్చాడు. అతను తిరిగి వచ్చేసరికి మంత్రి అక్కడ లేడు. మంత్రి యెక్కడకు వెళ్ళాడా? అని ఆ స్నేహితుడు ఆలోచిస్తుండగా మంత్రి వర్షంలో తడుస్తూ బయటనుంచి యింటిలోనికి వచ్చాడు.

'ఇంత వర్షంలో యెక్కడకు వెళ్ళావు? అని ప్రశ్నించాడు స్నేహితుడు.

'ఇంటికి వెళ్ళి యీ నైట్‌డ్రెస్ వేసికొని వచ్చాను' అని సమాధానం యిచ్చాడు. మంత్రివర్యుడు' అని చూడామణి ఒకమంత్రిని గురించి చెప్పాడు.'

'ఇంతేకాదు. ఒకనాడు' అని అంటూ చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'ఒకనాడు యింకొకమంత్రి ఒక ముఖ్యమైన విషయంమీద తన స్నేహితునికి ఉత్తరం వ్రాశాడు. ఆ ఉత్తరాన్ని తనే ఒక కవరులో పెట్టి అంటించి వేశాడు. దానిమీద అడ్రసు రాశాడు.

'స్టాంపులు యెక్కడ ఉన్నాయి? అని బంట్రోతును ప్రశ్నించాడు మంత్రి.

'పియేగారివద్ద ఉన్నాయండి. ఆయన యెక్కడకో బయటకు వెళ్ళారు!

'సరే, అతను రాగానే యిరవైపైసల స్టాంపు యీ కవరుకు అంటించి పోస్టు చెయ్' అని బంట్రోతుతో చెప్పి మంత్రి యెక్కడకో వెళ్ళాడు.

'కొంచెంసేపటికి పియే ఆఫీసుకు వచ్చాడు.

'ఇరవై పైసల స్టాంపులు కావాలి' అని బంట్రోతు పియేను అడిగాడు.

పియే స్టాంపులు డబ్బా చూశాడు. అందులో పదిహేనుపైసల స్టాంపులు, యిరవై అయిదుపైసల స్టాంపులు మాత్రం ఉన్నాయి. అవి యిరవైపైసలు కావు కాబట్టి అతను బంట్రోతుతో యిలాగ అన్నాడు.

'ఇరవైపైసల స్టాంపులు లేవు. నేను

యిప్పుడు పోస్టాఫీసువైపుకే వేరే పని మీద వెడుతున్నాను. నేను తిరిగి వచ్చేటప్పుడు స్టాంపులు తెస్తాను.'

పియే తిరిగి బయటకు వెళ్ళాడు.

పియే బయటకు వెళ్ళిన వెంటనే మంత్రి తిరిగి వచ్చాడు. టేబుల్‌మీది ఉన్న కవరు అతనికి కన్పించింది.

'ఏం ఇంకా యీ కవరు పోస్టు చెయ్య లేదు?' అని అతను బంట్రోతును ప్రశ్నించాడు.

'స్టాంపులు లేవన్నారండి. ఇప్పుడు ఆయన తిరిగి వచ్చేటప్పుడు తెస్తానన్నారు.'

ఏం? మొన్ననేకదా స్టాంపులు తెచ్చారు. స్టాంపుల డబ్బా యిలాగ తీసికొని రా! బంట్రోతు స్టాంపుల డబ్బా తెచ్చి యిచ్చాడు. మంత్రివర్యుడు అందులోని స్టాంపులు కవరుకు అంటించాడు. పోస్టు చేసే నిమిత్తం ఆ కవరును బంట్రోతుకు యిచ్చాడు మంత్రి.

'అంతట్లోకే పియే యిరవై పైసల స్టాంపులను తీసికొని వచ్చాడు' కవరు యేదండి? అని అతను మంత్రిని ప్రశ్నించాడు.

'పోస్టు చెయ్యడానికి పంపించాను'

'స్టాంపులు లేవుకదా! స్టాంపులు కొనమని పంపించారా?'

'అక్కడే ఉందయ్యా తెలివి. సరిగ్గా యిరవై పైసల స్టాంపులు లేనంత మాత్రాన ఊరుకోవడమేనా? ఉన్న స్టాంపులతోనే యిరవై చేసి కవరుకు అంటించాను.' అన్నాడు మంత్రి సగర్వంగా.

అదేమిటి సార్? పదిహేను పైసల స్టాంపులతోను, యిరవై అయిదు పైసల స్టాంపులతోను యిరవై పైసలు చెయ్యడం యెలాగ' అని పియే ఆశ్చర్యపోయి, మంత్రిని ప్రశ్నించాడు.

'హాస్! నీకు యీమాత్రం తెలియదా? అందుకే నువ్వు యిలాగా ఉన్నావు' అన్నట్లుగా మంత్రి పియేవైపు చూసి యిలాగ అన్నాడు.

'రెండు యిరవై అయిదు పైసల స్టాంపులు అంటించి' తరువాత మైనస్ మార్కుపెట్టి, రెండు పదిహేను పైసల స్టాంపులు అంటిస్తే యిరవై కాలేదా?'

అని మంత్రి తన గణితశాస్త్ర పాండిత్యాన్ని వెల్లడించాడు.

'దానికి పియే మాట్లాడలేకపోయాడు' అని చూడామణి మరొక మంత్రిని గురించి చెప్పాడు.

'ఇంతకంటే విచిత్రమైనది యింకొక మంత్రి విషయం. మంత్రుల లీలలు అనంతములు కదా!' అని అంటూ చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.


'ఈ మధ్యను కేంద్రమంత్రి గుల్జారీలాల్‌నందా మారువేషాల్లో తిరిగి దేశంలోని మంచిచెడ్డలను తెల్సుకొంటున్నాడు కదా! అలాగే తానుకూడా మారువేషంలో దేశంలో తిరగాలని ఒక మంత్రికి బుద్ధి పుట్టింది.'

'అందుచేత అతను ఒక్కడూ యే ఆర్భాటం లేకుండా మూడవక్లాసు రైలు పెట్టెలో మద్రాసునుంచి కలకత్తా వెడదామనుకొన్నాడు.

మద్రాసు సెంట్రలుస్టేషనులో కలకత్తా వెళ్ళే ట్రయినులోని మూడవ క్లాసు పెట్టెలో అతను యెక్కాడు. రైలు పెట్టె గుమ్మానికి దగ్గరగా మీద బల్ల మీద తన బెడ్డింగు పరచుకొని మంత్రి పావకాశంగా పడుకొన్నాడు.

'రైలు మద్రాసుస్టేషను వదలిన వెంటనే అతను ఆ పెట్టెలో ఉన్న ప్రయాణీకుల సందర్శి ప్రశ్నించడం ప్రారంభించాడు.

'మీది యే ఊరు? మీరు యేంపని చేస్తుంటారు? మీకు పెళ్ళి అయిందా? పిల్లలు ఉన్నారా? కుటుంబ నియంత్రణని



ముగ్గురు మూర్ఖులు

పోటున్నారా? వెగటా ప్రశ్నలతో మంత్రి ప్రయాణీకుల నందర్నీ హింసించడం ప్రారంభించాడు.

'ప్రయాణీకులు యీ దారుణ హింసా కాండకు భరించలేక పోయారు కొంత మంది ప్రయాణీకులు యీ ప్రశ్నలు వేస్తున్న ఆసామీకి తగిన పాఠం చెప్పాలని అనుకొన్నారు.

కొంతసేపటికి విజయవాడ స్టేషను వచ్చింది. మంత్రివర్యుడు భోజనం కోసం పెట్టెదిగి వెళ్ళాడు. కలకత్తానుంచి మద్రాసు వెడుతున్న ట్రైను ఒకటి అదే సమయంలో విజయవాడ స్టేషనుకు వచ్చింది. అప్పుడు యీ పెట్టెలో ఉన్న ప్రయాణీకులు మంత్రిపుంగవుని బెడ్డింగును తీసికొనివెళ్ళి, మద్రాసు వెడుతున్న ట్రైనులో పెట్టారు.

కొంచెంసేపట్లో మంత్రి మామూలుగా పెట్టెవద్దకు వచ్చాడు. అతనికి తన బెడ్డింగు కన్పించలేదు 'ఇక్కడ ఉండే బెడ్డింగు యేమైంది?' అని అతను అక్కడి ప్రయాణీకులను ప్రశ్నించాడు.

'మీరు ప్రయాణం చేస్తున్నది ఈ ట్రైనుకాదు. అవతల ఉన్న ట్రైనులో మీరు ప్రయాణం చేస్తున్నారు. ఆ ట్రైనుకు చివరనుంచి మూడవ పెట్టెలో మీ బెడ్డింగు ఉంది' అని వారు మంత్రికి సమాధానం యిచ్చారు.

'ఓ! అలాగా!' అని అంటూ మంత్రి అవతల ఉన్న ట్రయినువద్దకు వెళ్ళాడు చివరనుంచి మూడో పెట్లో తన బెడ్డింగు అతనికి కన్పించింది. తను వెళ్ళేసరికి గుమ్మందగ్గర ఉన్న బల్లమీద బెడ్డింగు యెలాగ పరచి ఉందో. యిప్పుడు కూడా బెడ్డింగు అలాగే పరచి ఉంది.

వెంటనే మంత్రివెళ్ళి తన బెడ్డింగు మీద మామూలుగా పడుకొన్నాడు. కొంచెం సేపట్లో ఆ ట్రయిను విజయవాడ స్టేషనునుంచి కదిలింది. తరువాత అతను కిందకు చూశాడు. అన్నీ కొత్తముఖాలే కన్పించాయి.

'మీరు యెక్కడకు వెడుతున్నారు? అని మంత్రి దిగువున ఉన్న ప్రయాణీకుల్లో ఒకర్ని ప్రశ్నించాడు.

'మద్రాసు వెడుతున్నాను' అని ఆ ప్రయాణీకుడు సమాధానం యిచ్చాడు.

అప్పుడు మంత్రి తనలో యిలాగ అనుకొన్నాడు. 'ఆహా! ఏమి శాస్త్రవేత్తలు సాధించిన అభివృద్ధి? ఒకే ట్రయినులో మీద భాగం కలకత్తా వెడుతూ ఉంటే, దిగువభాగం మద్రాసు వెడుతూ ఉన్నది.' అని చూడామణి మరొక మంత్రిని గురించి చెప్పాడు. తరువాత అతను యేదో చెప్పబోతుండగా చంద్రరావు చూడామణి మాటకు అడ్డువచ్చి యిలాగ అన్నాడు.

'నువ్వు చెప్పిన కథలు వినడానికి బాగానే ఉన్నాయి కాని మంత్రులు నువ్వు చెప్పిన మాదిరిగా ప్రవర్తిస్తారని నమ్మడానికి అవకాశం లేదు.'

'ఏం?' అని ప్రశ్నించాడు చూడామణి.

'మంత్రులు అంటే సామాన్యులు కాదు ఎన్నికలు అనే యుద్ధరంగాల్లో కాకలు తీరిన యోధులు మంత్రులు. రోజా మంత్రులు కొన్నిసందర్భాలలో మందమతి కావచ్చును కాని యెన్నో విషయాలను పరిశీలిస్తుంటారు. అందుచేత మంత్రుల విషయంలో నువ్వు చెప్పిన సంఘటనలు జరగడం అసంభవం' అని నిశ్చితంగా తేల్చేశాడు చంద్రరావు.

'నేను చెప్పిన సంఘటనలను గురించి నువ్వు యిలాగ అంటున్నావు కాని మంత్రి దినేష్‌సింగ్ యిదివరకు ఒకసారి అన్న మాటలను నువ్వు గుర్తు చేసికొన్నట్లయితే నీకు యిటువంటి సందేహం రాకపోను.'

'ఇదివరకు దినేష్‌సింగ్ యేమిటి అన్నాడు?' అని చంద్రరావు ప్రశ్నించగా చూడామణి చెప్పడం ప్రారంభించాడు.

'1970 వ సంవత్సరం జూన్ నెల 25 వ తేదీని కేంద్ర మంత్రి వర్గంలో మార్పులు జరిగాయి. అంతవరకు దినేష్‌సింగ్ విదేశ వ్యవహారాల మంత్రిగా ఉన్నాడు. ఈ మార్పుల సందర్భంలో ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ. దినేష్‌సింగ్ వద్ద నుంచి విదేశ వ్యవహారాలశాఖను తీసివేసి ఉక్కు భారీ పరిశ్రమల శాఖను యిచ్చింది. ఈ మార్పుకు తన అసమ్మతి సూచకంగా దినేష్‌సింగ్ మంత్రిపదవికి రాజీనామా యిచ్చివేశాడు.

ఆ సమయంలో కొంతమంది పత్రికా విలేఖరులు దినేష్‌సింగ్‌ను కల్సుకొన్నారు.

'తనకు సంబంధించినంతవరకు తన రాజీనామా ఖాయం' అని దినేష్‌సింగ్ పత్రికా విలేఖరులతో చెప్పాడు.

ఒక పత్రికా విలేఖరి అప్పుడు ఇలాగ ప్రశ్నించాడు.

'మీ రాజీనామాను లిఖితపూర్వకంగా తెలియజేయడం అవసరం కాదా? మీరు రాజీనామా పత్రాన్ని పంపినట్లయితే

డాక్టర్ సలహా

కెలాయిడ్-చికిత్స

కెలాయిడ్ అంటే ఏమిటి? గాయాలు పడి నయం అయిన మచ్చ చర్మం, దానికి సంబంధించిన లోపలిబాగాలు చుట్టుపక్కలకి పాకితే దానిని కెలాయిడ్ అంటారు. ఇది తెల్లజాతివారి కన్నా రంగు నలుపు అయిన వారిలోనే ఎక్కువ కనిపిస్తుంది.

గాయం అంటే ఎటువంటిదయినా కావచ్చు. అది ప్రమాదవశాత్తు పడిన గాయం కావచ్చు, శస్త్ర చికిత్స వల్ల ఏర్పడ్డ గాయం కూడా కావచ్చు.

కెలాయిడ్ అన్నది మొహం మీద, చేతుల మీద కనిపిస్తే అసహ్యంగా ఉండవచ్చు. దానికి చికిత్స ఏమిటి? కొందరికి శస్త్ర చికిత్స గుణం ఇస్తుంది. మరికొందరికి శస్త్ర చికిత్స వల్ల కొత్త కెలాయిడ్ కూడా రావచ్చు..



శస్త్ర చికిత్స కాకుండా కొత్తరకం చికిత్స ఒకటి ఉంది, అది కార్టిసోన్ జాతి మందు ఒకటి. దీనిని మాత్రలలాగా బాగా తిన వచ్చు, లేదా ఇంజక్షన్ లాగా పుచ్చుకొనవచ్చు. కెలాయిడ్ వచ్చిన ఆరు నెలల లోపల ఈ చికిత్స మొదలు పెడితే 95 శాతం దాకా పూర్తి గుణం ఇస్తున్నట్లు పరిశోధనలు తెలుపుతున్నాయి.

కెలాయిడ్ కొంత పాతబడి ఉంటే కూడా ఈ మందు మంచి గుణమే ఇస్తుంది. చికిత్స 25—50 శాతం దాకా బాగా పని చేస్తుందిట.

పయిన చెప్పిన పరిశోధనలు 125 మంది మీద జరిపారు. కెలాయిడ్ మాయం అవటానికి 10 వారాల పయిన పట్టలేదట.

[హెచ్. ఎల్. హెర్మాన్‌సన్]

ప్రధానమంత్రిణి సదరు పత్రాన్ని అధ్యక్షునికి పంపిస్తుంది కదా!'

'దానికి సమాధానంగా దినేష్‌సింగ్ యిలాగ అన్నాడు.

'రాజీనామా చేసేవిధానం (ప్రొసీజరు) నాకు తెలియదు. రాజీనామాను లిఖిత పూర్వకంగా తెలియచేయవలసినట్లయితే, అలాగే చేస్తాను.'

అని చూడామణి దినేష్‌సింగ్ రాజీనామాను గురించి వివరించాడు.

'దినేష్‌సింగ్ అన్నమాటలో తప్పేమిటి ఉంది?' అని చంచలావు ప్రశ్నించగా చూడామణి తిరిగి చెప్పడం ప్రారంభించాడు.

'ఒక పదవికిగాని, ఉద్యోగానికి రాజీనామా యిచ్చినట్లయితే దానిని లిఖిత పూర్వకంగా తెలియజేయాలి' అనే విషయం అతిసామాన్యమైన విషయం. అంత చిన్నవిషయం కూడా తనకు 'తెలియదు' అని మనమంత్రి దినేష్‌సింగ్ పత్రికా విలేఖరులతో అన్నాడు.

ఏ ఆఫీసులో పనిచేసే బంట్రోతుకు అయినా సరే, తను పని మానివేసినా, ఆఖరుకు సెలవుకావాలి. అన్నా దానిని ఉత్తరం మూలంగా తెలియజేయాలి' అనే విషయం తెలిసి ఉంటుంది.

ఇటువంటి చిన్న విషయం కూడా మంత్రి దినేష్‌సింగ్‌కు తెలియదు. ఈ విషయాన్ని అతనే పత్రికా విలేఖరులతో చెప్పాడు.

ఒక ఆఫీసులో బంట్రోతు పనిచేసే అసామీకి ఉండే సామాన్యమైన జ్ఞానం కూడా దినేష్‌సింగ్ మనదేశంలో 1962వ సంవత్సరంనుంచి నేటివరకు మంత్రి పదవిలో ఉన్నాడు. ఇంతటి వ్యవహార జ్ఞాన శూన్యుడు విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు మనదేశానికి 'రబాత్' వంటి అవమానాలు జరగకపోతే సన్మానాలు జరుగుతాయా?

'మంత్రులు అంటే కాకలు తీరిన యోధులు అని నువ్వు యిప్పుడు యేదో అన్నావు కదా! దినేష్‌సింగ్ విషయంలో నువ్వు యేమిటి చెబుతావు' అని చూడామణి ప్రశ్నించగా చంచలావు చెప్పడం ప్రారంభించాడు.

(ఇంకా ఉంది)



అష్టభార్యలతో శ్రీకృష్ణుడు: 'శ్రీకృష్ణవిజయం' చిత్రంలో ఒక దృశ్యం.

చిత్రసమీక్ష:

శ్రీకృష్ణవిజయము

ప్రజలమీద పురాణ కథలు మంచి ప్రభావం చూపుతాయని వేరే చెప్పక్కర్లేదు. అలాంటి చిత్రాలద్వారా ఏ సందేశాన్నయినా అందివ్వడం తేలిక. పురాణాలకి సంబంధించిన కొత్త కథల్ని జనం స్వీకరించలేకపోవడం ఆ కథ వారిని నమ్మించడంమీద ఆధారపడి వుంటుంది. ఈ సత్యంతో ఏకీభవించే నిర్మాత యమ్మెస్ రెడ్డి కౌముదీ బ్యానర్‌మీద 'శ్రీకృష్ణవిజయము' నిర్మించారు.

సర్వాంగ సుందరమైన చిత్ర ప్రబంధంగా రూపొందించిన ఈ చిత్రం శ్రీకృష్ణుడికి సంబంధించిన ఒక సరికొత్త కథని ప్రజల్లోనాటి భక్తిభావాన్ని చాటుతుంది.

సర్వజ్ఞ సింగభూపాలుని 'రత్నపాంచాలి' నుంచి గ్రహించిన మహోదరుని పాత్ర, దానిని మలచిన విధానాన్నిబట్టి నిర్మాత చిత్రనిర్మాణానికి తీసుకున్న శ్రద్ధ, పడిన శ్రమ ద్యోతకమవుతుంది. యస్. వి. రంగారావు ఈ పాత్రని అసమాన ప్రజ్ఞతో పోషించారు అంతేకాదు, వసుంధరపాత్ర ఈ చిత్రానికి గొప్ప ఆకర్షణ. ముగ్ధమోహనమూర్తిగా జయలలిత ఆపాత్రలో ప్రదర్శించిన మనోజ్ఞమైన హావభావాలు ప్రేక్షకుల మనసును ఇట్టే దోచుకుంటాయి. కథనిబట్టి శ్రీకృష్ణునిపాత్ర అయినా—ప్రేక్షకలోకం శ్రీకృష్ణుడుగా ఆరాధించే యన్. టి. రామారావు, ఆ పాత్రలో ద్విగుణీకృతంగా ప్రకాశించారు. శ్రీకృష్ణుడు కథకు జీవం అయినట్టే చిత్రానికి ఎన్. టి. రామారావు ప్రాణం! సత్యభామగా సుస్థిరకీర్తి నార్జించుకున్న జమున అదే పాత్రలో మళ్ళీ కనిపించడం చిత్రానికి హైలైట్! నారదుడుగా కాంతారావు, కుచేలుడుగా మద్దాలి కృష్ణమూర్తి చూపిన నటన అద్వితీయంగావుంది. పౌండ్రక వాసుదేవుని పాత్రలో ఎంతో వెరైటీ వుంది. ఈ పాత్రని పొడిగించి బాగా ప్రతిష్ఠించినట్టయితే చిత్రంలో కొరవడిన వినోదం పుష్కలంగా లభించి వుండేది. ఈ పాత్రలో నాగభూషణం మంచి రిలీఫ్ నందించారు.

భారీ ఎత్తున నిర్మించిన ఈ చిత్రంలో ప్రతి చిన్న పాత్రలోనూ అగ్రతారలే కనిపిస్తారు గనక నటీనటులకు తగిన ప్రాముఖ్యత లేదనుకోవడం పొరపాటు. రామకృష్ణ, పద్మనాభం, సత్యనారాయణ, మిక్కిలినేని, రాజనాల, దేవిక, సంధ్యారాణి, రమాప్రభ మొదలైనవారంతా ఎంతో బాధ్యతాయుతంగా నటించి మెప్పించారు.

రంగుల్లో చిత్రీకరించిన దృశ్యాల్లో హేమమాలిని నృత్యం ఒకటి. ఈ విశేషాకర్షణతోపాటు— పింగళి నాగేంద్రరావు సంభాషణలు, డబ్ల్యు. ఆర్. సుబ్బారావు తాంత్రిక ఛాయాగ్రహణం, గోఖలే కళ, పెండ్యాల సంగీతం చిత్రానికి పెట్టిన ఆభరణాలు!

దర్శక పండితుడు కమలాకర కామేశ్వరరావు కథని రసవత్తరంగా చిత్రీకరించడమేకాక— చాలరోజుల తర్వాత ఒక మంచి పౌరాణిక చిత్రాన్ని చూడగలిగామన్న అనుభూతిని కలిగించారు.

ఆబాలగోపాలన్నీ అలరించగల తియ్యని పద్యాలు, పాటలతో చిత్రీకరించిన 'శ్రీకృష్ణవిజయము' కథ, చిత్రానువాదం రాసిన మల్లెమాల కృషిని అభినందిస్తూ— నిర్మాతగా ఎమ్మెస్‌రెడ్డి అభిరుచిని ప్రేక్షకులు గుర్తించి ప్రోత్సహిస్తారని ఆశించవచ్చు. విజయాకంబైన్స్ పంపిణీదార్లు.

—సీతారాజు

మీకు తెలుసా?

హిందీ నటుడు, గాయకుడు కిశోర్ కుమార్ మద్రాసు నిర్మాత వీరప్ప నిర్మించే చిత్రానికి సంగీత సారధ్యం నెరపడానికి అంగీకరించారు. కిశోర్ బయటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్షన్ చేపట్టడం ఇదే ప్రథమం.

నటుడు హరనాథ్ తమ్ముడు చిరంజీవి చిత్రసంస్థకు అధిపతి. చిత్రం 'పెంకి పిల్ల.'

'మేరానామ్ జోకర్' చిత్రానికి ఢిల్లీ విజ్ఞానభవన్‌లోని ప్రదర్శనకు రు. 2 లక్షలు వసూలు అయిందట.

తమిళనాడు ముఖ్యమంత్రి రెండు రాత్రుల్లో వ్రాసిన 'నానే అరివాళి' నాటకంయొక్క మొదటి ప్రదర్శనకు వసూలయిన లక్షరూపాయలను డి.ఎం.కె. 'ఎలెక్షన్ నిధికి' యివ్వడం జరిగింది.

చిన్న చిత్రాలజోరు

1970 లో విడుదలయిన చిత్రాలు 51. చిన్న హీరోలు నటించిన చిత్రాలు విజయవంతంగా ప్రదర్శింపబడ్డాయి. యువదర్శకులకు మంచిపేరు వచ్చింది. ప్రేక్షకులు జానపదాలంటే విరసించారు. ప్రయివేటుకు నుంచి డిమాండ్ కనిపిస్తూవుంది. వెండితెరకు సంబంధించిన ప్రతి కళాకారుడు బిజీగా వున్నాడు. సాంకేతికంగా మన పరిశ్రమ చాలా అభివృద్ధి చెందింది. 'ధర్మదాత'లో నాగేశ్వరరావు ద్విపాత్రాభినయం ప్రశంసనీయంగా వుంది. 'కోడలుదిద్దిన కాపురం' సామాన్య ప్రేక్షకులను బాగా రంజింపచేసి, వసూళ్లలో సరికొత్త రికార్డును సృష్టించింది. సంవత్సరారంభంలో కనిపించిన పోటీ (విడుదలలో) సంవత్సరాంతంలో సన్నగిల్లింది. 'తల్లితండ్రులు' దర్శకుడు బాబురావుకు, 'సచ్చనిసంసారం'

సినిమా

నిర్దేశకుడు లక్ష్మీదీపక్‌కి, 'పగసాధిస్తా' డైరెక్టరు కుటుంబరావుకు, 'రాజ్‌కోటీ'ని ప్రతిభావంతంగా షూట్ చేసిన కె.ఎస్. ఆర్. దాసుకు పరిశ్రమలో మంచి భవిష్యత్తు కనిపిస్తూవుంది. డ్యాన్సింగ్ అండ్ వాంపిష్‌రోల్స్‌కు అలవాటుపడ్డ విజయలలితను అతిక్లిష్టమైన హీరోయిన్‌పాత్రను 'రాణీరాణి'లో యిచ్చినందుకు, మొదట్లో అందరూ పరిపరి విధాలుగా మాట్లాడినా, ఆ చిత్రంలోని ఆమెనటన్ను చూచిన తర్వాత, ఏకకంఠంతో మెచ్చుకోవడమే గాక, ఆమెకు చాలామంది కథానాయిక భూమికను యివ్వడానికి ముందుకురావడం అభినందనీయం. అలాగే ప్రముఖ నిర్మాత డుక్కిపాటి మధుసూదనరావు మరుగునపడిపోతూన్న ఒక పుత్తను కళాకారుడికి (రమణమూర్తి)తమ చిత్రంలో ఒక ముఖ్యభూమికనివ్వడం ముదావహం. 'మరోప్రపంచం' విజయచంద్రుకు 1971 ఆశాజనకంగా వుంది. చిత్రవిజయానికి



అంతా ఆడవారే 'మిడతంభొట్లు' చిత్రంలో ఒక దృశ్యం.

ఆర్టిస్టుల పాపులారిటీ 10 శాతం మాత్రమే వుపయోగకారిగా వుండగలదని 1970 చిత్రాలు నిరూపించాయి. గత సంవత్సరం అనుభవాన్ని పురస్కరించుకుని, చాలామంది నిర్మాతలు బడ్జెట్ పిక్చర్లను ప్రారంభించే ప్రయత్నాలను చేసుకుంటున్నారు.

కోయజాతి వాళ్ళకి చిక్కిన రామదాసు

పీసస్ స్టూడియోకు వెళ్ళాను. ఫస్టు ఫ్లోర్‌దగ్గర దాదాపు వందమంది కోయజాతి మనుష్యులు నిలబడి వుండడాన్ని చూచాను. ఏమిటబ్బా యీసందడి, ఏమిటి సవ్వడి అని సెట్లోకి అడుగెట్టాను



దసరాబుల్లోడుకోసం వాణిశ్రీ హావభావాలు.



'పెద్దలు మారాలి'లో ఇద్దరు తారలు.

సినిమా

అది ఒక పెద్దగూడెం. ఆ గూడెంలో ఒక కాళికాలయం. ఆదేవి వుగ్రరూపం దాల్చివుండడాన్ని చూచి, నాకే భయం వేసింది. కోయవాళ్ళందరూ ఆనంద పారవశ్యంలో మైమరచి ఆడుతూ, పాడుతూ చేతిలో బాణాలు, కత్తులు ధరించి దేవిముందు నిలబడివున్న ఒక వ్యక్తిని బలియివ్వడానికి రెడీగావున్నట్లు తెలుసుకున్నాను. ఆవ్యక్తి ఎవరు? అతను చేసిన నేరం ఏమిటి? అని తెలియాలిగా. దేవి విగ్రహానికి దగ్గరగా వెళ్ళి చూచాము. 'షాక్' కొట్టినట్టు ఫీలయ్యాను. కారణం అతను మరెవ్వరో కాడు. నాకూ, మీకూ తెలిసిన విలన్ నటుడు రామదాస్.

అతడేం చేసాడో తెలియాలిగా. ఒక ఇనప్పెట్టినిండా వున్నధనాన్ని నగలను దోచి దాచుకుని పిటేనుండి పారిపోతూ, విధివశాత్తు అడవిజాతి వాళ్ళ చేతిలో చిక్కాడట...రామదాసును చూడగానే, అడవి జాతివాళ్ళకు యెక్కడలేని ఆనందం, ఆవేశం వచ్చిందట అమ్మవారి జాతరకు రామదాసును 'బలి' యివ్వడానికి సంసిద్ధులయ్యారు. అడవిజాతివాళ్ళు పాడిన పాట ఎలావుందో మీకు తెలియాలిగా.

"యహో, యహో – ఓ ఓ ఓ
ఊడిల్లు మ్రానిపై కూశింది గోరింక
గోరింక నోట్లోన శిక్కిందిబొద్దింక"
యిదీ పాట.

సరే పాట అయ్యింది. రామదాసును బలియిచ్చారా? లేదా? అని తెలుసుకోవాలి, నాకేం తెలుసు? ఎందుకంటే యిదంతా నిజంగా జరిగింది కాదుగా. 'నమ్మకద్రోహు'లు చిత్రంలో యిలాంటి భయంకర దృశ్యం ఒకటి కనిపిస్తుంది. ఈ దృశ్యం చూస్తేటప్పుడు, మనవాళ్ళ నగుర్పొడిపించే విధంగా, దర్శకుడు కె. వి. ఎస్. కుటుంబరావు, సంజప్ప ఛాయాగ్రహణం సహాయంతో చిత్రీకరించారు. మనోహరబాబు నిర్మించే యీ చిత్రంలో చంద్రకళ కృష్ణ నాయకీ నాయకులు. వినియరిటీ.

* * *

అదే స్టూడియోలోని మూడవ ఫ్లోర్ లోనికి అడుగెట్టాను. సెట్టు బయట శోభన్‌బాబు టిప్‌టాప్‌గా డ్రెస్‌చేసుకుని, సీరియస్‌గా ముఖంపెట్టి రివాల్వింగ్ చేర్‌లో కూర్చుని వుండడాన్ని చూచి, యీ సమయంలో పలకరించడమా, వద్దా అని ఆలోచిస్తున్న నన్ను ఆయనే హలో అంటూ పలకరించడంతో నేను వెళ్ళి కూర్చున్నాను. ఏమిటిసార్, చాలా కోపంగా వున్నారే? అని అడిగాను. ఇప్పుడు అలాంటి సీనులో యాక్టు చెయ్యాలి, అని చెప్తున్న సమయంలో షాట్ రెడీసార్ అనే పిలుపు వచ్చింది. హీరో సెట్లోకి వెళ్ళాడు. నేనూ వెంబడించాను.

సినిమా డైరీ

● ఆడజన్మ నిర్మాత జి వి ఎస్. రాజు నిర్మించే రెండవ చిత్రంలో శోభన్ కథానాయకుడు. సావిత్రి, వాణిశ్రీ ప్రధాన పాత్రధారులు. దర్శకుడు రామచంద్రరావు.

● రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త చిత్రంలో శోభన్‌బాబు నాయకుడు దర్శకత్వం అక్కినేని సంజీవి.

● రవిచిత్రవారి మూడవ చిత్రంయొక్క షూటింగు శారదాస్టుడియోలో జనవరి 2 న ఎన్.టి. రామారావు అధ్వర్యంలో ప్రారంభమైంది. వై. వి. రావ్ నిర్మించే యీ చిత్రానికి కె వి ఎస్. కుటుంబరావు దర్శకుడు.

● అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్‌వారి షూటింగు డిసెంబర్ 31 నుండి జనవరి 9 వరకు హైదరాబాదు సారధిలో జరిగింది దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించే యీ చిత్రానికి వి. మధుసూదనరావు దర్శకుడు.

● భానూ మూవీస్ మాతృప్రేమ షూటింగు ఏ. వి ఎం. లో డిసెంబర్ 23 నుండి 31 వరకు జరిగింది. సావిత్రి, శోభన్, ప్రభాకరరెడ్డి, రాజబాబు, సి. హెచ్ నారాయణరావు, చంద్రకళ పాల్గొన్న దృశ్యాలను దర్శకుడు మాధవరావు చిత్రీకరించారు

● నవభారత్ మూవీస్ వారి రెండవ పాట రికార్డింగ్ జెమినీలో జనవరి 1 న చలపతిరావు సారధ్యంలో జరిగింది ఘంటసాల పాడారు. నాగేశ్వరరావు హీరో, తాతినేని రామారావు దర్శకుడు.

విజయనిర్మల చెంప ఛెళ్ మనింది

తెల్లరంగు బనారస్ చీరె, ఆ చీరెకు మరింత అందాన్ని యిచ్చే నల్లరంగు జాకెట్టు ధరించిన ఒక సుందరాంగి, వయ్యారంగా వీణమీటుతూ, కోయిలలాగా పాడుతూ వుండింది. ఆమె యెవరో కాదు. మీ అభిమాననటి విజయనిర్మలే! ఆమె పాట చాలా బాగావుండడంవల్ల, ఒక సంగీత ప్రియుడు కాబోలు ఆమెకు అల్లంతదూరంలో నిలబడి తల పంకిస్తున్నాడు. నేనూ ఆమె పాటలో లీనమై వింటున్నాను. శోభన్‌బాబు టక్‌టక్ మంటూ స్పీడుగా వచ్చాడు. విజయనిర్మల చేతిలో వున్న వీణను విరగ్గొట్టాడు ఆమె



'నిండు దంపతులు'లో గుమ్మడి.

తుళ్ళిపడింది. ఆమెకు సంజాయిషీ చెప్పుకునే అవకాశం యివ్వనీకుండా ఆమె రెండుచెంపలు కందిపోయేలా శోభన్ ప్రవర్తించాడు. విజయనిర్మల ఏడుస్తూ లోపలికి వెళ్ళింది. 'కట్' అన్నారు దర్శకుడు చంద్రశేఖర్‌రెడ్డి. ఈ సన్నివేశం చూస్తే హృదయం స్పందిస్తుంది. సుఖదేవ్ కెమెరా బ్రిలియంట్‌గా పని చేసింది. విజయనిర్మల, శోభన్ అతి సహజంగా నటించడంవల్ల, సన్నివేశానికి బలం చేకూరింది. పి. చిన్నపరెడ్డి ఎం. ఏస్. పి. నిర్మించే 'విచిత్ర దాంపత్యం'లో హృదయాన్ని కదలించే సన్నివేశాలు ఒకటా రెండా వ్రాయడానికి,



'శిలాడీ సింగన్న'లో ఒక దండన దృశ్యంలాగా కనిపిస్తుంది!
వాణిశ్రీ, హరనాథ్, రాజబాబులని చూడవచ్చు.

మంచిమాతకు మహామంచి సంగీతతో.

సినిమా

పీవవ్‌నుండి జెమినీకి వెళ్ళాము. అక్కడ తెలుగుచిత్రాల షూటింగు ఏదీలేదని తెలియడంతో, మరో స్టుడియోకి వెళ్దామని రికార్డింగ్ థియేటర్ మీదుగా వెళ్ళబోతుంటే, థియేటరు ద్వారంవద్ద పి. ఎస్. ప్రకాశరావు, పూర్ణచంద్రరావు కనిపించారు. ఓహో రికార్డింగ్ వుందేమో అనుకుని, లోపలికి వెళ్ళాను. నా వూహ నిజమైంది. సంగీత దర్శకుడు చలపతిరావు బ్లాకలర్‌సూట్‌లో కనిపించారు నిర్మాత పి. వి. సుబ్బారావు చేతిలోవున్న ఫైల్ తిరగేస్తూ వున్నారు. గాయకుడు ఘంటసాల మైక్ ముందు నిలబడి గంభీరంగా పాడుతూ వున్నారు. దర్శకుడు తాతినేని రామారావు కవి నారాయణరెడ్డి తలలూపుతున్నారు. వారేగాదు— ఆపాట వింటే మీరూ అలాగే చేస్తారు. పాటను నారాయణరెడ్డి ఎంత బాగా వ్రాసారో, అంతకు రెట్టింపుగా చలపతిరావు ఆ పాటకు ట్యూన్ చేసారు. అంత మంచి పాట ఏ చిత్రంలో వినిపిస్తుందో మీకు చెప్పకపోతే ఎలా?

''కలసి మెలసి బ్రతికిననాడే
కష్టాలే తొలగును తీరా
వల్లెసీమ చల్లగవుంటే
ప్రపంచమే నీదను లేరా'

ఈ పాట నవభారత్ మూవీస్ వారి ప్రొడక్షన్ నెం 1 లో వినిపిస్తుంది. పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావులు నిర్మించనున్న యీ చిత్రం యొక్క షూటింగు యీ సంచిక మీచేతిలో వున్నరోజున హైద్రాబాదు సారథిలో ప్రారంభమవుతుంది తాతినేని రామారావు దర్శకత్వాన్ని, చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని నిర్వహిస్తున్న యీ చిత్రానికి గొల్లపూడి కథకును, ముఖ్యభూమికలను నాగేశ్వరరావు, పద్మనాభం, సత్యనారాయణ, ధూళిపాళ, సావిత్రి, కాంచన, రాజశ్రీ, లలిత ధరిస్తున్నారు, లక్ష్మీఫిలింస్ విడుదల.

* * *

జెమినీలో రికార్డింగ్ విన్నతర్వాత ప్రసాద్‌కు బయల్దేరాము. అక్కడ 'కూతురే కోడలు' షూటింగును చూచాము అది ఒక బంగళా. అందులో ఒక పెద్దరూము. ఆ రూములో రావికొండలరావు అటు యిటు పచార్లు చేస్తూవుంటాడు. గీతాంజలి యేడుస్తూ, ఆయనతో యేదో మొరపెట్టుకుంటూ వుంటుంది. ఆయన ఆమె కన్నీళ్ళను తుడిచి వోదారుస్తున్నాడు. గీతాంజలి ఎందుకు ఏడ్చింది?




నృత్యం 'రాజకోట రహస్యం'లో జ్యోతిలక్ష్మి చేస్తున్నది.

కొండలరావు ఏమని చెప్తాడు? అని తెలియాలిగా. దర్శకుడు లక్ష్మీదీపక్‌ను సంప్రదించాను. ఏమిటిసార్ యీసీన్? అని అడిగాను. గీతాంజలిని ప్రేమించి పెండ్లి చేసుకున్న రామ్మోహన్, ఆమెను పుట్టింటికి పంపించాడు. తండ్రి రావి కొండలరావు; 'అల్లుడికి నచ్చచెప్పి, కూతురు కాపురాన్ని నిలబెట్టడానికి ప్రయత్నించడానికి పూనుకుంటున్నాడు—' యిదీ సీన్ అని చెప్పాడు డైరెక్టర్ దీపక్. థాంక్యూసార్ అని చెప్పి వస్తుంటే, నిర్మాతల్లో ఒకరయిన అట్లూరి పూర్ణ చంద్రరావు యెదురుబడ్డారు. 'మీ టైటిల్ చాలా విచిత్రంగావుంది. చాలామంది టైటిల్ తమాషాగావుందని అంటున్నారు' అని చెప్పి వచ్చాను. పూర్ణా ఆర్ట్ పిక్చర్స్ నిర్మిస్తున్న 'కూతురే కోడలు' చిత్రంలో విజయలలిత, శోభన్‌బాబులు నాయకీనాయకులు. నవయుగ విడుదలచేసే యీ చిత్రాన్ని పూర్ణచంద్రరావు అండ్ చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు.

జయశ్రీ క్లబ్ డాన్స్

ప్రసాద్‌నుండి శారదాకు వెళ్లాను అది ఒక బ్రహ్మాండమైన క్లబ్బు. అక్కడ కనిపించిన వ్యక్తులందరూ అజానుబాహులు మాత్రమేగాక భయంకరాకృతి కలిగిన వాళ్లుగా కనిపించారు. వాళ్లను చూస్తే బాగా మధువును సేవించినట్లు కనిపించింది. ప్రతివ్యక్తికి వెయ్యి కళ్లు వున్నట్టు వాళ్ల చూపులనుబట్టి వూహించవచ్చు. వాళ్లను ఖుషీ చెయ్యడానికోసం బొంబాయినుండి ఒక అందగత్తె వచ్చింది. ఆమె చూపుల్లో కైపు, ఆమె అవయవాల్లో సొంపు, ఆమె ఆటలో వూపు ఆ దృశ్యకాయులను చిత్తుచేసింది. వాళ్ల మత్తు వదలిపోయింది. ఆమె పేరు జయశ్రీ. ఆమె పాడిన పాటకూడా చెపుతున్నాను.

'కనుగీటి రమ్మంటే అంతనులువుగ
వస్తానా;
పొగసంత యిమ్మంటే అంత తేరగ
యిస్తానా
మనసైతె వస్తానోయ్, మజాలు
తెస్తానోయ్!'



'జీవితచక్రం'లో నాగయ్య, వాణిశ్రీ, రావికొండలరావు.


ఈ పాటను ఆరుద్ర వ్రాశారు. నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కె. వి. వి.
ఇదంతా రవి చిత్రవారి 'శభాష్‌రాణి' కుటుంబరావు డైరెక్టు చేస్తున్నారు
చిత్రంలో జరిగింది. వై. వి. రావ్ నాయికగా విజయలలిత నటిస్తున్నది.



'నమ్మక ద్రోహులు'లో చంద్రకళ.

జమున నటించిన పై సన్నివేశాన్ని కె. ప్రత్యగాత్మ యిటీవల సారథి స్టూడియోలో చిత్రీకరించారు జి. రాధాకృష్ణమూర్తి నిర్మించే యీ చిత్రంలో గుమ్మడి, సూర్యకాంతం, రమణారెడ్డి, రాజబాబు, జయకుమారి, రావికొండలరావు ముఖ్య పాత్రధారులు.

—శ్రీనివాస్ ●




'మట్టిలో మాణిక్యం'లో జమున, చలం.

సినిమా

అక్కినేని తొందరపాటు

'ఆహా ఏ మందము
ఓహో ఏ చందము
ఏ తీయని పెదవుల తొణికే
మధువులు నావే'... అంటూ నిషాలో వున్న ఒక ధనిక యువకుడు హుషారుగా తన భవంతిలో చీకూ, చింత లేకుండా పాడుతున్న సమయంలో, అతగాడి చిన్ననాటి స్నేహితురాలు అక్కడికి వస్తుంది. ఆమెను చూడగానే ఆ యువకునికి ఆవేశం, మోహం, పెల్లుబికింది. ఆమె హస్తాన్ని స్పర్శించాడు. ఆమె ఆశ్చర్యపడింది. ఛెళ్ ఛెళ్ మని ఆ యువకుని చెంపను వాయించింది. అబ్బాయిగారి మత్తు దిగింది. తను చేసినది తప్పు అని ఆ యువకుడు పశ్చాత్తాప పడ్డాడా? లేదా? ఈ ప్రశ్నకు సమాధానం దొరకాలంటే విశ్వభారతి ప్రొడక్షన్స్‌వారి చిత్రం విడుదల కావలసిందే. నిషాలోని హుషారైన అబ్బాయిగా అక్కినేని, ఆవేశంలో చెంపవాయించిన అమ్మాయిగా



బాలయ్య, చంద్రమోహన్‌లు—'నిండు దంపతులు' చిత్రంలో.

అవీ.. ఇవీ!



కుమారి నాగమురేఖ

కళారాధన

కళారాధన (వెరైటీ డాన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పార్టీ) తరఫున కుమారి నాగమురేఖ, విజయలక్ష్మి, మద్రాసులో ఒక నృత్యప్రదర్శన ఇచ్చారు. ఉజ్వల భవిష్యత్తుగల ఈ చిరంజీవుల నృత్యం ప్రేక్షకులను బాగా రంజింపజేసింది.

(ఎ. వి) ●

పిల్లలరేడియో కథలు, వ్యాసాలు:

రచన: శ్రీ వి. వి. ఎల్. నరసింహారావు. చందమామ సైజు 60 పేజీలు. వెల: రూ. 2—50. ప్రతులకు: భారతీప్రచురణలు, గిరింపేట, చిత్తూరు.

ఈనాడు విద్యాబోధన జరిగేది బడిలో కాదు, బడి బయట. ఈ ఉద్యమంలో ప్రత్యేకత చూపుతున్నది రేడియో సంస్థ. అప్పటప్పట రేడియో ప్రసారితమయిన ఈ కథలూ వ్యాసాలూ పుస్తకంగా రావటం ఎంతైనా ఉపయోగకరం.

వయసుని బట్టి పిల్లలూ పెద్దలూ అని నిర్ణయించడం కష్టం. లోకజ్ఞానం, భాషాజ్ఞానం తక్కువగా ఉండే పెద్దలూ వున్నారు, మానసికంగా వారిని మించి హెచ్చు స్థాయిలో పిల్లలూ వున్నారు. కనుక, రచనలు వారివారికి అనుగుణంగా ఉండాలి.

కథలంటే పిల్లలు చెవి కోసుకోవటం సహజం. అయితే కథలు వినటానికి పెద్దలూ చిన్నవాళ్లవుతారు. అంటే, అదంతా చెప్పే తీరులో వుంది. ఎంత పెద్ద విషయమైనా ఆసక్తి కలిగించాలి, ఆకర్షించాలి. అదే నేర్పు, అదే కళ. అయితే, అటువంటి రచన చేయడం అందరికీ సాధ్యంకాదు. సామెతలు తీసుకుని కథలుగా అల్లడంలో ఈ రచయిత చాలా వరకు నిపుణత చూపించారు.

వయస్సు తేడా ఎలా వున్నా, కొద్దిపాటిలో అందుకోగలవి ఈ కథలు. అంతవరకు బాగుంది. వాటికి తోడు, పిల్లలకు అతీతమైన ఉదాత్త విషయాలు ఇందులో వ్యాసాలు. రెండింటికీ జత కుదరటం లేదు. వేటికవి విడివిడిగా సంపుటీకరిస్తేనే వాటి అందం.

ఈ సంపుటి గురించి బాలబంధు శ్రీ బి. వి. నరసింహారావుగారిచ్చిన అభిప్రాయం రేడియో రచనలు చేసేవారికి చక్కటి కనువిప్పు.

వనిత

(మహిళల అభ్యుదయ సాహిత్యం)

శ్రీమతి గాడిచర్ల సుబ్బాయమ్మ. 180 పేజీలు. ముచ్చటయిన ముఖచిత్రం. వెల: రు. 3—25లు. ప్రతులకు: రచయిత్రి పేర C/o స్త్రీసేవామందిరం, 68 బజుల్లా రోడ్డు, త్యాగరాయనగరు, మద్రాసు—17.

పురాణ కాలమందే కానీండి, వర్తమాన కాలమందే కానీండి— స్త్రీ ఆధిక్యత ఎప్పుడూ ఉన్నతమయినదే. సంసార జీవితంలో స్త్రీపాత్ర ఎంత ప్రధానమైంది? గృహలక్ష్మి అయిన స్త్రీ నిర్వహించినప్పుడే సంసారం స్వర్గతుల్యమవుతుంది. లేకుంటే అది నరకమే.

అటువంటి జీవితంలో వివాహం అతి పవిత్రమయింది, అగ్నిపరీక్ష లాంటిది. కట్నాల సమస్య అతి కంటకంగా వుంటున్న ఈ కాలంలో దీనికి నివారణోపాయం ప్రేమ వివాహమే. మాట, పాట— వడత, నేర్పు చక్కగా వుంటే స్త్రీ ఇట్టే పురుషుణ్ణి ఆకర్షిస్తుంది. ఆ దంపతుల మధ్య ప్రేమానుబంధం గాఢంగా వృద్ధి పొందుతుంది.

స్త్రీ ఎంతటి విద్యావతి అయినా ఈనాడు ఇహ సౌఖ్యాలను పొందలేకపోవటానికి కారణాలు అనేకం. అన్నింటి కంటె మొదట ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆ తరవాత రుచికరమైన వంటలూ

పుస్తకాలు

రకరకాల పదార్థాలు స్వయంగా తయారు చేసుకోవాలి. అప్పుడే స్త్రీలూ, వారి బిడ్డలూ సుఖసంతోషాలతో ఉండగల్గుతారు.

ఇప్పుడీ పుస్తకంలో—స్త్రీల ఇహ, పర సౌఖ్యాలకి అత్యవసరమైన సదుపాయాలను గురించి, వివాహం,— పిల్లల పెంపకం— వంటా వార్పూ—ఊరగాయలు—పిండి వంటకాలు—అన్నింటినీ మించి నిత్యావసరమైన గృహవైద్యం గురించి శ్రీమతి సుబ్బాయమ్మగారు నిపుణంగా, సహేతుకంగా, అనుభవపూర్వంగా

మధ్యంతరఎన్నికల్లో సినిమా తారల పోటీ

మధ్యంతర ఎన్నికలు వస్తున్నాయి. అఖిల భారత చలన చిత్రరంగం నుంచి యీసారి చాలామంది అగ్రశ్రేణి తారలు పోటీచేయనున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

ఈ మధ్య ఇంపా [ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్స్ అసోషియేషన్] అధ్యక్షుడు ఐ. ఎస్. జోహార్, ఒక ప్రకటన చేశారు. సినిమా పరిశ్రమనుంచి తారలు, నిర్మాతలు మొత్తం వందమంది దాకా రానున్న ఎన్నికల్లో పోటీచేయగలరని ఆ ప్రకటన సారాంశం.

ఇక్కడ దక్షిణాదిన కూడా సినిమా తారలు ఎన్నికల్లో పోటీ చేయబోతున్నారని రాజకీయ వాదులు తదితరులు రోజూ హడావుడి చేస్తూనే ఉన్నారు. బెంగుళూరులో కిందటి వారం ప్రసిద్ధనటి బి. సరోజాదేవి పత్రికా గోష్ఠిలో ఎన్నికల్లో తాను పాల్గొనదలచినట్లు వెల్లడి చేశారు. మైసూరు నియోజక వర్గంనుంచి పోటీచేసే ఆలోచన తనకు కలదని, ఇందుకు తనను చాలామంది ప్రోత్సహించారని ఆ



బి. సరోజాదేవి

గోష్ఠిలో ఆమె చెప్పారు. అంతే కాదు. అయితే తాను పోటీచేయదలుచుకున్నది ఆలోచనలో వున్నదనీ, ఇంకా తానొక నిర్ణయాన్ని గైకొనలేదని కూడా ఆమె స్పష్టపరచినట్లు తమిళ దినపత్రిక దినతంతి ప్రచురించింది.

ఎన్నికల్లో పాల్గొంటే ఏపార్టీ తరపున పోటీ చేయబోయేదీ— శ్రీమతి సరోజాదేవి ఆగోష్ఠిలో వెల్లడి చేయలేదు. బహుశా పోటీ చేస్తే ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఆమె నిలబడవచ్చును. పాత కాంగ్రెసు తరపున ప్రఖ్యాత నటుడు శ్రీ శివాజీగణేశన్ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తారనే వార్తలు మద్రాసు నగరంలో అనునిత్యం వినిపిస్తోంది. ఎం. జి. ఆర్. సరేసరి! ఆయన డి. ఎం. కె. తరపున ఎలాగూ పోటీ చేస్తారు.

పోతే తెలుగు చలన చిత్రసీమకు సంబంధించినంతవరకు— కొత్తగా పద్మశ్రీ యన్. టి. రామారావు గారి పేరు వినబడుతోంది. ఆయన యీ మధ్యంతర ఎన్నికల్లో పోటీ చేస్తారనే వదంతులు ఊరంతా వినిపిస్తున్నాయి. అధికార పూర్వకమైన ప్రకటన— ఈ విషయం మీద ఆయనవుంచి ఏదీ వెలువడలేదు. జగ్గయ్యగారు మళ్లీ నిలబడతారు.

ప్రజల్లో— యీరోజు సినిమా తారలంటే అంతులేని గ్లామర్ ఉన్నది. పేర్లు మోసిన అగ్రతారలు యీ ఎన్నికల్లో నిలబడితే ఎదుటివాండ్ల డిపాజిట్లు గల్లంతు అవుతాయని కొందరు అనుకుంటున్న ధోరణిలో నిజం లేకపోలేదు. ఎవర్ని ఏ నియోజక వర్గంలో నిలబెడితే— ఎదుటివాళ్లు ఎలా దెబ్బ తింటారని చెప్పుకుంటూ ఊహాగానాలు చేస్తూ ముచ్చట పడుతున్నారు.

రామారావు, నాగేశ్వరరావు, జగ్గయ్య, జమున, జయలలిత, వాణిశ్రీ, కాంచన, జానకి, విజయలలిత, జ్యోతిలక్ష్మి మొదలైనవారు— అంతా ఏ స్థలంలో నియోజకవర్గంలోనూ నిలబడితే ఎదుటి అభ్యర్థులు ఏమవుతారన్నది నిజంగా అనుమానాస్పదమే మరి.

—మోహన్ కుమార్

పుస్తకాలు

వివరించారు. అవసరాన్ని బట్టి ఇవన్నీ చేసి చూస్తే, ఎవరికి వారు స్వయంగానే ప్రజ్ఞ సంపాదించవచ్చు. ముఖ్యంగా, గృహవైద్యం అవలంబించటం వల్ల డాక్టర్ బిల్సు తగ్గి, ఎంతో ఆదా అవుతుందనటం అక్షరాలా నిజం.

పీఠికలో శ్రీమతి గిడుగు లక్ష్మీకాంతమ్మ గారన్నట్లు, ఈ పుస్తకం ఇంటింటా వెలసి, గృహిణీమణులకు ప్రతినిత్యమూ ఉపకరించే రెఫరెన్సు బుక్ కావాలని ఆశిద్దాం.

వాడిన మల్లెలు :

[శ్రీ పోడుం జయరామ్. 80 పేజీలు, రూ. 2/- ప్రచురణ: నవసాహితి పబ్లికేషన్స్, ప్రొద్దుటూరు, కడపజిల్లా.]

పదునైన పసందయిన, పదమూడు కథలు అచ్చమైన తెలుగు కదలు. ప్రతి కథా సంఘంమీద ఒక బలమైన గాటు పెడుతుంది. ఇవి జీవితానికి అత్యంత సన్నిహితమైనవి. చివరకు ఏమి జరుగుతుందా అనే కుతూహలం పాఠకుడి ఆలోచనను రెచ్చగొట్టుతాయి. చిత్రమైన సంఘటనా, ముచ్చటయిన వస్తైన్నా, ప్రతికథలోనూ చూస్తాం. 'కథకుడి కథ' ముగింపు సడన్‌బ్రేక్ వేసినట్టని పిస్తుంది. గానుగెద్దు జీవితమూ అలానే.

కొద్దిపాటి కృషితోనే ఈ యువ కథకుడు మంచిపేరు సంపాదించుకోగలిగాడు. ఆధునిక తెలుగు సాహిత్యంలో నన్ను ముగ్ధుణ్ని చేసిన కథలు చాలా వున్నాయి. వాటిలో ఇది ఇతని రచనా విధానానికి మచ్చుతునక. చెదపురుగు ఒకటి —అంటూ శ్రీ కుటుంబరావు కితాబు యివ్వటం గొప్పవిషయం. కొడవటిగంటి ప్రస్తావన ఈ పదమూడు కదల ప్రశస్తినీ వెల్లడించడంతోటు, కథకులకు కావలసిన చిట్కాలను కూడా అందిస్తోంది.

సృష్టిలో తీయనిది (కథాసంకలనం)

శ్రీ వాకాటి పాండురంగరావ్. 160 పేజీలు, రూ.౩ ప్రతులకు: విజయాబుక్స్, మొగల్రాజపురం, విజయవాడ—2.

కథా రచనలో కొత్త టెక్నిక్ చూపిన పాత కథకుడు పాండురంగరావు. చెయి తిరిగిన రచయిత. సరికొత్త మలుపులు చూపే ఆయన కథానికలను ఒక దశాబ్దం నుంచీ ప్రఖ్యాత పత్రికల్లో చదివి ఆనందిస్తున్నాము. ఇప్పుడిందులో ఎన్నికయిన ఏడు కథలు పుస్తకంగా వచ్చాయి.

చివర వచ్చిన సృష్టిలో తీయనిధి—కథ కాదు, స్నేహబంధాన్ని రమణీయంగా రూపొందించిన 60 పేజీల నవలిక: హృదయాన్ని కరిగించే చక్కటి ఫీలింగ్సు, తొలినుండీ తుది వరకూ ఆకట్టుతాయి. ప్రతి ఘట్టంలోనూ సైకొలాజికల్ మెరుపులు జిగాల్‌మని తగుల్తాయి.

లోగడ ఎమెస్కో ప్రచురణగా వచ్చిన వీరి అపరాజితలో లాగానే ఇందులోనూ రావుగారు కొత్తవిధానం అవలంభించారు—ప్రతి కథ ఆరంభంలోనూ ఆ కథ రచనకు కారకమైన సందర్భాన్ని ఒక చిన్న కథగా యివ్వటం.

సంపుటికి మొదట్లో ఇదీ పరిస్థితి అనే ప్రస్తావిక ఉంది. ఇందులో పాత— కొత్త కథకుల దివాంద్ను, పిల్లి మొగలు, పోటీ బహుమతుల ఆదరణ, అకాడమీల నిర్వహణ, మొదలైన రాజకీయ ధోరణులు చక్కగా వెల్లడి అవుతున్నాయి.

—శివకుమారి

ఉపనిషత్కథలు

రచయిత: శ్రీ శ్రీధరబాబు. పాకెట్ సైజు 140 పుటలు. వెల 2 రూ. ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

ఎమెస్కో గ్రంథ ప్రకాశకులు పాకెట్ సైజులో ప్రచురిస్తున్న పుస్తకాలలో ఇది ఒకటి. ప్రకాశకులు ఈ సైజులో నవలలూ, నాటకాలు, కథలు, వ్యాసాలు, ఇతరములూ కూడా ప్రకటిస్తూ విభిన్న రుచులు కల పాఠకులకు అందరికీ సంతృప్తి కలిగిస్తున్నారు. వారు వైదిక వాఙ్మయాన్ని చిన్నచూపు చూడకుండా— అందలి అమూల్య విషయాలను ఆంధ్రులందరికీ అందజేయ్యడం హర్షించతగ్గది. ఈ ఉపనిషత్కథలు అమూల్యమైన గ్రంథం. కథారూపంగా ఉపనిషత్తులలోని సారాన్ని గ్రహించడానికి ఇది ఎంతో ఉపకరిస్తుంది.

ఉపనిషత్కథలు ఇదివరలో ప్రకటింపబడకపోలేదు. అయినా—అవి నేటి కాలంవారి అభిరుచులకు అనుగుణంగా వాడుక భాషలో లేవు. రచన చదవడానికి విసుగు కలిగించే రీతిని కనబడుతుంది. అట్టి పుస్తకాలయినా ఇప్పుడు కావాలంటే దొరకవు.

పారమార్థిక దృష్టి తగ్గిపోయి జీవితం యాంత్రికంగా గడుస్తున్న యీ కాలంలో సింహావలోకనం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఈ విషయాన్ని గ్రహించే సామాన్యులు కూడా దృష్టిని వెనుకకు మరలిస్తున్నారు. ఇలాటప్పుడు ఇటువంటి పుస్తకాలు పాఠకుల హృదయాలను సున్నితంగా ఆత్మవిజ్ఞానం వైపు మళ్లించ గలుగుతాయి.

శ్రీ శ్రీధరబాబు తత్వ శాస్త్రంలో ఆరితేరిన విద్వాంసులు. ఆంగ్ల సాహిత్యంతోపాటు ఆంధ్రంలోనూ గట్టి కృషి చేశారు. వీరు ఉపనిషత్తులలో కానవచ్చే చక్కని కథలను సరళమైన భాషలో తెలిగించి ఇందు ఇరవై అయిదింటిని ఇస్తున్నారు. వీటిలో హ్రస్వాలూ, దీర్ఘాలూ కూడా ఉన్నవి. దీర్ఘాలు విసుగును కల్గించవు., హ్రస్వాల్లో ఆకర్షణా లోపించలేదు. వీటిలో కొన్ని యిదివరలో ప్రభ వీక్లీలో ప్రకటితాలయినవట!

తాము ప్రకటించడం మూలంగా పుస్తకాలకు విలువలు చేకూరుస్తున్న శేషాచలం కంపెనీవారు ముచ్చటగా దీన్ని ముద్రింపించి ప్రకటించడం ఎంతో ముదావహం.

పారిజాతాపహరణము

ముక్కుతిమ్మనార్య విరచితము. పాకెట్ సైజు. 44+121 పేజీలు. సాదాప్రతి రు 2. లైబ్రరీ ఎడిషన్ రూ. 3—75. ప్రకాశకులు— యం. శేషాచలం అండ్ కో, మచిలీపట్నం, మద్రాసు, సికింద్రాబాదు.

తెలుగులో పంచకావ్యాల తర్వాత, వాటితో తుల తూగగల ప్రబంధాలలో పారిజాతాపహరణం ఒకటి. రాయలవారి అష్టదిగ్గజాలలో అగ్రశ్రేణికి చెందిన తిమ్మకవికి ముక్కు తిమ్మనార్య ముద్దుపలుకు అనే ప్రతిష్ఠను సంపాదించి పెట్టిన మహాప్రబంధం. ఇందలి కథాంశం స్వల్పమయినా, కవి రచనా చమత్కృతివల్ల కథ యెంతో సాగి, సహృదయ హృదయాల నాకర్షిస్తూ ఉంటుంది. ఇది ప్రాచీన కాలం నుంచీ బహుళ ప్రచారంలో ఉన్నా, యీ శతాబ్దిలో రెండోపాదం పుట్టేవరకూ దీనికి వ్యాఖ్యలు వెలువడ లేదు. శ్రీ వేదం వెంకటరాయ శాస్త్రిగారు, వావిళ్లవారూ మూలం మాత్రమే ప్రకటించేవారు. తర్వాత శ్రీ నాగపూడి— కుప్పసామయ్యగారు మద్రాసు విశ్వవిద్యాలయంవారి సహకారంతో పరిమళ వ్యాఖ్యతో దీన్ని ప్రకటించారు. తర్వాత వావిళ్లవారు శ్రీ దూసి రామమూర్తి శాస్త్రిగారి సురభివ్యాఖ్యతో ప్రకటించారు. ప్రస్తుతం వావిళ్లవారి ప్రతియే లభ్యమవుతున్నది. ఈ నడుమ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు తక్కిన ప్రబంధాల మాదిరిగానే మూలాన్ని ప్రకటించారు. అకాడమీ ప్రతి లభ్యంగా ఉన్నట్లు కానరాదు.

పయి విషయాలను గమనించి ఎమెస్కోవారు తమ సంప్రదాయ సాహితీ ప్రణాళికలో దీన్నికూడా చేర్చి అందరి జేబులకూ అనుకూలంగా ఉండేటట్లు, చక్కని ఆకృతిలో రమణీయంగా శ్రీ విశ్వనాథ వారి కమనీయ పీఠికతో కూడా ప్రకటించారు. ఈ సంప్రదాయ సాహితికి సంపాదకులైన శ్రీ బొమ్మకంటి వెంకట సింగరాచార్యగారూ, శ్రీ బాలాంత్రపు నళినీకాంతరావుగారూ శ్రమపడి ముద్రితాముద్రితప్రతులతో సంప్రతించి దీన్ని సంస్కరించారు. తమ పరిష్కరణ పద్ధతిని వారు చక్కగా వివరించారు. మంచి పాఠాలు గ్రహించారు. కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథవారి విపుల పీఠికలో కథాంశమూ, కవితా చమత్కృతీ చమత్కారంగా వివరింపబడి ఉన్నాయి. సందర్భానుసారంగా కథాంశాలకు పెట్టబడిన శీర్షికలు పఠితల కుతూహల్ని కలిగిస్తాయి.

పారిజాతాపహరణ మూలం యీ విధంగా వెలువడడానికి కారకులైన అందరూ అభినందనీయులే.

—అంగీరస.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press; 6 & 7 Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



కౌముదీ వారి
శ్రీకృష్ణవిజయము
నిర్మాత. యం.యస్.రెడ్డి. దర్శకత్వం..కమలాకర కామేశ్వరరావు
జయహే నవనీల మేఘ శ్యామా!
వన మాలికాభి రామా!